
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

12-9-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 225 పేజీలు: 12 వెల: 6.50



సెమీ కండక్టర్ల గ్లోబల్ హబ్‌గా భారత్: ప్రధాని 9లో

విజయసాయి కుమార్తె అక్రమ నిర్మాణాలపై హైకోర్టులో విచారణ 10


# పూర్తిగా ఆదుకుంటాం

## ఏలేరు వరదబాధితులకు సిఎం చంద్రబాబు హామీ

### జరిగిన నష్టానికి పరిహారం అందిస్తాం

### ఏలేరు ఆధునీకరణకు కట్టుబడి ఉన్నాం: సిఎం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, గండేపల్లి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా సిఎం చంద్రబాబు నాయుడు బుధవారం జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం ముంపుకు గురైన రాజుపాలెం గ్రామం పర్యటించారు. ఈ పర్యటనలో కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్, జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి జెసిబి ద్వారా రాజుపాలెం నీట మునిగిన వరి పొలాలను, జనవాసాలను పరిశీలించారు. ఎస్సీ కాలనీలోనికి వెళ్లి ముంపు బాధిత ప్రజలను పరామర్శించారు. ఏలేరు జలాశయం నుంచి నీటి విడుదల కారణంగా గండిపడిన ప్రాంతాన్ని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.. సిఎం చంద్రబాబుకు చూపించి, పరిస్థితులను వివరించారు. అనంతరం రాజుపాలెం గ్రామ సచివాలయం దగ్గర ముంపు ప్రభావిత ప్రజలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని సిఎం చంద్రబాబు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా ఏలేశ్వరం జలాశయానికి ఒకేసారి 47వేల క్యూసెక్కులు నీరు చేరడంతో 27వేల క్యూసెక్కుల నీటిని దిగు

>>2



బుధవారం ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

## వరికి ఎకరాకు 10 వేలు

### శనివారపుపేట కాజ్‌వేకు రూ. 15 కోట్లు: సిఎం చంద్రబాబు

**ఏలూరు,సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** వరదల కారణంగా దాదాపు అన్నీ ప్రాంతాలలోను రైతులు ప్రజలు నష్టపోయారని రైతుల బాధ వర్ణనాతీతమని సిఎం చంద్రబాబు అన్నారు. సోమవారం హెలికాప్టర్‌లో ఉండవల్లిలో బయలుదేరి ఏలూరు ప్రాంతంలోని ముంపుప్రాంతాలను ఆయన ఏరియల్ వ్యూ ద్వారా చూసారు. రోడ్డు మార్గం ద్వారా తమ్మిలేరు వరద ప్రవా

>>2



## సీనియర్ సిటిజన్లకు ఆయుష్మాన్ భారత్

### 6 కోట్ల మందికి లబ్ధి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** దేశవ్యాప్తంగా సీనియర్ సిటిజన్లకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రధానిమోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని 70 ఏళ్లు నిండిన వృద్ధులందరికీ వర్తింపచేస్తు నిర్ణయం తీసుకుంది. దీనితో దేశంలోని ఆరుకోట్లమంది వృద్ధులకు ప్రయోజనం కలుగుతుంది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని కూడా పెంచేఏందుకు కేంద్రం భారీ నిధులు కేటాయించింది. అలాగే జలవిద్యుత్ ప్రాజెక్టులద్వారా విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు నిధులు కేటాయించింది. కేబినెట్ సమావేశం వివరాలను కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ మీడియాకు వివరించారు. దేశంలో 70 ఏళ్లపైబడిన సీనియర్ సిటిజన్లకు కూడా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యబీమా పథకం వర్తింపచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనిర్ణయంలో కేంద్రం గొప్ప మానవతా దృక్పథం ఉందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. సుమారు ఆరుకోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఐదు లక్షలవరకూ ఉచిత చికిత్స సౌకర్యం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. 2018లో ఆయుష్మాన్‌భారత్ ఆరోగ్యబీమా పథకం లాంఛనంగా ప్రారంభించింది. ఈ పథకం కింద దేశంలోని పేద కుటుంబాల్లోని ప్రతి వ్యక్తికి ఆయుష్మాన్ హెల్త్‌కార్డులు అందిస్తారు. ఏదైనా అనారోగ్యంతో ఆసుపత్రిలోచేరితే ఈకార్డును ఉపయోగించి ఐదు లక్షలవరకూ వైద్యసేవలు ఉచితంగా అందుకుంటారు. తాజా కేంద్రనిర్ణయం వల్ల 4.5 కోట్ల వరకూ ఉన్న కుటుంబాల్లోని ఆరుకోట్ల సీనియర్ సిటిజన్లకు లబ్ధి జరుగుతుందని వెల్లడించారు.

>>2

# వరద నష్టం అంచనా వేస్తున్న కేంద్ర బృందం

### పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌తో వివరించిన అధికారులు

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** వరదల కారణంగా జరిగిన నష్టాన్ని పరిశీలించి అంచనా వేసేందుకు రాష్ట్రానికి ప్రత్యేక కేంద్ర బృందం వచ్చింది. వీరి పర్యటనకు వీలుగా రూట్ మ్యాప్ అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. ఇప్పటికే వరద నష్టంపై ప్రాథమిక నివేదికఉ అధికారులు రూపొందించారు. వరద పరిస్థితిని, జరిగిన నష్టానికి సంబంధించి తాడేపల్లి డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యాలయంలో కేంద్ర బృందానికి వివరించారు.. వివిధ శాఖల అధికారులతో కేంద్ర బృందం భేటీ శాఖల వారీగా జరిగిన నష్టాన్ని వివరించింది. అధికారులు. ఎపిఎస్డిఎంఎ కార్యాలయంలో దాదాపు రెండున్నర గంటల పాటు రాష్ట్ర అధికారులతో కేంద్ర బృందం. సమావేశమైంది. వరద సహాయక చర్యల్లో ముఖ్యమంత్రి మంత్రులు, ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం అహర్నిశలు పని చేసిన తీరును వివరించిన అధికారులు, వరద ప్రభావిత ప్రాంత బాధితులకు కోటికి పైగా ఆహార ప్యాకెట్స్, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశామని, వరద సహాయక చర్యల్లో భాగంగా బాధితులకు ఆహారం, త్రాగు నీరు, పాలు, బిస్కెట్ ప్యాకెట్లు, క్యాండిల్స్, అగ్గిపెట్టెలు పంపిణీ చేశామని తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అత్యవసర వైద్య సాయం అందించామని వెల్లడించారు. వేలాది మంది ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించామని తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముంపు ప్రాంతాలు, సహాయక చర్యలను కేంద్రబృందానికి అధికారులు వివరించారు. విజయ వాడ పురపాలక పరిధిలో దెబ్బతిన్న ప్రాంతాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో కేంద్ర బృందానికి చూపించిన అధికారులు, ఇళ్లలో దెబ్బతిన్న ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాలు, గృహోపకరణాలను సిబ్బందితో మరమ్మత్తులు చేయిస్తున్నామని తెలిపారు. వ్యవసాయం, రైతు సంక్షేమం డైరెక్టర్ డా.ఎ.ఎల్.వాగ్మేర్ నేతృత్వంలో నేడు బాపట్ల, గుంటూరు జిల్లాల్లో పర్యటించి వరద ప్రభావిత ప్రాంతాలను జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించనున్న కేంద్ర బృందం. కేంద్ర బృందంలో సభ్యులు అనిల్ సుబ్రహ్మణ్యం, కేంద్ర హోం వ్యవహారాల జాయింట్ సెక్రటరీ డా.ఎ.ఎల్.వాగ్మేర్ వ్యవసాయం రైతు సంక్షేమం, డైరెక్టర్, మహారాష్ట్ర, రాకేష్ కుమార్, రోడ్లు, రవాణా మరియు హైవేస్ చీఫ్ ఇంజినీర్ , విజయవాడ, ఆర్.బి.కౌల్, ఆర్థిక శాఖ కన్సల్టెంట్, న్యూఢిల్లీ, ప్రదీప్ కుమార్, గ్రామీణభివృద్ధిశాఖ డిప్యూటీ సెక్రటరీ డా.ఎస్.వి.ఎస్.పి.శర్మ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, ఇస్రో శాస్త్రవేత్త. అధిక వర్షాలు, వరదల కారణంగా జరిగిననష్టాన్ని పరిశీలించి అంచనా వేసేందుకు ప్రత్యేకబృందం రాష్ట్రానికి వచ్చింది.

>>2

## ప్రకాశం బ్యారేజ్ వద్ద సాగుతున్న

# బోట్ల తొలగింపు

### పడవలను ముక్కలు చేసి తీసేందుకు యత్నం

### నదిలో 12 అడుగుల లోతుకు వెళ్లి కటింగ్ చేస్తున్న బృందం



ప్రకాశం బ్యారేజివద్ద బోట్లను క్రేన్లద్వారా తొలగిస్తున్న దృశ్యం

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ గేట్ల వద్ద అడ్డుపడిన బోట్లు తొలగింపు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. గేట్ల వద్ద చిక్కుకున్న భారీ పడవలను క్రేన్లతో తీయడం సాధ్యం కాకపోవడంతో ముక్కలు చేసి తొలగించాలని అధికారులు నిర్ణయించారు. నిన్న భారీ క్రేన్లతో బోట్లను తొలగించేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నించారు. ఒక్కొక్కటి 40 టన్నుల బరువు ఉండటంతో అది సాధ్యపడలేదు. దీంతో నది లోపలికి దిగి పడవలను గ్యాస్ కట్టర్లతో ముక్కలు చేసే డ్రైవింగ్ టీంలను అధికారులు రంగంలోకదించారు. విశాఖ నుంచి వచ్చిన పదిమంది డైవింగ్ సభ్యుల బృందం బుధవారం ఉదయం ప్రకాశం బ్యారేజీ వద్దకు చేరుకుని పనులు ప్రారంభించింది. ఆధునిక పరికరాలతో నది లోపలికి వెళ్లి భారీ పడవలను రెండు ముక్కలు చేసే పని ప్రారంభించారు. గతంలో పులిచింతల వద్ద గేటు కొట్టుకుపోయినప్పుడూ అలాగే పలు చోట్ల ఈ తరహా పనులు సమర్ధవంతంగా చేసిన అనుభవం ఉన్న సీలయన్ సంస్థకు చెందిన డైవింగ్ టీం యుద్ద ప్రాతిపదికన పనులు చేపట్టింది. ఆక్సిజన్ సిలిండర్లను తగిలించుకుని స్కోబా డైవింగ్ చేస్తూ నదిలో 12 అడుగులు లోపలికి వెళ్లిన సభ్యులు కట్టర్లతో బోట్లను ముక్కలుగా కోస్తున్నారు. పది మంది సభ్యుల్లో ఒక్కో విడతలో ఇద్దరు చొప్పున వెళ్లి గంటపాటు కటింగ్ చేయనున్నారు. సాయంత్రానికి ఒక పడవను తొలగించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద రెస్క్యూ పనులను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. యుద్ద ప్రాతిపదికన పనులు చేపట్టి వేగంగా పడవలను తొలగించాలని ఇంజినీర్లు అధికారులను ఆదేశించారు. రోజుకు ఒక బోటు చొప్పున కనీసం 3 రోజులపాటు ఈ ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు మంత్రికి వివరించారు.

**పడవల తొలగింపునకు ఎయిర్ బెలూన్లు : మంత్రి నిమ్మల**

ప్రకాశం బ్యారేజీ వద్ద గేట్లకు అడ్డుపడిన పడవలను నీటిలోనే కత్తిరించి తొలగించడానికి విశాఖపట్నం నుంచి ప్రత్యేక బృందాలు వస్తున్నాయని

>>2

## ఘోర ప్రమాదం

# మినీ లారీబోల్తా 7గురు దుర్మరణం

### మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు11, ప్రభాతవార్త:** ఉభయ గోదావరి జిల్లాలను అనుసంధానం చేసే రహదారి రక్తసిక్తమైంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మినీలారీ రూపంలో మృత్యువు 7గురిని బలిగొంది. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఏలూరు జిల్లా టి.నరసాపురం మండలం బొర్రంపాలెం గ్రామం నుంచి జీడిపిక్కల లోడుతో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తాడిమళ్లకు మినీలారీ బయలుదేరింది. ఆరిపాటి దిబ్బలు- చిన్నాయిగూడెం రహదారిలోని దేవరపల్లి మండలం చిలకావారిపాకలు సమీపంలో అదుపు తప్పి పంట బోదెలోకి వాహనం దూసుకువెళ్లి తిరగబడింది. ఆ సమయంలో వాహనంలో 9 మంది సభ్యులు ఉండగా డ్రైవర్ తప్పించుకుని పరారయ్యాడు. వాహనం తిరగబడిన సమయంలో జీడిపిక్కల బస్తాల కింద చిక్కుకుని 7గురు దుర్మరణం చెందారు. గాయపడిన వారిలో ఒకరిని ఘంటా మధు (తాడిమళ్ల)గా గుర్తించారు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది. డీఎస్పీ దేవకుమార్, ఎస్సైలు శ్రీహరిరావు, సుబ్రహ్మణ్యం ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

**సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం చిలకావారిపాకలు వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాద ఘటనపై సిఎం చంద్రబాబు, డిప్యూటీ, సిఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం

>>2



## అక్టోబర్ నుండి కొత్త మద్యం విధానం

### - మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్త ప్రతినిధి:** గత వైఎస్సార్సీ ప్రభుత్వం మద్యం విధానాన్ని అస్తవ్యస్తం చేసిందని అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. సొంత ఆదాయం పెంచుకునేలా ఆదాయానికి గండి కొట్టేలా గత ప్రభుత్వం మద్యం పాలసీని అమలు చేసిందని మండిపడ్డారు. నాటి మద్యం పాలసీ కారణంగా ప్రజల ఆరోగ్యం నాశనమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం పాలసీ రూపకల్పనపై కేబినెట్ సబ్ కమిటీ భేటీప్రస్తుతం ఉన్న మద్యం పాలసీని సమీక్షించినమంత్రి వర్గ ఉపసంఘం వివిధ రాష్ట్రాల్లో ఉన్న మద్యం పాలసీలపై అధ్యయనం చేయాలని కమిటీలో చర్చించారు. మద్యం పాలసీ రూపకల్పనపై కేబినెట్ సబ్ కమిటీకి ఇదే తొలి సమావేశం ఐదుగురు మంత్రులతో మద్యం విధానంపై అధ్యయనానికి కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైనవిషయం తెలిసిందే. సబ్ కమిటీ సభ్యులు మంత్రులు కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవి తొలిసారిగా భేటీ

>>2

# పర్యాటక హబ్‌గా విశాఖ

### శ్రీకాళహస్తి, గుడిమల్లాంలకు మహర్దశ

### దశలవారీగా సమీక్షలు: కేంద్రమంత్రి సురేష్ గోపి



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న సురేష్ గోపి

**శ్రీకాళహస్తి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్రంలోని విశాఖ తీరాన్ని పర్యాటక హబ్‌గా తీర్చి దిద్దుటకు ప్రత్యేకంగా కేంద్రం పరిశీలిస్తుందని తిరుపతి జిల్లాలోని చారిత్రక, పురాణ ప్రసిద్ధి చెందిన ఆలయాలు శ్రీకాళహస్తి, గుడిమల్లం ఆలయాల అభివృద్ధికి మహర్థశ కల్పించనున్నట్లు కేంద్ర పెట్రోలియం, పర్యాటక శాఖ మంత్రి సురేష్‌గోపి అన్నారు. బుధవారం శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని ఆలయంలో మహిమాన్వితమైన రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకున్న సురేష్‌గోపి మీడియాతో మాట్లాడుతూ శ్రీకాళహస్తి శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి రూ.150కోట్లతో అభివృద్ధికి సంబంధించి తనకు నివేదిక అందించారని అయితే అందులో సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఆదుకుంటామన్నారు. కేంద్రంలో ప్రధాని సూచనలతో పర్యాటకశాఖ మంత్రి షేకావత్ పలు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. పర్యాటకం అభివృద్ధికి సంబంధించి విస్తృతంగా చండీఘడ్, గోవా, షిల్లాంగ్‌లలో సమావేశాలు నిర్వహించామన్నారు. మిగిలిన రాష్ట్రాల్లో కూడా సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. మరో సమావేశం విశాఖలో ఏర్పాటు చేయాల్సి ఉండగా ప్రకృతి వైపరీత్యం వల్ల నిర్వహించలేక పోయామన్నారు.

**తిరుపతికి ఆర్థిక సహాయం అవసరం లేదు:**

తిరుపతి జిల్లాలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుమలకు సంబంధించి ఆదుకొనుటకు ఆర్థిక సహాయం అవసరం లేదన్నారు. అయితే తిరుపతికి పరిసరాల్లో ప్రపంచ ప్రసిద్ధి చెందిన పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఉందని అలాగే శ్రీకాళహస్తి తిరుపతిలకు సమీపంలో గుడిమల్లాం పరశు రామేశ్వరాలయం ఉందని వాటి అభివృద్ధికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ఈ ప్రాంతాలను ఆధ్యాత్మిక క్షేత్రాలుగానే కాకుండా పర్యాటక కేంద్రాలుగాకూడా అభివృద్ధి సంబంధించి ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఇక్కడ భక్తులు, పర్యాటకులకు అవసరమైన ఎమినిటీస్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. టూరిజం ప్యాకేజీలను రూపొందిస్తామన్నారు.

**రాబోవు తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని..**

రాబోవు తరాలకు అవగాహన కల్గించుటకు వారి అవసరాలను వారి మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ప్రధాని నరేంద్రమోడీ సూచనల మేరకు సంబంధితశాఖకు చెందిన షెకావత్ పలు ప్రణాళికలు రూపొందించారన్నారు. వాటిని అమలు చేయటానికి సాధ్యాసాధ్యాలను రాష్ట్రాల సహకారాలను తీసుకొనుటకు ప్రత్యేక

>>2

# సచివాలయంలో సిఎం చంద్రబాబు

### 11 రోజుల తరువాత తన ఛాంబర్‌లో అడుగుపెట్టిన సిఎం



**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు బుధవారం సాయంత్రం తరువాత సచివాలయంలో అడుగుపెట్టారు. 11 రోజుల అనంతరం ఆయన సచివాలయంలోని తన ఛాంబర్‌లో అడుగుపెట్టి, వివిధంశాలపై అధికారులతో చర్చించారు. విజయవాడతో సహా ఎన్టీఆర్, గుంటూరు, కృష్ణా తదితర జిల్లాలు వరదలకు దెబ్బతిన్నాయి. అనుసరణగా కురిసిన వర్షాలకు ఉమ్మడి గోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు నష్టాన్ని చవి చేసాయి. గత శతాబ్దంలో 1970 దశకం తరువాత అనుహ్యంగా విజయవాడ వరద ముంపునకు గురైంది. వారి వర్షాలు, కృష్ణానది వరద

>>2




## పదేళ్లుగా ప్రజాస్వామ్యం

# విచ్ఛిన్నం

### అమెరికాలో మీడియాతో రాహుల్

### విదేశీ గడ్డపై భారత్‌ను అవమానించడం రాహుల్‌కు అలవాటే : అమిత్‌షా

**వాషింగ్టన్, సెప్టెంబర్ 11:** ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ బిజెపి విధానాలపై చేస్తున్న వ్యాఖ్యలు అధికార బిజెపికి తీవ్ర అసహనాన్ని కలిగిస్తున్నాయి. గత పదేళ్లలో భారత్‌లో ప్రజాస్వామ్యం విచ్ఛిన్నమైందని, కానీ ప్రస్తుతం నిలదొక్కుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాహుల్ గాంధీచేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రులు, కీలక బిజెపినేతలు సైతం విమర్శల దాడిచేస్తున్నారు. న్యూఢిల్లీలోని సోనియా నివాసం వద్ద బిజెపి కార్యకర్తలు పెద్దపెట్టున నిరసన ప్రదర్శన నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి, పార్టీ అగ్రనేతలపైనా నిరసన నినాదాలు చేసారు.

రాహుల్ గాంధీ తన అమెరికా పర్యటనలో వాషింగ్టన్ డిసిలోని నేషనల్ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ భారతప్రజాస్వామ్య వ్యవస్థ విచ్ఛిన్నం అయిందని, ఇటీవలికాలంలోనే కొంత నిలదొక్కుకుంటున్నదని పరోక్షంగా ఇండియా కూటమి విజయాన్ని ప్రస్తావిస్తూ చెప్పారు. ప్రజాస్వామ్య మనుగడ కోసం ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ దానిని పడగొడుతున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వాన్ని మా నుంచి దూరంచేశారు. అదంతా నా కళ్లముందే జరిగింది. మా శాసనసభ్యులు అనూ హ్యంగా బిజెపి సభ్యులయ్యారు. దేశ ప్రజాస్వామ్యంపై దాడి జరిగింది. బలహీనంగా మారిపోయింది. ఇప్పుడు దానిని నిలబెట్టేందుకు పోరాటం జరుగుతోంది అని రాహుల్ అన్నారు. ఎన్నికల ఫలితాలు చూస్తే భారత ప్రజాస్వామ్యంపై మరింత ఆశ కలుగుతోందన్నారు. మేం ఎన్నికల్లో పోటీ చేసేముందు మా పార్టీ బ్యాంకు ఖాతాలన్నీ స్తంభించాయి. ఏదైనా ప్రజాస్వామ్య దేశంలో ఇలా జరిగి ఉంటుందో, లేదో నాకు తెలియదు. ఇలాంటి పరిస్థితులు సిరియా, ఇరాక్‌లలో ఉండవచ్చు. ఎన్నికల ముందు మా కోశాధికారిని అడిగితే డబ్బు లేదన్నారు. కానీ మా ముందు ఓటరు ఉన్నాడు. అతడితోనే మేం మాట్లాడాం.

నాపై దాదాపు 20 కేసులు పెట్టారు. భారత చరిత్రలో పరువునష్టం కేసులో జైలు శిక్షను ఎదుర్కొన్న ఏకైక వ్యక్తిని నేను. మా ముఖ్యమంత్రి ఒకరు ఇప్పుడు జైల్లోనే ఉన్నారు. కానీ మాకు భారతీయ ఓటరు ఉన్నాడు. అతడు రాయివలె దృఢంగా నిలబడి ఉన్నాడు. కానీ అతడు పనిచేయడానికి కావాల్సిన ఆర్కిటెక్చర్ అక్కడలేదు అని రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే ప్రధాని మోడీపై విమర్శలు చేశారు. '21 శతాబ్దంలో ఆధునిక దేశ ప్రధానమంత్రి ఒకరు నేను దేవుడితో మాట్లాడుతున్నానని చెప్తున్నారు. నేను అందరికంటే భిన్నం అంటారు. తనని తాను జీవసంబంధమైన వ్యక్తిని కాదంటారు. ఆప్రధానిని మేం ఓడించామని మాకు తెలుసు' అని తెలిపారు. అలాగే ప్రజాస్వామ్యంలో వ్యవస్థల పనితీరు దెబ్బ

>>2



బుధవారం తమ్మిలేరు వరద ప్రవాహాన్ని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

# వరికి ఎకరాకు 10 వేలు

>> హాన్ని పరిశీలించారు. అనంతరం సిఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఛాయచిత్ర ప్రదర్శనను తిలకించారు. ఏలూరు జిల్లాలో కొల్లేరు,తమ్మిలేరు ప్రాంతాలలో వరద కారణంగా జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి వివరించారు.ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ముఖాముఖీ మాట్లాడారు.బుడమేరు గండ్లను మంత్రుల దగ్గరుండి పూడ్పించారని దాదాపు 10రోజుల వరదతో యుద్ధం చేయడం వల్లే ఇప్పటికి బయటపడ్డామన్నారు. ఎంతో ముఖ్యమైన ప్రకాశం బ్యారేజిని బోట్లుతో విధ్వంసం చేయాలని చూసారని నేరస్తులు రాజకీయ ముసుగులో తిరుగుతున్నారని విమర్శించారు. వరదల్లో నష్టపోయిన వ్యక్తిని ఆదుకుంటామని ఈ నెల 17లోగా బాధితులకు పరిహారం అందిస్తామన్నారు. ఏలూరు నగరంలోని శనివారపుపేటలో కాజ్‌వే నిర్మాణానికి ముఖ్యమంత్రి రూ.15కోట్లు మంజూరు చేసారు.పోలవరం పనులను కూడా త్వరలో ప్రారంబిస్తామన్నారు.వరద బాధితులకు 15వేల నుంచి 25వేలు మధ్య సాయం అందించేందుకు ఆలోచన జరుగుతోందన్నారు.వరి రైతులకు ఎకరాకు రూ.10వేల రూపాయలు పరిహారంగా అందస్తామన్నారు.ప్రతి నష్టాన్ని పారదర్శకతతో చూస్తామన్నారు.పంట సాగు చేసే వారిలో 70 శాతానికి పైగా కౌలురైతులు ఉన్నారని వారికి అండగా నిలిచి ఇన్‌పుట్ సబ్సిడీని వారి ఎకౌంట్లకు జయచేస్తామన్నారు.

పోలవరం పూర్తయి నదులు అనుసంధానం చేస్తే రాష్ట్రానికి కరువు ఉండదన్నారు.చింతలపూడి లిఫ్ట్ పనులు పూర్తిచేసి రెండు జిల్లాలకు నీరు అందేలా చూస్తామన్నారు. రాష్ట్ర మంత్రుల కొలుసు పార్థసారధి,డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్,ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య,కలెక్టర్ వెట్రి సెల్వి, నగర మేయర్ షేక్ నూర్జహాన్,ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు,కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్,పత్స మట్ల ధర్మరాజు, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్,జెసి పి.దాత్రిరెడ్డి, అల్లూరు ఇంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిగా ఆదుకుంటాం

>> వకు విడుదల చేయడం జరిగిందన్నారు. లేకపోతే జలాశయానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడిందన్నారు. దీని ప్రభావంతో చాలా ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని చంద్రబాబు నాయుడు అన్నారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్, అధికార యంత్రాంగం సమయ స్ఫూర్తిగా వ్యవహరించడంతో కొంతమేర నష్టం తగ్గించార న్నారు. కిర్లంపూడిలో పంట అంతా దెబ్బతిందని తెలిపారు. గత రెండు రోజుల క్రితం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా వరద ప్రాంతాలను పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. తాను గత పది రోజులుగా కృష్ణానది వరదల కారణంగా విజయవాడ వరద ప్రాంతాల పనులలో నిమగ్నమై ఉన్నామన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఏలేరు ప్రాంతం ఆధునీకరణకు ఇచ్చిన సాయాన్ని ఖర్చు చేయలేదన్నారు. మళ్లీ తాను హామీ ఇస్తున్నామని రాబోయే రోజుల్లో ఏలేరు ఆధునీకరణ చేసే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇండ్లలోకి నీరు చేరడం, పంట పోలాలు 65 ఎకరాలు దెబ్బతిన్నాయన్నారు. ప్రతీ ఎకరాకు 10వేలు, హెక్టారుకు 25వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం రైతులకి అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా వరదల కారణంగా చాలా మంది నిరాశ్రయుల య్యారని వారందర్ని ఆదుకునేందుకు కట్టుబట్టలు, నిత్యవసరాలు నిమిత్తం ప్రతీ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరుగు తుందనా న్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో గాని, రాజుపాలెం గ్రామంలో చాలా మంది కట్టుబట్టలతో బయటకు వచ్చారని ప్రతీ ఒక్క ఇంటికి బట్టలు కూడా ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిం దన్నారు. చాలా ఇండ్లు దెబ్బతిన్నాయని ఇల్లు పూర్తిగా దెబ్బతింటే ఆ ఇండ్లన్నింటికి కొత్త ఇల్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుం టుంద న్నారు. అంతవరకు నష్ట పరిహారం అందించి, ఆదుకుంటామన్నారు. ఎవరైనా తోపుడు బండ్లు పాడైతే ఆ బాధితుల కోసం 10వేల రూపాయలు ఖర్చు చేసి ఆధునికమైన కొత్త తోపుడు బండ్లు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఆటో రిక్షా, సైకిల్ రిక్షా ఎక్కడైనా దెబ్బతిన్నట్లయితే ఒక్కొక్కరికి 10వేలు ఆర్థిక సాయం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి ఈనెల 17వ తేదీ లోపు అందరికీ న్యాయం చేసేలా జిల్లా కలెక్టర్‌కు స్పష్టమైన ఆదేశాలు ఇసు న్నామన్నారు. ముంపుకు గురైన పంటలను కాపాడుకునే విధంగా అవసరమైన యూరియా, పోటాషియం ఎరువులు సరఫరా చేయాలని చెప్పడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఏలేరు కారణంగా వరదలు రాకుండా ఆధునీకరణ పనులు చేపడతామన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మానవతా దృక్పదంతో ప్రభుత్వాలు పనిచేయాల్సి న అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో వరదల సమయంలో ప్రతీ ఒక్క జిల్లా కలెక్టర్లు రాత్రింబవళ్లు పనిచేశారన్నారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాజకీయ నాయ కులు, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయడంతో ప్రజలకు కొంతమేర ఇబ్బందులు తగ్గాయన్నారు. తుఫాన్ ప్రభావంతో జరిగిన అన్ని నష్టాలను అంచనా వేసి, అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. తొలుత సామర్లకోట జూనియర్ కళాశాల మైదానం నుంచి కాన్వాయ్‌లో బయలుదేరిన ముఖ్యమంత్రి చంద్రబాబు జీ.రాగంపేట, వడ్లమూరు, గోరింట, దివిలి, పులిమేరు, చంద్రమాంపల్లి గ్రామ ప్రజలతో మాట్లాడారు. అదేవిధంగా దెబ్బతిన్న వ్యవసాయ పంట పొలాలను రైతులు సీఎం చంద్రబాబుకు చూపించారు. ఈ పర్యటలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, పెదా పురం ఆర్డీఓ జే.సీతా రామారావు, జిల్లా పంచాయతీ అధికారి, కె.భారతి సౌజన్య, జిల్లా వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్‌కుమార్, పశు సంవర్థకశాఖ జేడీ ఎస్ సూర్యప్రకాశరావు, మత్స్యశాఖ జేడీ కరుణాకర్, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు, కిర్లంపూడి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



బుధవారం న్యూఢిల్లీలో నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులను బహూకరిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# మద్యం విధానం

>> అయ్యారు. ప్రస్తుతమున్న మద్యం పాలసీని కేబినెట్ సబ్ కమిటీ సమీక్షిస్తోంది. వివిధ రాష్ట్రాల్లో ఉన్న మద్యం పాలసీలను మంత్రి వర్గ ఉపసంఘం అధ్యయనం చేసింది.మద్యం దుకాణాలు,బార్లు,బేవరేజెస్ కంపెనీల వంటి వాటిల్లో వివిధ రాష్ట్రాలు అమలుచేస్తున్న విధానాలను కేబినెట్ సబ్ కమిటీ పరిశీలిస్తోంది. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో పర్యటించి అధ్యయనం చేసి ఇచ్చిన అధికారుల నివేదికను మంత్రి వర్గ ఉపసంఘం పరిశీలిస్తోంది. మద్యం పాలసీ రూపకల్పనలో భాగంగా వివిధ వర్గాల నుండి అభిప్రాయాలు తీసుకోవాలనే యోచనలో కేబినెట్ సబ్ కమిటీ ఉన్నట్లు తెలిసింది. ఈ నెలాఖరులో ప్రస్తుత మద్యం పాలసీ ముగియనుంది ఈ క్రమంలో మద్యం పాలసీ రూపకల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది.సమావేశం అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ కొత్త మద్యం పాలసీ రూపకల్పనపై బుధవారం కేబినెట్ సబ్ కమిటీ తొలి సమావేశం జరిగిందని తెలిపారు.మంచి మద్యం పాలసీని త్వరలోనే తీసుకొస్తామని తెలిపారు. అక్టోబరు 1వ తేదీ నుండి కొత్త పాలసీని తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రి వివరించారు. ఆరు రాష్ట్రాల్లోని మద్యం పాలసీలను అధ్యయనం చేస్తున్నామన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యం అందించేలా పాలసీ రూపొందించనున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ విధానాలు, నాసిరకం మద్యం కారణంగా ఎపిలో గంజాయి వినియోగం పెరిగిందని ఆరోపించారు.

# అంచనా వేస్తున్న కేంద్ర బృందం

>> ఇప్పటికే వరద నష్టంపై ప్రాథమిక నివేదిక రూపొందించిన అధికారులు. వరద పరిస్థితిని, జరిగిన నష్టానికి సంబంధించి తాడేపల్లి డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యాలయంలో కేంద్ర బృందానికి వివరించారు. భారీ వర్షాలు వరదల వల్ల 7 జిల్లాలు ప్రభావితం అయ్యాయని, పశ్చిమ గోదావరి , ఏలూరు కృష్ణా ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల పల్నాడు జిల్లాల్లో ప్రభావం ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వరద సహాయక పునరావాస చర్యలను కేంద్ర బృందానికి తెలిపారు. వరదలు భారీ వర్షాల ధాటికి 32 వార్డులు, 2 గ్రామాలు, 161 సచివాలయాల పరిధిలో ప్రజానీకం ఇబ్బంది పడ్డారని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, నేవీ సాయంతో సహాయక చర్యలు చేపట్టామని వెల్లడించారు. డ్రోన్లు, హెలికాప్టర్ ద్వారా బాధిత ప్రజలకు ఆహారం, త్రాగునీరు పాల ప్యాకెట్స్, బిస్కెట్స్ ప్యాకెట్‌లు పంపిణీ చేశామని తెలిపారు. ఏపీఎస్డిఎంఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర అంతర్ మంత్రిత్వ శాఖల ప్రత్యేక బృందం సభ్యులు పరిశీలించారు.

# సచివాలయంలో సిఎం చంద్రబాబు

>> లతో పాటు దాదాపు రెండు దశాబ్దాల తరువాత బుడమేరు ఉగ్రరూపం దాల్చింది.ఎన్నడులేని రీతిలో విజయవాడ సగానికి పైగా ముంపులో చిక్కుకుంది.దాంతో సీఎం చంద్రబాబు విజయవాడ కలెక్టరేట్‌లోనే 11 రోజులు బసచేసి. సహాయక చర్యలు పర్యవేక్షిం చారు.మోకాటిలోతు నీళ్లలో వరద ముంపు ప్రాంతాలకు వెళ్ళారు. భద్రతా సిబ్బంది వద్దం టున్నా ఆయన విజయవాడ ముంపు ప్రాంతాల్లో బోట్లు,ఫంట్లు,ట్రాక్టర్లుపై వెళ్లి వరద బాధితులకు భరోసా ఇచ్చారు. ప్రస్తుతం విజయవాడ సాధారణ స్థితికి రావడంతో ఆయన ఇతర జిల్లాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో హెలికాప్టర్‌లో సుడిగాలి పర్యటనను ఈ ఉదయం నుంచి సాయంత్రం వరకు చేసారు.బాధితులకు సహాయక భరోసా ఇచ్చారు.తరువాత హెలికాప్టర్‌లో నేరుగా సచివాలయం చేరుకున్నారు.తన కార్యాలయంలో పలు రంగాలపై ఆయన సమీక్షను నిర్వహించారు. ఇక రాష్ట్ర రాజధాని పునర్‌నిర్మాణంపై దృష్టి పెట్టాలని ఈ సమీక్ష సమావేశాల్లో సిఎం అధికారులను ఆదేశించారు.అమరావతి నిర్మాణాలు చురుగ్గా జరగాలని ఆదేశించారు.అక్టోబరు2 నుంచి నూతన మద్యం పాలసీతో పాటు వివిధ సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభం కావాలన్నారు.

# బోట్ల తొలగింపు

>> జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. బ్యారేజీ, ప్రజల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. 120 టన్నుల సామర్థ్యం గల ఎయిర్ బెలూన్స్ వస్తున్నాయని, బుధవారం సాయంత్రానికి బోట్లను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. మంగళవారం ఆయన బోట్ల తొలగింపు పనులను పరిశీలించారు. పడవల వెలికితీతకు బేకం సంస్థ చేస్తున్న ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. మూడు బోట్లు ఒక దానికొకటి కలిపి కట్టి ఉంచారు. ఒక్కోదాని బరువు 40 టన్నులు, మూడూ కలిపి మొత్తం 120 టన్నులకు పెంచి బ్యారేజీని ఢీకొట్టేలా పంపడం దుర్మార్గం. అవి కౌంటర్ వెయిట్స్‌ను కాకుండా, కట్టడాలను తాకి ఉంటే మూడు జిల్లాలు బంగాళఖాతంలో కలిసిపోయేవి. అంతటి వరదలోనూ రూ.1.50 కోట్ల విలువైన బోట్లకు లంగరు వేసుకోలేదంటేనే ఇది కుట్ర అని అర్థమవుతోంది. బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని మంత్రి హెచ్చరించారు. మంగళవారం కాకినాడ నుంచి వచ్చిన బృందం 50 టన్నుల బరువు ఎత్తగలిగే భారీ క్రేన్లకు ఇనుప తాళ్లు కట్టి లేపేందుకు ప్రయత్నించినాన, పడవలు కదల్లేదు. ప్రకాశం బ్యారేజీ కవర్ స్లూయిజ్ గేట్లు, చైన్లు పనిచేయడం లేదని, వీటిని ఎప్పుడు ఏర్పాటు చేశారు? ఎప్పుడు పాడయ్యాయనే వివరాలతో సమగ్ర నివేదిక ఇవ్వాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారుల్ని ఆదేశించారు.

# దుర్మరణం

>> చేశారు. ఏడుగురు కూలీలు ప్రాణాలు కోల్పోడం కలచివేసిం దని చంద్రబాబు అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం తెలిపారు. ఈ ఘటన బాధాకరమని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. జీడిపిక్కలు రవాణా చేసే వాహనం బోల్తాపడటంతో అందులో ఉన్న జట్టు కార్మికులు చనిపోయినట్లు సమాచారం అందిందని తెలిపారు. కష్టజీవులు ప్రమాదంలో చనిపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. వారి కుటుంబాలకు పవన్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలను తగిన విధంగా ఆదుకుంటుందని చెప్పారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 586969
2nd Prize Rs.7000/- 33628
3rd Prize Rs.3500/-
13921 30469 31362 34313 35965
49503 56586 70689 86876 91391
4th Prize Rs.200/-
0376 1905 2262 3306 4452
5403 6458 7980 8751 9135
5th Prize Rs.100/-
0033 1913 2328 2633 3549
3831 5313 5632 9157 9329
6th Prize Rs.50/-
0064 1468 3257 4781 6355 8244
0108 1899 3314 4846 6471 8334
0271 1972 3706 5057 6492 8568
0289 2000 3710 5271 6511 8634
0570 2088 3888 5339 6539 8712
0596 2104 4096 5369 6644 8718
0677 2459 4206 5391 6703 8745
0721 2532 4221 5419 6768 8840
0793 2547 4267 5423 7053 9146
0831 2679 4347 5464 7173 9250
1009 2790 4350 5478 7308 9393
1154 2862 4450 5576 7566 9481
1164 2903 4555 5733 7571 9611
1210 2971 4595 5738 7748 9799
1220 3072 4621 5876 7870 9899
1453 3111 4654 5967 8064
1459 3133 4681 6245 8214

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 891787
2nd Prize Rs.7000/- 28369
3rd Prize Rs.3500/-
01575 29820 30049 53918 55148
63802 65343 86328 88986 98029
4th Prize Rs.200/-
0134 0327 3387 3657 3984
4061 5595 7419 9099 9510
5th Prize Rs.100/-
0687 1363 1549 2515 3005
3219 3258 6905 9316 9586
6th Prize Rs.50/-
0243 1722 3636 5506 6989 8586
0300 1834 4059 5566 7254 8782
0403 2010 4199 5864 7374 8788
0528 2030 4230 5866 7436 8981
0611 2175 4264 5909 7555 9055
0632 2181 4277 5953 7594 9066
0682 2580 4293 5955 7760 9085
0756 2738 4347 6009 7789 9178
0777 2786 4359 6033 7825 9202
0801 2914 4470 6096 7926 9307
0808 3050 4652 6161 8101 9328
0937 3094 4800 6238 8417 9337
1222 3155 4841 6268 8426 9686
1352 3471 5090 6530 8440 9815
1366 3511 5272 6540 8450 9873
1444 3590 5435 6642 8465
1595 3635 5451 6808 8579

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 274619
2nd Prize Rs.7000/- 09027
3rd Prize Rs.3500/-
09765 17617 20921 26646 44385
61682 85077 87433 96501 96968
4th Prize Rs.200/-
0095 2426 2942 4047 4856
5556 7920 8328 8536 9350
5th Prize Rs.100/-
1111 2317 2580 5020 6902
6906 7949 8065 8685 9369
6th Prize Rs.50/-
0002 1864 3408 5438 6756 8566
0052 1987 3421 5505 6819 8732
0194 1994 3443 5527 6847 8789
0203 2085 3658 5610 6953 8839
0254 2123 3796 5645 7019 8952
0275 2198 3825 5746 7103 8961
0321 2286 3905 5814 7116 8966
0542 2530 4057 5815 7161 9056
0731 2558 4112 6014 7555 9152
0737 2610 4542 6067 7689 9262
0828 2835 4604 6226 7769 9516
0866 2924 4700 6305 7809 9601
1230 3019 4763 6308 7850 9624
1257 3224 5228 6347 8340 9657
1523 3241 5249 6434 8479 9878
1777 3293 5323 6585 8544
1824 3392 5354 6606 8545

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 945129
2nd Prize Rs.7000/- 73690
3rd Prize Rs.3500/-
01870 20392 30523 53871 55800
62600 64101 67338 71884 85903
4th Prize Rs.200/-
3291 3403 3792 6738 7040
7185 7385 7791 9666 9936
5th Prize Rs.100/-
0620 1630 2486 5365 5520
6574 8399 8423 8565 8662
6th Prize Rs.50/-
0022 1650 4148 5959 7096 8263
0153 1721 4149 5991 7103 8511
0256 2001 4217 6209 7159 8653
0295 2206 4285 6391 7219 9111
0334 2822 4364 6462 7271 9181
0556 2889 4420 6560 7278 9260
0652 2890 4616 6573 7401 9370
0668 3010 4656 6687 7429 9372
0702 3274 5214 6703 7610 9405
0745 3314 5227 6737 7630 9416
0845 3447 5228 6798 7792 9493
0918 3476 5300 6821 7932 9531
1071 3628 5335 6954 7934 9633
1163 3857 5719 6956 7941 9766
1197 4086 5743 6980 7995 9951
1284 4107 5904 7050 8046
1323 4125 5906 7067 8182

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 417733
2nd Prize Rs.7000/- 05445
3rd Prize Rs.3500/-
19058 24916 29099 32286 39537
41361 46033 59690 95560 96609
4th Prize Rs.200/-
0014 0357 0462 3792 4290
5533 5977 6473 6968 9489
5th Prize Rs.100/-
0708 3001 3312 3347 3602
6522 6570 7459 9506 9840
6th Prize Rs.50/-
0153 1706 3213 4728 6102 7868
0170 1875 3217 4743 6182 7976
0173 1991 3443 4967 6290 8013
0441 2100 3495 5073 6442 8139
0568 2131 3655 5103 6509 8362
0637 2218 3726 5258 6514 8702
0807 2547 3740 5260 6621 8869
0810 2552 3808 5271 6643 8967
0894 2648 3862 5348 6694 9115
0947 2668 3864 5406 6769 9120
0950 2708 4140 5564 6808 9385
1087 2798 4266 5569 6874 9449
1306 2813 4276 5699 7036 9716
1355 2893 4322 5737 7351 9895
1369 2925 4652 5784 7401 9995
1418 3084 4654 5986 7487
1610 3164 4711 6098 7544

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 592286
2nd Prize Rs.7000/- 42128
3rd Prize Rs.3500/-
12797 30792 40230 43068 50194
61220 65467 67508 80295 96388
4th Prize Rs.200/-
0018 1879 2157 3131 3215
4102 6433 6532 7536 8566
5th Prize Rs.100/-
1042 1163 2227 2371 4473
5058 5310 5645 6916 9268
6th Prize Rs.50/-
0003 1804 3389 5020 7684 9130
0123 2008 3447 5142 7693 9142
0195 2054 3531 5268 7854 9309
0277 2198 3681 5407 8295 9317
0290 2232 4041 5537 8328 9348
0340 2252 4128 5542 8468 9474
0394 2277 4302 5616 8479 9495
0443 2287 4387 5866 8538 9539
0474 2449 4395 5930 8553 9750
0548 2456 4404 6016 8568 9804
0551 2529 4405 6206 8815 9810
0815 2672 4465 6317 8841 9816
0827 2691 4532 6744 9020 9866
1316 2997 4567 6915 9051 9883
1536 3195 4861 7147 9117 9992
1537 3373 4871 7272 9125
1759 3380 4997 7635 9129

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 968324
2nd Prize Rs.7000/- 27627
3rd Prize Rs.3500/-
16753 35958 38328 39173 43588
61440 67341 68793 95021 99670
4th Prize Rs.200/-
0045 0124 1774 5472 6499
7050 7709 8584 8923 8940
5th Prize Rs.100/-
0161 2122 2419 2627 3005
4879 5876 6186 7921 9939
6th Prize Rs.50/-
0075 1320 2880 4136 6197 8358
0099 1567 2936 4277 6287 8360
0262 1779 3010 4325 6389 8872
0370 1848 3026 4391 6544 8990
0468 1879 3036 4522 6659 9046
0473 1908 3055 4607 6791 9112
0482 1981 3105 4839 7001 9160
0528 1996 3280 4952 7295 9236
0672 2146 3508 5070 7309 9302
0696 2264 3561 5071 7380 9412
0705 2326 3688 5086 7411 9522
0780 2580 3758 5190 7443 9543
1089 2600 3825 5207 7593 9688
1109 2692 3914 5329 7874 9756
1170 2807 4005 5346 7971 9869
1175 2839 4094 5888 8025
1200 2872 4133 6068 8316

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 429187
2nd Prize Rs.7000/- 44284
3rd Prize Rs.3500/-
13597 19408 20058 23384 28690
59272 68053 81864 82661 92357
4th Prize Rs.200/-
0533 1059 1502 3376 5483
5487 5561 6657 7663 9326
5th Prize Rs.100/-
0345 2082 2500 3281 5532
6006 7001 7386 8664 9457
6th Prize Rs.50/-
0105 1553 3213 4720 6912 8253
0199 1628 3323 5026 7004 8357
0272 1772 3378 5155 7021 8616
0287 1821 3519 5452 7133 8780
0301 1876 3730 5480 7167 8822
0310 2011 3779 5605 7242 8843
0690 2430 3981 5665 7517 8870
0704 2435 4028 5687 7553 8908
0747 2471 4038 5882 7668 8910
0748 2484 4082 5919 7750 8961
0804 2488 4328 5927 7775 9094
1041 2595 4342 6116 7797 9587
1168 2749 4375 6392 7822 9847
1175 2976 4419 6609 7909 9859
1261 3005 4455 6690 7946 9960
1316 3116 4464 6777 7993
1404 3159 4640 6879 8238

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 742865
2nd Prize Rs.7000/- 26614
3rd Prize Rs.3500/-
07768 16167 19045 20819 26665
36314 40509 68806 80430 95648
4th Prize Rs.200/-
0869 1182 3282 3758 4504
5159 5565 5991 6581 8116
5th Prize Rs.100/-
1079 1611 3023 3984 4533
5331 5427 6859 7335 9327
6th Prize Rs.50/-
0150 2627 4165 6364 7912 9205
0256 2835 4653 6583 7916 9242
0414 2856 4734 6607 7951 9250
0428 2857 4762 6650 8070 9273
0809 2985 4852 6710 8153 9377
0835 3063 4990 6760 8182 9419
0840 3167 5027 6855 8310 9614
0866 3193 5097 6965 8346 9712
0880 3279 5119 7152 8386 9719
0966 3286 5186 7252 8406 9734
1040 3637 5255 7258 8490 9802
1116 3737 5533 7598 8506 9860
1325 3747 5534 7695 8649 9915
1957 3839 5811 7773 8796 9957
2367 3863 5916 7795 8840 9983
2395 3991 5964 7820 8942
2451 4107 6116 7900 9044

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 958248
2nd Prize Rs.7000/- 26012
3rd Prize Rs.3500/-
00241 11224 12930 16984 17309
19070 62563 82298 84082 95355
4th Prize Rs.200/-
0050 5660 6463 7874 7999
8418 8872 9552 9693 9836
5th Prize Rs.100/-
0922 1484 4207 4269 5568
6457 6958 7551 8913 9968
6th Prize Rs.50/-
0200 1521 2784 5045 7154 8722
0257 1610 2860 5308 7235 8861
0278 1659 3007 5393 7263 8890
0285 1758 3253 5408 7329 8932
0290 1792 3656 5487 7365 8969
0338 1863 3717 5554 7522 9092
0499 1890 3804 5823 7534 9153
0603 1931 4002 5830 7636 9235
0748 1953 4038 5975 7656 9256
0812 2047 4061 6033 7766 9359
0862 2067 4111 6458 7776 9483
1080 2175 4162 6500 7777 9590
1086 2210 4279 6592 7846 9627
1185 2231 4357 6725 8160 9827
1187 2471 4422 6775 8482 9937
1382 2500 4431 6985 8569
1432 2596 4754 7045 8655

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 187955
2nd Prize Rs.7000/- 43398
3rd Prize Rs.3500/-
19581 21277 32460 54299 54629
65368 76331 87134 87335 98498
4th Prize Rs.200/-
0758 2475 2659 3139 3595
3631 4491 5680 5691 5989
5th Prize Rs.100/-
0724 0784 1465 2040 5020
5358 5909 7235 7934 7956
6th Prize Rs.50/-
0044 1682 2768 4345 6592 8439
0135 1718 2801 4382 6642 8466
0145 1825 2815 4441 6770 8473
0302 1874 2922 4497 6913 8525
0386 2018 2938 4595 6941 8660
0458 2106 3066 4767 7036 8944
0503 2197 3073 4921 7062 9037
0518 2221 3216 5000 7081 9229
0536 2265 3276 5713 7385 9405
0642 2286 3339 5754 7584 9454
0699 2454 3570 5902 7639 9783
0933 2486 3731 5998 7690 9846
1032 2497 3774 6081 7871 9855
1193 2578 3901 6124 7968 9885
1266 2694 4207 6236 8018 9960
1390 2722 4279 6338 8140
1598 2749 4281 6534 8289

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 153322
2nd Prize Rs.7000/- 64257
3rd Prize Rs.3500/-
18409 18721 29603 31728 42305
42840 53859 64881 75752 86897
4th Prize Rs.200/-
1591 2109 3088 3221 4655
5274 5674 6693 6748 8269
5th Prize Rs.100/-
0230 0448 1030 1651 4591
4915 5209 5392 6186 6572
6th Prize Rs.50/-
0099 2236 4130 5427 7233 8204
0103 2429 4145 5474 7363 8256
0170 2495 4330 5480 7419 8622
0566 2592 4356 5664 7430 8672
0615 2613 4585 5910 7452 8676
1168 2701 4646 5948 7456 8849
1364 2874 4680 5978 7461 9122
1488 3025 4716 6218 7483 9159
1501 3266 4724 6335 7577 9229
1552 3443 4742 6422 7597 9410
1580 3528 4906 6484 7666 9417
1587 3565 5064 6552 7705 9436
1740 3646 5303 6617 7876 9492
1755 3814 5377 6810 8037 9700
1934 3949 5397 6837 8047 9901
2063 3965 5410 6938 8086
2172 4122 5421 7141 8140

# ప్రజాస్వామ్యం విచ్ఛిన్నం

>> తినడం వల్ల తాము జోడో యాత్ర చేయవలసి వచ్చిందని వెల్లడించారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజలతో మమేకం కావడం మినహా మాకు మరో మార్గం కనిపించలేదన్నారు. భారత్‌లో అన్ని రాష్ట్రాలు సమానమేనన్న ఆలోచనను ఆర్ఎస్ఎస్ అర్థంచేసుకోలేకపోతోందని రాహుల్ విమర్శలుచేసారు. అయితే రాహుల్‌చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి మండిపడ్డారు. దేశాన్ని విభజించే కుట్రలుచేస్తున్న శక్తులకు అండగా నిలుస్తారన్నారని, కాంగ్రెస్‌పార్టీకి, రాహుల్‌కు ఇదొక అలవాటుగా మారిపోయిందని ఆగ్రహం వ్యక్తంచేసారు.

జమ్ముకాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన దేశ వ్యతిరేక రిజర్వేషన్ల వ్యతిరేక అజెండాకు మద్దతు ఇవ్వడమైనా సరే విదేశీ గడ్డపై భారత వ్యతిరేక ప్రకటనలైనాసరే ఆయన ప్రతిసారి కూడా దేశభద్రతకు ముప్పుతెస్తు న్నారని ధ్వజమెత్తారు. భారతీయుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని, ప్రాంతీయ వాదం, మతం, భాషపరంగా చీలికలు తెచ్చే కాంగ్రెస్ రాజకీయాలను రాహుల్ ప్రకటనతో బయటపడిందన్నారు.

దేశ వ్యతిరేక వాదనలు వినిపించే శక్తులతో అంటకాగుతున్న ఆపార్టీని ప్రజలు తిరస్కరిస్తున్నా ఇప్పటికీ తెలుసుకోవడం లేదని అమిత్‌షా మండిపడ్డారు. రిజర్వేషన్ల రద్దుపై మాట్లాడి వాటిపై కాంగ్రెస్ వ్యతిరేకతను మరోసారి మనముందు ప్రస్తావించారని, ఆయన మనసులో మెదిలే ఆలోచ నలే చివరకు మాటల రూపంలో బయటపడ్డాయని అమిత్‌షా స్పష్టంచేసారు. దేశంలో బిజెపి ఉన్నం తకాలం రిజర్వేషన్లను ఎవ్వరూ రద్దుచేయ లేరని, దేశభద్రతతో ఆటలాడలేరనితీవ్ర వ్యాఖ్యలుచేసారు.

# ఆయుష్మాన్ భారత్

>> ఇప్పటికే వేరువేరు పథకాల్లో రిజిస్టరు అయి ఉన్న వృద్ధులు తమకు నచ్చిన పథకాన్ని కొనసాగించుకోవచ్చని వెల్లడించింది. ఇక జలవిద్యుత్ ప్రాజెక్టులకోసం కేంద్రం 1,21,471 కోట్లు కేటాయించింది. ఈ ప్రాజెక్టులతో 31,359 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ఈ ప్రాజెక్టుచేపట్టింది. అలాగే పిఎం ఈ డ్రైవ్ కార్యాచరణకోసం మరో 10,900 కోట్లుకేటాయిస్తూ తీర్మానించింది. విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం ప్రకటించింది టూవీలర్లు, త్రీవీలర్లు, అంబులెన్స్‌లు, ట్రక్కులకోసం కూడా ఈ పథకాన్ని వర్తింపచేయాలని నిర్ణయించింది. అలాగే దేశంలోని 88,500 ప్రాంతాల్లో ఛార్జింగ్ స్టేషన్లు కూడా ఏర్పాటుచేయాలని ప్రతిపాదించింది. అలాగే పిఎం ఈబస్, పేమెంట్‌సెక్యూరిటీ మెకానిజం కోసం అదనంగా 3435 కోట్లు కేటాయించింది. ప్రధానమంత్రి గాంవ్‌సడక్ యోజన కింద రోడ్లనిర్మాణానికి 70,125 కోట్లుకేటాయించడం విశేషం. గ్రామీణప్రాంతాలు, మారుమూల ప్రాంతాల్లో రోడ్లను నిర్మించేందుకు ఈనిర్ణయం ప్రకటించింది. అలాగే వాతావరణ వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేవిధంగా సాంకేతికతను అభివృద్ధిచేసేందుకు మిషన్ మౌసమ్‌కోసం రూ.2000 కోట్లు కేటాయించింది. వాతావరణశాఖకు మరింత ఆధునిక టెక్నాలజీ అందించడం, నెక్ట్స్‌జనరేషన్ రాడార్స్, శాటిలైట్లను వినియోగించడం, హైపర్‌ఫార్మెన్స్ ఉన్న కంప్యూటర్ల వినియోగం కోసం ఈ నిధులు వినియోగించాలని కేంద్ర కేబినెట్‌నిర్ణయించింది.

# పర్యాటక హబ్‌గా విశాఖ

>> సమావేశాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి సురేష్‌గోపి వివరించారు.

**శ్రీకాళహస్తిపై ప్రత్యేక దృష్టి:**

శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని తాను ఎంతో కాలంగా దర్శించాలనే తలంపు ఉండేదని అయితే నేటికి తనకు భోళాశంకరుడు అవకాశం కల్పించారన్నారు. దక్షిణ భారత దేశంలో శ్రీకాళహస్తీశ్వరాలయం ఎంతో అద్భుత శిల్ప సౌందర్యంతో ఉందన్నారు. ఈ ఆలయానికి భక్తి భావంతో వచ్చే భక్తులకు పర్యాటక శాఖ ద్వారా పలు సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ ఆలయ ఖ్యాతిని ఖండాంతరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దేశ వ్యాప్తంగా నాలుగు జోన్లుగా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించనున్నట్లు వివరించారు. ఇక్కడ అభివృద్ధికి 'అమృత,ప్రసాదం'పథకాల్లో ప్రత్యేక నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. విలేకరుల సమావేశంలో మంత్రితో పాటు బొజ్జల బృందమ్మ,బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్, తెలుగుదేశం నాయకులు రంగినేని చెంచయ్యనాయుడు జి.విజయకుమార్‌నాయుడు,అమర్‌నాథ్, వజ్రం కిషోర్,గుమ్మడి దశరథాచ్చారి తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 12-09-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
నవమి రా.11.33,
మూల రా.9.52
వర్జ్యం : ఉ.5.31-7.09
దు.ఉ.10.09-10.58,
(2) మ.3.04-3.53
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం** : మానసిక ఉల్లాసంతో ముందుకుసాగి కొత్తపనులు సైతం ప్రారంభిస్తారు.

**వృషభం** : అన్ని వ్యవహారాలలో ఊహించని విధంగా విజయం సాధిస్తారు. ధన, వస్తులాభాలు.

**మిథునం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**కర్కాటకం** :భూ వివాదాలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలలో పరిచయాలు.

**సింహం:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో అప్రమత్తంగావుండటం అన్నివిధాలా మంచిది.

**కన్య** : గృహనిర్మాణ ఆలోచనలు నెమ్మదిగా కార్యరూపం దాలుస్తాయి. మిత్రుల కలయిక.

**తుల** : మీరు ఎంత జాగ్రత్తగా ఉన్నా అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు. వస్తుకొనుగోలు.

**వృశ్చికం:** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తవల్ల కొంత సంతోషం కలుగుతుంది. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. చేపట్టిన పనులలో జాప్యం తప్పదు.

**మకరం:** అన్ని పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుగుతాయి. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**మీనం** : కుటుంబ సభ్యుల సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


12-9Pg3exHMNWJQET.qxd:12-9Pg3exHMNWJQET.qxd 01/01/01 8:49 AM Page 1



## ఎక్సైజ్ శాఖలో సెబ్ రద్దు చేస్తూ డిజిపి ఉత్తర్వులు

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** వైకాపా హయాంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి కేటాయించిన 4393 మంది ఎక్సైజ్ సిబ్బందిని తిరిగి మాతృ శాఖలోకి తీసుకు రానున్నారు. సెబ్ ఏర్పాటు కాక మునుపు ఎక్సైజ్‌శాఖ స్వరూపం ఎలా ఉండేదో అదే తరహా వ్యవస్థను మళ్లీ పునరుద్ధరించ నున్నారు. సెబ్ రద్దుకు మంత్రివర్గం ఇప్పటికే ఆమోదం తెలిపిన నేపథ్యంలో దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను డీజీపీ ద్వారకా తిరుమలరావు ఇవాళ విడుదల చేశారు. సెబ్ ఏర్పాటు చేయడానికి ఎక్సైజ్ శాఖలో ఉన్న 6274 మందిలో 1881 మందిని సెబ్ ఏర్పాటు చేయడానికి ఎక్సైజ్ ఉంచి మిగతా వారందరినీ సెబ్‌కు కేటాయించారు. ఇప్పుడు వారిని మళ్లీ ఎక్సైజ్‌లోకి తీసుకురానున్నారు. వీరంతా ఎక్సైజ్ కమిషనర్ నియంత్రణ , పర్యవేక్షణలో పనిచేస్తారు. ఐజీ ర్యాంకు కలిగిన ఐపీఎస్ అధికారి నేతృత్వంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటుకానుంది.

## రాష్ట్ర ప్రజలకు జగన్ క్షమాపణ చెప్పాలి : మంత్రి అనగాని సత్యప్రసాద్



**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ప్రజలు గట్టి గుణపాఠం చెప్పినా ఆయన వైఖరిలో మార్పు రాలేదని ఏపీ రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆయన బురద రాజకీయాలను చూస్తుంటే ప్రజలు ఆవేదనకు గురవుతు న్నారన్నారు. ఈ రోజు జగన్ తీరు చూసిన ప్రజలు ఆ 11 సీట్లు మాత్రం ఎందుకు ఇచ్చాము అని బాధపడే పరిస్థితి కనిపించింది. మంత్రి అనగాని. జగన్ అబద్దంతో జన్మించాడు ఫేక్‌తో పెరిగాడు అసత్యాలతో రాజకీయ జీవితం సాగిస్తున్నడు అనేది ప్రతి రోజూ రుజువు చేసుకుంటున్నాడు. దేశంలో సీఎం గా చేసిన ఎవరూ కూడా ఇంత నిస్సుగ్గగా అబద్దాలు చెప్పలేదు. బురద రాజకీయం చేయలేరు. బుడమేరు ఎక్కడ ఉంది. బుడమేరు డైవర్షన్ కెనాల్ ఎక్కడ ఉంది. రెగ్యేలేటర్ ఎక్కడ ఉంది. గండ్లు ఎప్పుడు ఎక్కడ పడ్డాయి. కృష్ణా నదీ ప్రవాహాలు ఎలా వచ్చాయి అనేది కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు. మొన్నంటే తెలీయక ఏదోదే అన్నాడు అనుకోవచ్చు కానీ మళ్లీ అదే రాగం తీశాడు అంటే జగన్ ఒక ఫేక్‌ను పట్టుకుని దాన్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడిని కూడా సమర్థించుకునే నీచమైన వ్యక్తి ఒక మాజీ సీఎం అని చెప్పుకోవడానికి కూడా బాగోదు. జనం కష్టాల్లో ఉంటే జైలుకు వెళ్లి క్రిమినల్ ను పరామర్శించే జగన్‌కు మమ్మల్ని ప్రశ్నిచే హక్కులేదు. పంటలు మునిగి ప్రజలు కష్టాల్లో ఉంటే పంటలు దగ్ధం చేసినే చరిత్ర ఉన్నవారికి వద్దకు వెళ్లడం జగన్ మాత్రమే చెల్లింది. 6 లక్షల మంది వరదలో చిక్కుకోవడానికి జగన్ చేసిన పాపాలే కారణం. ముందు దానికి జగన్ ప్రజలను క్షమాపణ కోరాలి.

## అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? మాజీ సిఎం వైఎస్ జగన్



**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** అసలు ఏపీలో ప్రభుత్వం ఉందా అని మాజీ సీఎం జగన్ అని ప్రశ్నించారు. తుఫాను వస్తుందని ముందచే చెప్పినా చంద్రబాబు పట్టించుకోలేదని ఫలితంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు. తన ఇంటికి రక్షించుకోవటం కోసం విజయవాడను ముంచారని ఆరోపించారు. చంద్రబాబు బోట్ల రాజకీయం చేస్తున్నారని ఎవరి హయాంలో బోట్టుకు అనుమతి ఇచ్చారని జగన్ ప్రశ్నించారు. ఇదే సమయంలో కూటమి ప్రభుత్వానికి జగన్ హెచ్చరిక చేశారు. గుంటూరు జైలులో నందిగం సురేష్‌ను జగన్ పరామర్శించారు. తుఫాను పైన హెచ్చరికలు ఉన్నా చంద్రబాబు ముందస్తు చర్యలు తీసుకోని కారణంగానే పెద్ద సంఖ్యలో ప్రాణ నష్టం జరిగిందన్నారు. ఇన్ని లక్షల మంది ఇబ్బందులకు కారకులయ్యారని ఆరోపించారు. వరద నిర్వహణ పైన ఫోకస్ చేసి ఉంటే ఈ స్థాయిలో నష్టం జరిగేది కాదన్నారు. వరదల్లో తన వైఫల్యం కప్పి పుచ్చుకోవటానికి నాలుగేళ్ల క్రితం టీడీపీ కార్యాలయంపైన జరిగిని దాడి కేసులో సంబంధం లేని మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను అరెస్ట్ చేసారన్నారు. టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నేత పట్టాభి తనను అసభ్యంగా దూషించటంతో తనను అభిమానించే వారు ఆ పార్టీ కార్యాలయంపైకి వెళ్లారన్నారు. ఆ రకంగా తిడితే కడుపు మండదా అని ప్రశ్నించారు. అయినా, తాను వారి పైన 41 ఏ నోటీసులు ఇచ్చి కోర్టులో ప్రవేశ పెట్టామని జగన్ గుర్తు చేశారు. ఆ కేసులో నందిగం సురేష్‌కు అసలు సంబంధం ఏంటని ప్రశ్నించారు. రెడ్ బుక్ పెట్టుకోవటం ఘనకార్యం కాదన్నారు. ఇదే తరహా సంప్రదాయం కొనసాగితే ఇదే జైల్లో తరువాతి కాలంలో ఎవరు ఉంటారో గుర్తు పెట్టుకోవాలని జగన్ హెచ్చరించారు. బుడమేరు గేట్లు ఎత్తి విజయవాడను ముంచేసారని విమర్శించారు. ప్రకాశం బ్యారేజీకి వచ్చిన బోట్ల అంశంలో రాజకీయం చేస్తున్నారని ఆ బోట్లు టీడీపీ నేతలకు చెందినవేనని జగన్ స్పష్టం చేశారు. వాస్తవాలు వక్రీకరించి ఎవరూ వరదల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించకుండా ఉండేందుకే ఈ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఏ రకంగా వేధించినా తాము ప్రజల వైపే నిలబడతామని జగన్ తేల్చి చెప్పారు. చంద్రబాబు ఎన్నికనల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని మండిపడ్డారు. అక్రమ అరెస్టుల సంప్రదాయం కొనసాగితే సునామీగా మరి మీ పార్టీకే నష్టం చేస్తుందని జగన్ హెచ్చరించారు.

## 28 నిల్వ కేంద్రాలలో అందుబాటులో ఉన్న ఇసుక 14,19,065 మెట్రిక్ టన్నులు

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, బుదవరం ఉదయానికి 28 ఇసుక నిల్వ కేంద్రాలలో 14,19,065 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని వాణిజ్య పన్నుల శాఖ ఛీఫ్ కమీషనర్, గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. 9637 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం 863 మంది దరఖాస్తు చేసుకోగా, 723 దరఖాస్తుదారులకు 7830 మెట్రిక్ టన్నుల ఇసుకను సరఫరా చేసామని మీనా వివరించారు. పలు చోట్ల రహదారులు దెబ్బతిన్న పరిస్థితిలో ఇసుక రవాణాకు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని వినియోగదారులు తమవంతు సహకారం అందించాలని విన్నవించారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వరద ప్రభావిత ప్రాంతాలలో ఇసుక నిల్వలు తగ్గుముఖం పడుతున్నాయని, వర్షాకాలం ముగిసిన తరువాత ఇసుక నిల్వలకు కొరత ఉండబోదన్నారు. పలు రీచ్‌ల నుండి సరఫరా నిలిచిపోయిందని, వర్షాలు తగ్గి, రవానా పరిస్థితులు మెరుగైన తరువాత పూర్తి స్థాయిలో ఇసుక అందుబాటులోకి వస్తుందన్నారు.

## వాటర్ సప్లై కార్మికులకు ఏడు నెలలుగా ఆగిపోయిన జీతం విడుదల

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు బోర్డు ద్వారా గ్రామీణ ప్రాంతాలకు తాగునీరు అందించే పథకం సాగుతోంది. ఇందులో పని చేసే 536 మంది కార్మికులకు 7 నెలలుగా జీతాలు అందటం లేదు. 536 మంది కార్మికులకు సమస్య రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ దృష్టికి రాగానే పరిష్కారం లభించింది. రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఇందులో పని చేస్తున్న 536 మంది కార్మికుల ఏడు నెలల జీతాలు బకాయిలు చెల్లింపుపై శ్రీ పవన్ కల్యాణ్ ఆర్థిక శాఖ అధికారులతో మాట్లాడారు. బకాయిలకి సంబంధించి రూ.30 కోట్లు బడ్జెట్ రిలీజ్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆర్థిక శాఖ కార్యదర్శి బి.ఆర్. ఓ ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి జీవో విడుదల చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి 1341 గ్రామాల్లో, సుమారు 20 లక్షల జనాభాకు ఈ స్కీం ద్వారా తాగు నీరు అందుతోంది. ఈ స్కీం నిర్వహణకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో పనిచేసే 536 మంది కార్మికులకు ఈ సంవత్సరం ఫిబ్రవరి నెల నుంచి వేతనాలు నిలిచిపోయాయి. రూ.30 కోట్ల మేర పెండింగ్ వేతనాలు ఆగిపోయాయి. కార్మికులు విధులకు దూరంగా ఉన్నారు. శ్రీ పవన్ కల్యాణ దృష్టికి రాగానే గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ అధికారులను ఆరా తీశారు. ఆర్థికశాఖ అధికారులతో మాట్లాడారు. రూ.30 కోట్లను వేతనాల కోసం విడుదల చేసేందుకు ఆర్థికశాఖ ఆమెదం తెలిపింది. కార్మికుల వేతన బకాయిల సమస్యపై సత్వరమే స్పందించిన ఆర్థిక పంచాయతీరాజ్, ఆర్,డబ్ల్యూ.ఎస్. అధికారులకు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ విభాగాలు సానుకూల దృక్పథంతో పని చేసేలా దిశానిర్దేశం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలిపారు.

## శేషవాహనంపై లంబోదరుడి దరహాసం



చిన్నశేషవాహనంపై ఊరేగుతున్న గణనాధుడు

**కాణిపాకం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సర్వాలాంకృతుడైన స్వామివారు ఉభయదేవేరులతో కలసి ఉదయం చిన్న శేషవాహనం, రాత్రి బంగారు పెద్ద శేష వాహనంపై అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఈకార్యమ్రానికి కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె, మిట్టయిండ్లు, కొత్తపల్లె, అడవ గుండ్లపల్లె, 44 బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె గ్రామాదుల కమ్మవ ఒశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఉదయం ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా అర్చకులు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభి షేకాలను నిర్వహించి శోభాయమానంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అర్చకులు వేద పండితుల మంత్రఘోష నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు చిన్నశేషవాహనంపై అధిరోహించి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా స్వామివారికి శత కలశ క్షీరాభిషేకం నిర్వహించారు. అలాగే రాత్రి అలంకార మండపంలో మరో మారు అర్చక స్వాముల ప్రత్యేకపూజలందుకున్న అనంతరం సిద్ధి బుద్ధి సమేతుడైన గణనాధుడు మిరమిట్లు గొలిపే రీతిలో అలంకరించిన బంగారు పెద్దశేషవాహనంపై గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందుచేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వైవిద్యభరితమైన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలంరించాయి. ఈకార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, డిప్యూటీ ఈఓ కె.వాణి, ఆలయ ఉభయదారుల కమిటీ ఛైర్మన్ ఈశ్వర్‌బాబు, జడ్పిటీసీ సుచిత్ర, మాజీ జడ్పిటీసీ లత ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, స్థానిక మాజీ సర్పంచ్ మదుసూధన్‌రావు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు రవి, విఘ్నేష్, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.



## జగన్మోహనరెడ్డి రాజకీయ వికృత క్రీడలు బట్టబయలు

### - ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** ప్రజలకు ఏమి జరిగినా తన స్వీయ ప్రయోజనాల కోసం ఎంతటి ఘాతుకానికైనా పాల్పడే నైజం కలిగిన వైఎస్ జగన్మోహనరెడ్డి వైఖరి ప్రకాశం బ్యారేజీని నాశనం చేసే కుట్ర ద్వారా బహిర్గతమైందని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో టిడిపి నాయ కులతో కలిసి ఆయన ప్రసంగించారు. ప్రకాశం బ్యారేజీ వరదలో అనేక లక్షల మంది బాధితులుగా మారరని, ఇండ్లు నీట మునిగి అల్లాడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వయోభారం లెక్కచేయ కుండా ప్రభుత్వ సహాయక చర్యలు చేపడుతుంటే విపక్ష నాయుడు జగన్మోహనరెడ్డి ఏమాత్రం ఇంగితం లేకుండా కుట్రలు పన్నుతూ, వరద సహాయక పనుల్లో ప్రభుత్వం విఫలం అయ్యిందంటూ తన ఫ్యాక్షన్ ధోరణితో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు కష్టాల్లో ఉండగా, ప్రభుత్వ యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమైవుండగా ఇనుప బోట్లతో ప్రకాశం బ్యారేజీని నాశనం చేయాలనే దుర్మార్గ ప్రవృత్తి, కుట్ర కన్పిస్తుందన్నారు. వైఎస్‌ఆర్‌సిపి ఎంఎల్‌సి తలశిల రఘురామ్ అనుచరులు, బాపట్ల మాజీ ఎంపి నందిగం సురేష్ అనుచరులు కూడా కుట్రకోణంలో భాగస్వాములుగా నిజాలు వెల్లడవుతున్నా యన్నారు. గుంటూరు జిల ఆల ఉద్దండరాయిని పాలెం వద్ద ఈ రోజు ఇసుక అక్రమ రవాణాకు ఉపయోగించి వరద వచ్చిన తర్వాత గొల్లపూడి రేవు వద్ద ప్లాస్టిక్ తాడుతో కట్టిన బోట్లను గమనిస్తే విషయం ఎవరికైనా అర్ధమవుతుం దన్నారు. వరద తాకిడికి బోట్లు ప్రకాశం బ్యారే జీని ఢీ కొని దెబ్బతింటే వందలాది గ్రామాలు ముంపుకు గురవుతాయని, ప్రభుత్వ వైఫల్యంగా దీన్నిప్రచారం చేసుకోవచ్చునని దుర్మార్గపు క్రీడకు పాల్పడ్డారంటే ఎంతటి హింసా ప్రవృత్తితో ఉన్నారనేది తెలిసిపోతుందన్నారు. ప్రతి పక్షం లో వున్న జగన్ తన ఫ్యాక్షనిస్టు మనస్త త్వం తోనే పనిచేస్తున్నారనేది స్పష్టమవుతోందన్నారు.

## 20 నుంచి శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్సలు

### ఆకస్మికంగా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో ఈ నెల 20నుంచి 'కంటి శస్త్ర చికిత్సలను' ప్రారంభించుటకు ఆదేశించినట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ వివరించారు. బుధవారం మధ్యాహ్నం ఆయన ఆకస్మికంగా ఆసుపత్రిని తనిఖీ చేసారు. రోగుల వద్దకు వెళ్ళి వైద్య సదుపాయాలు, డాక్టర్లు, నర్సుల తీరును అడిగి తెలుసుకున్నారు.

అయితే రోగులు కొన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇటీవల ఆసుపత్రిని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సతీమణి ఆకస్మికంగా తనికీ చేసినపుడు కొందరు రోగులు ఒరెండు రోజులుగా సూదీ కూడా వేయటం లేదని ఫిర్యాదు చేసిన విషయం విదితమే. బుధవారం కలెక్టర్ తనిఖీలు ఆసుపత్రి వర్గాలకు ముందే తెలిసిని మీడియాకు తెలియకుండా రహస్యంగా ఉంచారు.

**ఇన్‌పెషెంట్లను విచారించిన కలెక్టర్:** కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ బుధవారం మధ్యాహ్నం ఆసుపత్రిలోని ఇన్‌పెషంట్ల వార్డుల్లో వెళ్ళి వైద్య సదుపాయాలు ఎలా ఉన్నాయి? ఇక్కడ ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తున్నారా? డాక్టర్లు నర్సులు బాధ్యతగా చూస్తున్నారా? నిర్లక్ష్యం చేస్తున్నారా? ఆసుపత్రిల అందిస్తున్న ఆహారం నాణ్యత గురించి కలెక్టర్ వాకబు చేసారు. ఇక్కడ సిబ్బంది మిమ్ముల్ని ఇబ్బంది పెడుతుంటే చెప్పండి ఇప్పుడే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రోగులతో ఇంటరాక్ట్ అయ్యారు.

**వివిధ పరిశీలనలు:** శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలోని పలు వార్డులను కలెక్టర్ వ్యక్తిగతంగా పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఎక్స్‌రే గది, లేబోరేటరీలు, రక్త పరీక్ష గది, క్షయ వార్డులో మందులు అందిస్తున్న తీరును ఆయన పరిశీలించారు. ఎక్స్‌రే గదిలో అత్యాధునిక పరికరాలు ఉండటం అక్కడ టెక్నిషియన్లతో పని చేసే తీరు ఇక్కడ అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ కరెంటు సరఫరా అగమ్యగోచరంగా ఉంటుందని ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు ఆఫ్ అవుతుందో తెలియని స్థితి చోటు చేసుకుందని కొందరు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసారు.

**సిబ్బందితో సమావేశం:** శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో కలెక్టర్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి సిఎస్ఆర్ఓ డాక్టర్ మధులు ఆసుపత్రిలో ఎదుర్కొంటున్న పలు సమస్యలు, నిధుల సమస్యను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జనరేటర్ పాడైందని రిపేరు చేయించాల్సి ఉందని దీర్ఘకాలంగా ఈ సమస్య ఉన్నట్లు వివరించారు.

కలెక్టర్ వెంటనే ఎంఎస్ఐడిసి అధికారితో ఫోన్‌లో చర్చించారు. వారం లోపల జనరేటర్ సిద్దం కావాలని సూచించారు. ఆసుపత్రిలో కంటిఆపరేషన్లు చేయటానికి సీనియర్ డాక్టర్ అందుబాటులో ఉన్నారని వివరించగా ఈ నెల 20 నుంచి ఆసుపత్రిలో 'కంటి శస్త్రచికిత్సలు' ప్రారంభించాలని ఆదేశించారు. ఇక డెంటల్ ఇంప్లామెంట్ చేసే సామర్థ్యం ఉన్న డాక్టర్లు ఉన్నారని కానీ కొన్ని పరికరాలు కావాల్సి ఉందని వివరించారు.

వెంటనే తగు చర్యలు తీసుకొని సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ సూపరింటెండెంట్‌కు ఆదేశించారు. ఆసుపత్రి స్థాయి పెరిగిందని కానీ ఇక్కడ దీర్ఘకాలంగా జనరల్ మెడిసిన్ పోస్టు ఖాళీగా ఉందన్నారు. కలెక్టర్ ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తామన్నారు.

ఈ సమీక్షలో సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ మధు గైనాకాలజిస్టు డాక్టరు సుబ్బులక్ష్మి, డాక్టర్ స్రవంతి, ఆఫ్తామాలజిస్టు డాక్టర్ మణి, డెంటిస్టు డాక్టర్ ప్రతిభా చౌదరి, ముబీన్ తాజ్, డాక్టర్ సతీష్, డాక్టర్ మురళి, చక్రపాణి, పిజి డాక్టర్లు, నర్సింగ్ సూపరిటెండెంట్ విజయలక్ష్మి అమ్మాళ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## గోవిందమాల దీక్ష భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించాలి

### - ఆలయం ముందు భక్తుల వినతి



**తిరుమలసెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అనుగ్రహం కోసం తెలుగురాష్ట్రాల్లోనేగాక తిరుపతి,తిరుమలలో భక్తులు గోవిందమాలలు ధరించి దీక్ష చేపడతారని, ఇలాంటి భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించాలని దీక్ష భక్తబృందం విజ్ఞప్తి చేసింది, గతంలో 2017వరకు గోవిందమాల ధరించిన దీక్ష భక్తులకు ఇరుముడితో తిరుమలకు వస్తే ప్రత్యేక దర్శనం కల్పించేవారని, ఇప్పుడు అలాంటిదేమీ లేదని అన్నారు. గోవిందమాల దక్ష యుగయుగాల నుండి స్వామివారి అనుగ్రహం పొందడానికి అనేక మార్గాల్లో 49రోజులు దీక్ష చేపడతామన్నారు. దీక్షనియమాలు పాటిస్తూ ఆలయంకు వచ్చినపుడు టిటిడిఅధికారులు ప్రత్యేక దర్శనం కల్పించేలా చూడాలని దీక్షభక్తబృందం గ్యారగోపాల్ గురుస్వామి ఇతర భక్తులు బుధవారం ఉదయం తిరుమలలో కోరారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరిని కలసి విజ్ఞప్తి చేస్తామన్నారు.

## అంతామంచి జరగాలని వేడుకున్నా

### - శ్రీవారి సేవలో కర్నాటక గవర్నర్ థవర్‌చంద్‌గెహ్లాట్



**తిరుమల,సెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల ప్రజలతోబాటు కర్నాటక ప్రజలు సుఖసంతోషాలతో వుండాలని, అంతామంచి జరగాలని కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని ప్రార్ధించినట్లు కర్నాటక గవర్నర్ థవర్‌చంద్‌గెహ్లాట్ తెలిపారు. బుధవారం ఉదయం ఆయన విఐపి బ్రేక్‌లో శ్రీవారి సేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, డిప్యూటీ ఇఒ భాస్కర్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో వరుణ్‌సంజయ్‌మాలి



**తిరుమలసెప్టెంబర్ 11ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంక టేశ్వర స్వామిని బుధవారం బ్రిటీష్ హై కమిషనర్ డిప్యూటీ హెడ్ వరుణ్‌సంజయ్‌మాలి కుటుంబంతో కలసి దర్శించు కున్నారు. స్వామివారి దర్శనా నంతరం టిటిడి అదికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరికీ శుభాలు కలగాలి :కేంద్రమంత్రి సురేష్‌గోపి



**తిరుమలసెప్టెంబర్ 11ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సు లందుకున్నామని, దేశ ప్రజలం దరికీ శుభాలు కలగాలని వేడు కున్నట్లు కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి సురేష్‌గోపి తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో మంత్రి సురేష్‌గోపి కుటుంబంతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ముఖ్యమంత్రి ఐ కేర్ 'అపోలో సేవలకు ఇక సెలవు'

### నిరుపేదలకు నేత్ర పరీక్షలలో అపారమైన సేవలు

### విధానపరమైన నిర్ణయాలలో జాప్యంతో నిష్క్రమణ



**చంద్రగిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి (సామాజిక ఆరోగ్య కేంద్రం) లో ముఖ్యమంత్రి ఐ కేర్ విభాగంలో ఇప్పటి వరకు సేవలందించిన అపోలో హాస్పిటల్స్ కంటి పరీక్షల సేవలకు ఇక సెలవని ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2018 జనవరి నుండి విజన్ 2020లో భాగంగా నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేదల కోసం ముఖ్యమంత్రి ఐ కేర్ పేరిట అపోలో హాస్పిటల్స్‌కు అవకాశ ం కల్పించడంతో అపారమైన సేవలందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 115 సెంటర్లలో ముఖ్యమంత్రి ఐ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేసి అపోలో ద్వారా ఫండస్ మిషన్, ఆటో రెక్టార్, లెన్సోమీటర్, ట్రైల్ సెట్, విజన్ డ్రమ్, కంప్యూటర్‌లను ఏర్పాటు చేసి ఇద్దరు ఆప్తాల్మిక్ ఆఫీసర్స్‌ను నియమించి పేదలకు సేవలందించింది. ఈ క్రమంలో ప్రభుత్వం ఒక కంటి డాక్టర్‌ను, మరో పిఎంఓఏను నియమించి రోగులకు సేవలందిస్తున్నారు. ముఖ్యమంత్రి ఐ కేర్ విజయవంతం కావడంతో 2019లో అధికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వం అపోలో సేవలను కొనసాగించింది. ముఖ్యమంత్రి ఐ కేర్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది నిరుపేదలు కంటి పరీక్షలు ఉచితంగా చేసుకోవడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందుకున్నారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికలలో మరో మారు చంద్రబాబు నేతృత్వంలో ఎన్‌డిఏ అధికారాన్ని చేపట్టడంతో ముఖ్యమంత్రి ఐ కేర్ కొనసాగుతుందని భావించిన నిరుపేదలను నివ్వెర పరుస్తూ సెప్టెంబర్ 4 నుండి కంటి అద్దాలు ఆర్డర్ పెట్టకూడదని రాష్ట్ర స్థాయి అధికారులు ఆదేశించారు. గడచిన మూడు మాసాలలో రాష్ట్రంలోని పరిస్థితుల నేపథ్యంలో (కొత్త ప్రభుత్వం)అపోలో హాస్పిటల్స్ సేవలు ముగుస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి గడువును పొడిగించడమా, ప్రత్యాయమ్నాయం చూపించి ముఖ్యమంత్రి ఐ కేర్‌ను కొనసాగించాల్సిన రాష్ట్ర స్థాయి యంత్రాంగం విధానపరమైన నిర్ణయం తీసుకోవడంలో వైఫల్యం చెందినట్లు భావిస్తున్నారు. ప్రస్తుతం అపోలో సేవలు వారంలో పూర్తి స్థాయిలో నిలిపివేసినట్లు తెలుస్తోంది.

## చిరుజల్లులే తప్ప భారీ వర్షాలు లేని రాయలసీమ ప్రాంతం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తెలుగురాష్ట్రాల్లో తుఫాన్ ప్రభావంతో వరదలు దంచికొడుతున్నా రాయలసీమ ప్రాంతంలోని తిరుపతి, త్తూరు జిల్లాలపై వరుణుడు కరుణించడంలేదు. గత నెలరోజుల్లో కనీసం మోస్తరు వర్షపాతం కూడా నమోదు కాలేదు. అడపాదడపా చిరుజిల్లులు, నామమాత్రపు వానచినుకులు పడుతున్నా చెరువులు, కుంటలు, నదులకు చివరకు హిందూపుణ్యక్షేత్రం తిరుమలలోని ప్రధాన జలాశయాల్లో నీరు అడుగంటిపోయింది. ఈ ప్రభావం రానున్న నెలరోజుల్లో మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం లేకపోలేదు. ఈ రెండు జిల్లాల ప్రజలు వరుణుడి కరుణకోసం వేచిచూస్తున్నారు. బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడినా రాయలసీమకు పూర్తిగా వర్షాలు లేకపోవడంతో ఇప్పుడు రైతాంగంతోబాటు ప్రజలు కూడా తాగునీటికష్టాలు తప్పవా?అనేలా మారింది. అడపాదడపా వానలు కురుస్తున్నా ఆశించిన స్థాయిలో జలాశయాల్లోకి నీరు చేరలేదు. తిరుమలకొండపై 43లక్షల గ్యాలన్ల నీరు వినియోగం అవసరం. ఇందులో 18లక్షల గ్యాలన్ల నీరు తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భమ్, ఆకాశగంగ, పాప వినాశనమ్, కుమారధార, పసుపుధారతీర్థాల డ్యామ్‌ల నుండి లభ్యమవుతోంది. తిరుమల లోని ఐదు ప్రధాన జలాశ యాల్లో 14,304 లక్షల గ్యాలన్లు నీటిసామర్థ్యం కాగా 5,600 లక్షల గ్యాలన్లనీరు మాత్రమే ఉంది.

వార్త

ఒక్కొక్కప్పుడు మన సందేహాలే మనలను మోసం చేస్తాయి. సందేహం కలిగినప్పుడు భయం వల్ల మన ప్రయత్నాన్ని విరమిస్తాం. మనం సాధించగలిగే దాన్ని సైతం పోగొట్టుకుంటాం.

-ఫిలిప్స్

# ఆర్థిక విధానాలపై ఆత్మపరిశీలనేది?

శక్తికి మించిన సహకారం కానీ, సహాయంకానీ చేయడం సమంజసం కాదంటారు. మోయ లేని భారం తలకెత్తుకుంటే మొదటికే మోసం వస్తుందనే విషయం అందరికీ తెలిసిందే. ఏదోఒకటి రెండు సందర్భాల్లో అయితే అర్థంచేసుకోవచ్చు. సమర్థించ వచ్చు. కానీ అదేపనిగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా అందినకాడికి అప్పులు తెచ్చి ఖర్చుపెడితే అది వ్యక్తికి కానీ సంస్థకు కానీ ప్రభుత్వానికి కానీ ఒకనాటికి చేతులు ఎత్తక తప్పదు. ఇదేమీ కొత్త విషయం కాదు. అందరికి తెలిసిందే. ఎన్నో సంస్థలు ఒకనాడు ఎంతో దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. అంతెందుకు మొన్న పొరుగునున్న శ్రీలంక పాలకులు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో ఆదేశ పరిస్థితి ఏమైందో ఆ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురయ్యారో అందరం చూశాం. ఇప్పటికీ ఆ దేశం ఆర్థికసంక్షోభం నుంచి పూర్తిగా కోలుకో లేకపోతున్నది. దేశంలోనూ, ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో చేపడుతున్న కార్యక్రమాలకు వెచ్చిస్తున్న నిధులు వస్తున్న ఆదాయం పరిగణనలోకి తీసుకొని లెక్కిస్తే ఆర్థిక నిపుణులు ఆందోళన చెందుతున్నారు. రాబడి కన్నా ఖర్చు పెరిగిపోతున్నది. ఆదాయ,వ్యయాలు మధ్య అంతరాయం విపరీతంగా పెరుగుతున్నది. దాన్ని పూడ్చేందుకు మితిమీరిన అప్పులు చేస్తున్నారు. ఎన్నికల్లో ఓట్లకోసం, సీట్ల కోసం ఇచ్చిన వాగ్దానాలను పూర్తిచేసేందుకు నిధులకోసం వెతుక్కులాడుకోవలసి వస్తున్నది. అందుకోసం కూడా ఏదో ఒక మార్గంలో అప్పులు చేయక తప్పడం లేదు. అప్పు పుట్టని పరిస్థితి వస్తే ఏంచేస్తారు? మనది సంక్షేమ ప్రభుత్వం కనుక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. అందులో ఎవరికీ అభిప్రాయానికి తావులేదు. ప్రజాస్వామ్య వాదులు ఎవరూ దీనిని వ్యతిరేకించరు. కానీ ఏమేరకు సహాయసహకారాలు అందించగలుగుతారు, వస్తున్న ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని హామీలు ఇవ్వాలి. ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. కానీ ప్రస్తుతం అలాంటి ప్రయత్నాలు కానీ ఆలోచనలు కానీ చేస్తున్నట్లు కన్పించడం లేదు. ప్రస్తుతం తెలంగాణ నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాను అమలు చేసేందుకు రకరకాల విన్యాసాలు చేస్తున్నది. ఖజానాపరిస్థితి చూస్తేఇచ్చిన హామీలన్నీ ఎలా సంపూర్ణంగా అమలు చేస్తారో అర్థంకాని పరిస్థితి. గత ప్రభుత్వం తమకు ఖాళీ ఖజానాను అప్పగించడమే కాక లక్షలాది కోట్ల రూపాయలు అప్పు మిగిల్చిందని పాలక పెద్దలు శ్వేతపత్రమే విడుదలచేశారు. ఉచితంకింద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసే వ్యయాన్ని తప్పనిసరి పెట్టుబడులుగా గుర్తించాలని పదహారవ ఆర్థిక సంఘాన్ని తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థించింది. రైతు భరోసా, రుణమాఫీ, ఆహార రాయితీలు వంటివి నిరుపేదలకు ఆర్థిక స్థిరత్వాన్ని సామాజిక భద్రతను కల్పిస్తాయని నిన్న మంగళవారం ఆర్థిక సంఘానికి ఇచ్చిన ప్రదర్శనలో వివరించింది. తెలంగాణకు బలమైన పునాదులు వేటిపైమైన ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ రాష్ట్రం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నదని ముఖ్యమంత్రి ఆర్థికసంఘం ముందు స్పష్టంచేశారు. ప్రధానంగా రుణభారం రాష్ట్ర ప్రభుత్వానికి సవాల్‌గా పరిణమించిందని ప్రజాభవన్‌లో జరిగిన పదహారవ ఆర్థికసంఘం సమావేశంలో ఆయన వెల్లడించారు. గత పదేళ్లలో గత ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకువచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో 91వేల428 కోట్లు ఉన్న అప్పు 2023-2024 నాటికి నాలుగు లక్షల ఒక వెయ్యి ఎనిమిదివందల నలభై నాలుగు కోట్లకు పెరిగింది. బడ్జెట్ వెలుపల తీసుకున్న అప్పులన్నీ కలిపి ఏడు లక్షల ఇరవైఏడువేల తొమ్మిది వందల నలభైతొమ్మిది కోట్లకు చేరుకున్నది. వడ్డీలు చెల్లించడానికే వేలాది కోట్లరూపాయలు వెచ్చించాల్సి వస్తున్నది. ఈ పరిస్థితుల్లో ఎన్నికల్లో ప్రకటించిన హామీలను పూర్తి చేయడానికి మరెన్నో వేల కోట్ల రూపాయలు అవసరం అవుతుంది. ఇందుకోసం ఏంచేస్తున్నారు. అవి తీర్చేందుకు కొత్త అప్పులు చేయడం లేక ప్రకటించిన పథకాలలో ఏదోరకంగా కోత విధించి, కుదించి హామీలు అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు కూడా కన్పిస్తున్నది. తాజాగా ఇటీవల కురిసిన,కురుస్తున్న కుంభవృష్టి వర్షాలు తెలుగు రాష్ట్రాలను కోలుకోకుండా చేశాయి. వారిని ఆదుకునేందుకు నిధులు వెచ్చించాల్సిఉంటుంది. అటు ప్రాజెక్టులు, ఇటు పేదల ఇళ్ల నిర్మాణంతోపాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే వేలాది కోట్లరూపాయలు అవసరం ఉంటుంది. ఆ స్థాయిలో నిధులు సమకూర్చుకోవడం ఇప్పటి పరిస్థితుల్లో సాధ్యమయ్యేపనికాదు. అప్పులు తేవడం, పన్నులు వేయడం తప్ప మరో మార్గం లేదు. ఇప్పటికే అప్పులు పరాకాష్ఠకు చేరుకున్నట్లు చెప్తోన్నారు. ఆదాయం పెంచేందుకు మిగిలింది ఇక పన్నులే. కానీ పెంచిన పన్నులు ఇప్పటికే ప్రజా జీవితాలను దుర్భరం చేస్తున్నాయి. ధరలు విపరీతంగా పెరిగాయి. ఏరకంగా చూసినా తెలుగురాష్ట్రాల్లో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగానేఉంది. కేంద్రప్రభుత్వం చేయూతనివ్వాల్సిన అవసరం ఉంది. మరోపక్క తెలుగు రాష్ట్రాల పాలకులు కూడా ఆర్థికవిధానాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ప్రధానమైన ప్రభుత్వశాఖల్లో సమర్థులు,నిజాయితీపరులైన అధికారులను నియమించి కట్టుదిట్టం చేస్తే రెవెన్యూ రాబడి మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థికనిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీంతో పాటు పొదుపుగురించి అన్నిస్థాయిల్లో ఆలోచించాలి. అప్పులు చేయడం కంటే అనవసరపు ఖర్చులు తగ్గించుకొని నిర్మాణాత్మకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.

ఉత్సాహంతో నిండిన మనస్సు మాత్రమే పట్టుదలను కలిగియుంటుంది. వెయ్యి కష్టాలను సైతం నిబ్బరంగా ఎదుర్కొనే మనస్సు మాత్రమే బలమైన మనస్సు.



స్వామి వివేకానంద

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందుచూపు ఎంతో అవసరం.



ఐ. జాన్సన్

## ప్రజావాక్కు



### ఆపదలో ఆంధ్రప్రదేశ్

**భారీ వర్షాలు,** వరదలతో ఆంధ్రప్రదేశ్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. బుడమేరు, కృష్ణా వరదలతో బెజవాడలో పౌర జీవనం తీవ్రంగా దెబ్బతినగా, ఆకష్టం తీరకముందే రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు ముంచెత్తాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్రను దారుణంగా దెబ్బతీశాయి. ఏజెన్సీ ప్రాంతంలో వందలాది గ్రామాలకురాకపోకలు కూడా ఆగిపోయాయి. బెజవాడలో పలు ప్రాంతాల్లో నిలిచిన వరద నీటికి లక్షలాది మంది నిర్వాసితులు కాగా అపార నష్టం వాటిల్లింది. వారిసహాయక చర్యల్లో ప్రభుత్వం తలమునకలుగా ఉండాల్సివచ్చింది. గండ్లు పూడ్చడానికి సైన్యం సహాయం సైతం తీసుకోవాల్సి వచ్చింది. పంటల నష్టం అపారం. తక్షణ పరిస్థితిని,దీర్ఘకాలిక ప్రభావాన్ని అంచనా వేసి ప్రభుత్వం చర్యలుతీసుకోవాలి.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### వైద్యుడి భాషాభిమానం

**వైద్యులు** రోగికి అవసరమైన మందుల చీటీని ఆంగ్లంలోనే రాయడం చూస్తుంటాం. ఇది ఒక ప్రాంతానికో, దేశానికో పరిమితంకాదు. ప్రపంచమంతా వైద్యులు మందుల చీటీని ఆంగ్లంలోనే రాయడం రివాజు. అయితే బెంగళూరు నగరానికి చెందిన దంత వైద్యనిపుణులు డాక్టర్ సి.ఎస్. హరిప్రసాద్ మాత్రం మందుల చీటీని కన్నడ భాషలోనే రాయడం చేస్తున్నారు. కర్ణాటకలో ప్రభుత్వ వైద్యశాలలో పనిచేసే వైద్యులు మందుల చీటీలోని వివరాలను కన్నడలోనే రాసేలా ఆదేశాలు ఇచ్చేందుకు ఆరోగ్యశాఖ అధికారులు సన్నాహాలు చేపట్టారు. రాయచూరులో దీనిని అమలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించింది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### తెలంగాణ బతుకు చిత్రం చెరువు

**తెలంగాణ** బతుకు చిత్రం చెరువే. ఎందుకంటే ఈ యేడు ప్రవేశపెట్టిన ఆర్థికసామాజిక నివేదికలో మృత్స్యసంపదనే మేలైన ఉప రంగంగా ఉంది. ఆ తరువాతనే పంటలు నిలిచాయి. భౌగోళికంగా అంత సరైనపరిస్థితి లేకున్నా ఈ చెరువును ఆధారంగా చేసుకొని చాలా జీవితాలు ఆధారపడి ఉన్నాయి. హైదరాబాద్‌లో ఉన్న ఐదువేల చెరువులను హైడ్రా రక్షించే ప్రయత్నం చేసిఅందులో 75 శాతం రక్షించినా విజయం సాధించినట్టే.

-భారత అవినాష్, జనగామ

### హైడ్రా తరహా చట్టం అమలు చేయాలి

**తెలంగాణ** రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్న హైడ్రా తరహా చట్టం ఎపిలోనూ తీసుకురావాల్సిన అవసరం ఉంది. కొంత మంది ఆక్రమణల కారణంగా లక్షల మంది బాధితులుగా మారుతున్నారు. బుడమేరు వాగు కబ్జాల వల్ల వరదనీరు లోతట్టుప్రాంతాలకుచేరి లక్షలమంది ప్రజానీకం ఇబ్బంది పడ్డారు. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో చెరువులు, నదీ పరివాహక ప్రాంతాలు,కాల్వలు, ఆక్రమణ చేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేశారు. రాజకీయ ఒత్తిళ్లు, ధనప్రలోభాలకు లోబడి చాలా వరకు నిర్మాణాలు అక్రమంగా వెలిశాయి. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఏ నిర్మాణాలైతే నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారో వాటిని తక్షణం తొలగించేలా కార్యాచరణ రూపొందించాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### లోతైన దర్యాప్తు జరపాలి!

**ప్రకాశం** బ్యారేజీని ధ్వంసం చేయడానికి వరద ఉధృతిలో పడవలనువదలడం వెనుక భారీకుట్ర ఉన్నట్లు స్పష్టం అవుతుంది. అసలు ఈ పడవలకు నదిలో తిరగడానికి అనుమతి ఉందా? అంటే అనుమతి ఎందుకు ఇచ్చారు? ఇసుక అక్రమ రవాణాకు ఆ పడవులను ఉపయోగిస్తున్నట్లు పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. మరి ఆ ఇసుక అక్రమ రవాణాదారులు ఎవరు? నదీ గర్భం నుంచి ఇసుక తవ్వకాలపై నిషేధం ఉన్నా అధికారులు ఏమీ చేస్తున్నట్లు? ఈ ఘటనల వెనుక అధికారుల ఉదాసీనత కూడాఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మొత్తం వ్యవహారంపై లోతైన దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అన్ని జలాశయాల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### పేదలకుశాపంగా మారిన హైడ్రా

**తెలంగాణ** రాష్ట్రప్రభుత్వం హైడ్రాపేరుతో పేదల ఇండ్లు కూల్చడం అన్యాయం. వారు రూపాయి రూపాయి పోగు చేసుకున్న డబ్బుతో ఇల్లు నిర్మించుకుంటే, మరికొందరు అప్పులు చేసి ఇల్లు నిర్మించుకున్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చడం సరైన నిర్ణయం కాదు. ఇండ్లు కూల్చివారికి పునరావాసం కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. బడాబాబులకు నోటీసులు ఇస్తున్నారు. పేదలవి మాత్రంనోటీసులు ఇవ్వకుండా కూల్చుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఇండ్లు కోల్పోయిన వారిని ఆదుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఆపత్కాలంలో పార్టీల సమష్టి బాధ్యత ఏది?

**దేశ ప్రజాస్వామ్యవ్యవస్థలో సమాఖ్య స్ఫూర్తికి కట్టుబడి,విపత్తు నిధులను ఇవ్వండి. ప్రజలుయాచకులు కాదు?వారిహక్కులను బాధ్యతతో తీర్చుతారో, బదనామవుతారో ఆలోచించుకోండి. తాత్కాలిక సాయం కాకుండా బాధితులు నిలదొక్కుకొనేలా అందించాలి. జలవనరులు, చెరువులు, కుంటలు, నాలాలు, మురుగునీటి పారుదల వ్యవస్థల దురాక్రమణదారుల నిర్మాణాలను కూల్చివేస్తూ ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఏర్పరిచిన ప్రత్యేక హైడ్రాను రెండు రాష్ట్రాలతోపాటు జిల్లాకేంద్రాలకు విస్తరించి, నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. ఇన్నాళ్ల 'తిలాపాపం తలా పిడి కెడు'నుంచి విముక్తి కోసమైనా పార్టీలు, నాయకులు మద్దతు ఇచ్చి ఇలాంటి విపత్తులు పునరావృతం కాకుండా చూడడమే తక్షణ కర్తవ్యం.**

మేకిరి దామోదర్

తెలుగు రాష్ట్రాలలో నింగి నేల ఏకం చేసేలా కురిసిన కుండపోత వర్షాల వలన ప్రజలను బయట అడుగు పెట్టనివ్వలేదు. తినడానికి తిండి లేదు. తాగడానికి మంచి నీళ్ల లేవు. ఒక్కసారిగా మహోగ్రరూపం దాల్చినా జలప్రళయ బీభత్సంతో రెండు రాష్ట్రాల్లోని వరద ప్రాంతాలబాధిత జనం కట్టుబట్టలతో బిక్కుబిక్కుమంటూ ప్రాణభయంతో రక్షణ శిబిరాలకు తరిలారు. ఆ ప్రజల కష్టాలు,పాట్లు మాటలకందనంత హృదయ విదారకంగా ఉన్నాయి. ఈ విలయ తాండవం మూలంగా రెక్కాడితే డొక్కాడని పేదలు, చిన్న, సన్నకారు మధ్యతరగతి వారు, ప్రధానంగా అన్నదాతలు పంట నష్టం, ప్రాణనష్టం, ఆస్తుల విధ్వంసంతో బోరున విలపిస్తున్నారు. ఇలా మరెందరినో దారుణంగా కోల్కోలేని దెబ్బతీసింది. బాధితులను ఆదుకోవడంలో రెండు రాష్ట్రాల సర్కారీ యంత్రాంగం నిద్రాహారాలు మాని చెమటోడ్చి పని చేశారు. ఈ వరదలతో రోడ్లు, వంతెనలు, చెరువులు, ఆరుగాలం శ్రమించిన పంటలు, ఆస్తి నష్టంతో జనజీవనం ఛిద్రమైపోయింది. విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థల సంబంధాలు తెగిపోయాయి. వీరు ఈ పరిస్థితుల నుండి కుదుట పడడానికి కొన్నిరోజులు పడుతుంది. అంతవరకు బాధితులకు బాసటగా నిలవడం భారతజాతి సమిష్టి బాధ్యత. ఇలా సమిష్టిగా మానవత్వం చాటాల్సిన చోట ఆపత్కాలంలో స్వార్థ శక్తులు 'శవాల మీద పేలాలేరుకునే దౌర్భాగ్య' చర్యలకు పాల్పడుతున్నారు. ఒకరిపై ఒకరు అనుచిత విమర్శలు, వెటకారాలు, అవహేళన కౌగిలిలో మానవత్వం నలిగిపోతుంది. పొలిటికల్ మైలేజ్ ఎన్నికల వేళ చేయాలి. ఈ విషాద కాలంలో బాసటగా నిలవాలి. ప్రభుత్వాలు ప్రతిపక్షాలను కలుపుకొనిపోవాలి. ప్రతిపక్షాలు ప్రభుత్వానికి సహకరించాలి. పాలకుల లోటుపాట్లను సద్విమర్శచేయాలి. విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకోరాదు. పట్టణాలు, నగరాల్లోని చెరువులు, కుంటలు, నాలాలు, వరద నీరు నిలువ ఉండే జల వనరులను దురాక్రమణ చేసి అక్రమ నిర్మాణాలను చేపట్టినవారు, వారికి సహకరించిన గత పాలకుల మూలంగానే ఈ విపత్కర పరిస్థితి దాపురించింది. దీంతో వరద నీరు వెళ్లే దారిలేక నగరాలు, పట్టణాలు, జన ఆవాసాల్లోకి చేరి విధ్వంసం సృష్టించింది. పాలకులు బాధితులను ఆదుకుంటున్నారు. ప్రతిపక్షాలు విమర్శల బురద చల్లేందుకే అన్నట్లుగా రాజకీయాలు మారాయి. వరద బాధితులకు సాయం అందించేందుకు కేంద్రం, పాలక, ప్రతిపక్షాలు, రాజకీయ పార్టీలన్నీ సమిష్టి బాధ్యతతో మానవత్వంతో చాటాలి. ఓట్ల నాడు గల్లీ గల్లీ తిరిగి ఓట్ల కోసం భిక్షాటన చేసిన పార్టీలు, నాయకులు ప్రజల కష్టకాలంలో ఉన్న వేళ ఏ ఒక్క పార్టీగాని, నాయకులు కాని వరద బాధితుల వైపు కన్నెత్తి చూడని తీరు అమానుషం. ఈ ఆపత్కాలంలో



స్పందించి ఒక్కరోజు వేతనాన్ని మానవత్వంతో ప్రభుత్వ యంత్రాంగం, సినిమా ప్రముఖులు కొందరు నాయకులు, తమ శక్తిమేరకు సాయంగా ప్రకటించారు. కానీ ఇక్కడ ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే?రాజకీయ పార్టీలను, నాయకులను, దురాక్రమణ దారులను ఈ విపత్తు కదిలించలేదు. రాజకీయపార్టీలు, నాయకులు సేవపేరుతో అధికారంలోకి వచ్చిన వారు, వారి వేతనాలు పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ, అవినీతి బంధుప్రీతిలో ఉన్న చిత్తశుద్ధి, ఆకాశాహర్మ్యాల్లో విలాసవంతంగా జీవిస్తున్న వారి సామాజిక బాధ్యత, స్పృహ కానరావడం లేదు. ఆ సంపద ఎవరిది?ఈ ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన ధనం కాదా! ఎవరూ సాయం చేయరా? స్వాతంత్ర్యానంతర పాలనలో అవినీతి పెరిగిపోయి, ఆర్థిక అసమానతల అగాధం పూడ్చలేని స్థాయికి వెళ్లుతుంది. పాలనా వ్యవస్థ కుళ్లిపోతుంది. అలాంటి పరిణామాల మూలంగానే ఈ మధ్య శ్రీలంకలో, మొన్న బంగ్లాదేశ్‌లో తిరుగుబాటు పరిస్థితులు చూశాం. పాలకుల్లారా మారండి జాతి సంపదను సమంగా పంచండి. ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్టీలు పెట్టుకొని సేవ పేరుతో,వంతుల వారిగా ఇన్నాళ్లు అధికారం చెలాయించింది ఎవరిని ఉద్ధరించడానికి, మీ ఆస్తులు పెంచుకోవడానికి తప్ప! పార్టీలు, నాయకులు ఎన్నికల ముందు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో చేసిన కోట్ల రూపాయల చందాల దందా మరిచారో, ఇందులో అన్ని పార్టీలున్నాయి. రెండు కమ్యూనిస్టు పార్టీలు తప్ప. ఏ ఒక్కపార్టీ కానీ, ప్రధాన నాయకులుగాని అన్నమో రామచంద్రా అని తల్లడిస్తున్న బాధిత ప్రజల కోసం సాయం చేయరా? ఈ ఆపద కన్నా పెద్ద విపత్తుఏముంది. పార్టీలు, నాయకులు ప్రజలకు సేవ చేయడం కోసం ఏర్పడింది వాస్తవం. ఓట్ల నాడు ఇల్లు ఇల్లు తిరిగి కడుపులో తలపెట్టి, పొర్లు దండాలు పెట్టి, ఓట్లు వేయించుకున్న విషయం మరిచారా? నేడు ప్రజలు కష్టాల్లో ఉంటే తక్షణమే స్పందించి ఆదుకోవాల్సిన వేళ మీన మేషాలు లెక్కిస్తూ, నివేదికలు రావాలంటూ పరామర్శలు, ప్రవచనాలు వల్లిస్తూ కాలయాపన చేస్తున్నారు. ఇందులో అన్నిపార్టీలు బాధ్యులే. బాధితుల పక్షాన నిలబడవలసిన చిత్తశుద్ధి ఏ ఒక్కరికి లేదు. స్వార్థంతో ఓటు బ్యాంకు, బురద రాజకీయాలు మానండి. మానవత్వం చాటండి. దేశ ప్రజాస్వామ్యవ్యవస్థలో సమాఖ్య స్ఫూర్తికి కట్టుబడి,విపత్తు నిధులను ఇవ్వండి. ప్రజలుయాచకులు కాదు?వారిహక్కులను బాధ్యతతో తీర్చుతారో, బదనామవుతారో ఆలోచించుకోండి. తాత్కాలిక సాయం కాకుండా బాధితులు నిలదొక్కుకొనేలా అందించాలి. జలవనరులు, చెరువులు, కుంటలు, నాలాలు, మురుగునీటి పారుదల వ్యవస్థల దురాక్రమణదారుల నిర్మాణాలను కూల్చి వేస్తూ ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఏర్పరిచిన ప్రత్యేక హైడ్రాను రెండు రాష్ట్రాలతోపాటు జిల్లాకేంద్రాలకు విస్తరించి, నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. ఇన్నాళ్ల 'తిలాపాపం తలా పిడి కెడు'నుంచి విముక్తి కోసమైనా పార్టీలు, నాయకులు మద్దతు ఇచ్చి ఇలాంటి విపత్తులు పునరావృతం కాకుండా చూడడమే తక్షణ కర్తవ్యం. అలా కాని పక్షంలో ఆపత్కాలంలో తల్లడిల్లుతున్న ప్రజల ఓపిక శృతిమించితే తట్టుకోలేరు. ●

# ఎస్‌జిటిలపై వివక్ష ఇంకెంత కాలం!

అంకం నరేష్

తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యావ్యవస్థలో అధిక సంఖ్యలో ఉన్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులపైన అంతులేని వివక్ష కొనసాగుతున్నది. పాఠశాల విద్యావ్యవస్థకు పునాది అయిన ప్రాథమిక పాఠశాలలను సంరక్షిస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులకు అటు పదోన్నతుల్లో ఇటు వేతన స్థిరీకరణలో తీవ్ర అన్యాయం జరుగుతున్నది. ఉపాధ్యాయ సంఘాలకు సభ్యత్వాలు ఇవ్వడంలో వివిధ ఉపాధ్యాయ సమస్యలపై పోరాటాలకు ముందు వరుసలో ఉండే వీరికి అటు ప్రభుత్వం, ఇటు సంఘాలు పట్టించుకోకపోవడం వల్ల వారి సమస్యలు తీరక తీవ్ర ఆందోళన చెందుతున్నారు. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ప్రాథమిక పాఠశాలలో ప్రతి 30మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలి అనే అశాస్త్రీయమైన నిబంధన వల్ల ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యం అవుతున్నాయి. రాష్ట్రంలోని సింహభాగం ప్రాథమిక పాఠశాలలో సగటున ఇద్దరు ఉపాధ్యాయులుమాత్రమే ఉన్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గిందని ఉన్న రెండు పోస్టుల్లో ఒకటి తీసేస్తారు లేదా డిప్యూటేషన్ పంపిస్తారు. గ్రామంలోని తల్లిదండ్రులు ఒక్కరితో బడి ఎలా నడుస్తుందని వారి పిల్లలను ప్రైవేట్ బడులకు పంపిస్తున్నారు. చివరకు పిల్లల సంఖ్య జీరో అయి ఆ బడి మూసివేసే పరిస్థితి వస్తున్నది. రాష్ట్రంలో గత మూడేళ్లలో దాదాపుగా 1500 ప్రాథమిక పాఠశాలలను జీరో విద్యార్థుల నమోదు కారణం చేత మూసివేశారు. 317 జీవో వలన ఇటీవల జరిగిన బదలీల వల్ల రాష్ట్రంలో 20 శాతం పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మిగిలిపోయాయి. విద్యాహక్కు చట్టం నిబంధనలు సవరించి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని ఇచ్చి పని భారం తగ్గించాలి. పాఠశాల విద్యావ్యవస్థలో 65వేలకుపైగా ఉన్న ఎస్జిటిలకు ఇటీవల జరిగిన పదోన్నతులలో తీవ్ర అన్యాయం జరిగినది. ఉద్యోగులకు సంబంధించిన వివిధ క్యాడర్లలో రెండేళ్లకే పదోన్నతివస్తే ఎస్జిటి ఉపాధ్యాయులకు మాత్రం 20-25యేళ్లు గడిచినా పదోన్నతి అందని ద్రాక్షగా మారినది. ఉమ్మడి రాష్ట్రంలో గతంలో అదనపు విద్య అర్హతలకు అదనపు ఇంక్రిమెంట్లు ఇచ్చేవారు. కానీ ఆ తర్వాత



దాన్ని రద్దు చేయడం వల్ల ఉద్యోగ కాలంలో నాలుగు ఇంక్రిమెంట్లను ఎస్జీటిలు కోల్పోయినారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎస్జీటీలకు నెలకు రూ. 125అదనపు అలవెన్స్ ఇస్తున్నారు. ఇంత తక్కువ భత్యం ఇచ్చుట అత్యంత దారుణంగా అవమానించడమే. అలాగే ఇటీవల జరిగిన పండిత పిఈటి అప్‌గ్రేడేషన్లో అన్ని అర్హతలు ఉన్న ఎస్జీటీలకు పదోన్నతులు దక్కకపోవడం వల్ల ఎస్జీటీలు తీవ్ర నిరాశలో ఉన్నారు. రాష్ట్రంలో సింహభాగం ఉన్న ఎస్జిటి ఉపాధ్యాయులకు ప్రతి వేతన సవరణలో తీవ్ర అన్యాయం జరుగుతున్నది. ఒకే విద్యా అర్హతలు కలిగిన పాఠశాల విద్యలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు ఎస్‌జిటిలకు వేతన వ్యత్యాసం అంతకంతకు పెరుగుతున్నది. 2010 పిఆర్సిలో ఎస్జిటీలకు రూ.10900 ఉండగా స్కూల్ అసిస్టెంట్లకు రూ.14860గా ఉంది. కానీ 2015 పిఆర్సిలో ఎస్‌జిటిలకు జీతం రూ. 21230 ఉండగా స్కూల్ అసిస్టెంట్లకు రూ. 28940కి పెరిగినది. 2020పిఆర్సిలో ఎస్జిటీల జీతం రూ. 31040కి పెరగగా స్కూల్ అసిస్టెంట్ల జీతం రూ.42300 అయినది. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో ఇవ్వనున్న రెండవ వేతన సవరణలో భాగంగా ఉపాధ్యాయ సంఘాలు ఎస్ఏల జీతం 77వేలకుపైగా ప్రతిపాదించగా ఎస్జిటీల వేతనాన్ని కేవలం 62000 మాత్రమే ప్రతిపాదించాయి. ఇటు సంఘాలుఅటు ప్రభుత్వం వేతన స్థిరీకరణలో ఎస్‌జిటిలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు లేకపోవడం వల్ల ఎస్జీటీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నది. కావున మొదటగా ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న అందరు ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి. అలాగే ఎస్జిటీ, స్కూల్ అసిస్టెంట్‌ల వేతన వ్యత్యాసం తగ్గించి పిఆర్‌సిలో బేసిక్ జీతం పెంచాలి. 12 సంవత్సరాల సర్వీస్ పూర్తిచేసుకున్న ప్రతి ఎస్‌జిటి ఉపాధ్యాయుడికి స్కూల్ అసిస్టెంట్ హోదా ఇవ్వాలి. అలాగే 24 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎస్‌జిటికి జిహెచ్‌ఎం హోదా ఇవ్వాలి. విద్యాహక్కు చట్టం నిబంధనను సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటాయించి ఎస్‌జిటిల పని భారాన్ని తగ్గించాలి. అలాగే ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుని నియమించాలి. ఎస్జీటీ ఉపాధ్యాయుడికి తీవ్ర ఒత్తిడిని కలిగిస్తున్న ఎఫ్‌ఎల్‌ఎన్, సిసిఈ కార్యక్రమాలను రద్దుచేయాలి. పాఠశాల విద్యలో పునాది అయిన ప్రాథమిక విద్యను సంరక్షిస్తే నేటి బాలలు రేపటి భావి భారత పౌరులుగా ఎదుగుతారు. ●

# ఏఐ వచ్చినా మావోలు మారరా?



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

మొన్న ఉపాధ్యాయుల దినోత్సవం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కర్కగూడెం అటవీ ప్రాంతంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మరణించారు. ఇద్దరు గ్రేహౌండ్స్ కమాండోలు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో డివిజనల్ దళకమాండర్ కీలక గెరిల్లా నాయకుడు లచ్చన్న, అతని భార్య మరికొందరు ఉన్నట్లు పోలీసు ఉన్నతాధికారులు ప్రకటించారు. వీరంతా ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో పెరిగిన అణచివేత నుంచి, అక్కడ పెరిగిన ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించుకుని తెలంగాణలో షెల్టర్ ఏర్పాటు చేసుకుని తమ కార్యక్రమాల్ని ఉధృతం చేసేందుకు వస్తున్న క్రమంలో ఈభారీ ఎన్‌కౌంటర్ జరిగినట్టు తెలుస్తోంది. లచ్చన్నపై ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల రివార్డు ప్రకటించిందని, అతనిపై దాదాపు 50 కేసులున్నాయని పోలీసులు వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్‌కు రెండు రోజుల ముందు అంటే సెప్టెంబర్ 3న ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ -దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లో జరిగిన మరో భారీ ఎన్‌కౌంటర్‌లో ఏకంగా ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, మిలటరీ వ్యవహారాల్లో దిట్ట అయిన మాచెర్ల ఏసోబు అలియాస్ జగన్, ఉరఫ్‌రణదేవ్‌తో సహా మొత్తం తొమ్మిది మంది మావోయిస్టులు మరణించారు. మావోయిస్టు డివిజన్ దళనాయకుడు లచ్చన్న ఎన్‌కౌంటర్ రోజునే జగన్ అంత్యక్రియలు టేకుల గూడెంలో జరిగాయి. వీరిద్దరి మరణం మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ. తెలంగాణలో అంతంత మాత్రంగా ఉన్న ఆ పార్టీ ఈ ఇద్దరి మృతితో మరింత సంకట స్థితిలోకి జారుకుంది. ఛత్తీస్‌గఢ్‌లోనూ ఆ పార్టీకి దెబ్బ మీద దెబ్బ బలంగా తగులుతూనే ఉంది. ఈ సంవత్సరం ప్రారంభం నుంచి దండకారణ్య ప్రాంతంలో 150కిపైగా నిషేధిత మావోయిస్టుపార్టీ సాయుధ గెరిల్లాలు మరణించారని ఎందరో గాయపడ్డారని, ఎకె 47, ఆటోమేటిక్ ఆయుధాలు పెద్ద సంఖ్యలో కోల్పోయారని గణాంకాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో వందలాది మంది అరెస్టుకావడం, మరెంతో మంది లొంగిపోవడం జరిగింది. ఇన్‌ఫార్మర్ల పేర కొందరిని వారే చంపేశారు. వామపక్ష తీవ్ర వాదాన్ని త్వరలోనే రూపుమాపుతామని, 2026 మార్చి నాటికి మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామని కేంద్ర హోంమంత్రి బలంగా చెబుతున్నారు. తదనుగుణంగానే క్షేత్రస్థాయిలో భద్రతా బలగాల క్యాంపుల సంఖ్య పెరుగుతోంది. ఈ పరిణామాలను బేరీజు వేస్తే, అంచనా కడితే మావోయిస్టుల భవిష్యత్ నిరాశాజనకంగా కనిపిస్తోంది. అయినా సాయుధంగా ఈ వ్యవస్థను, ప్రభుత్వాన్ని కూల్చి సోషలిజం కమ్యూనిజం నెలుకొల్పుతామని మావోయిస్టు నాయకులు అబూజ్‌మాడ్‌లో బీరాలు పలకడం విడ్డూరం. ఆపార్టీకి చెందిన కేంద్ర కమిటీ సభ్యులు, ఆయా రాష్ట్రాల కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు కన్నుమూస్తున్నా, వారి ప్రేరణతో అనేక మంది ఆదివాసీలు అమా



యక ప్రజలు తమ ప్రాణాలను బలి పెట్టినా, విద్యార్థులు, యువకులు తమ భవిష్యత్‌ను పణంగాపెట్టినా గత ఐదు దశాబ్దాలకుపైగా రక్తం ఏరులైప్రవహించినా ఫలితంశూన్యం. ఏమాత్రం ప్రయోజనం కనిపించడం లేదు. ఇంత సుదీర్ఘ కాలంగా శ్రమిస్తున్నా, అతి విలువైన ప్రాణాల్ని వనరులను హరిస్తున్నా ఫలితం కనిపించనప్పుడు ఆపార్టీ, వారి 'థింక్ ట్యాంక్' సీరియస్‌గా ఆత్మవిమర్శ చేసుకుంటున్న దాఖలాలు లేవు. మావోయిస్టులు ప్రవచిస్తున్న సిద్ధాంతం మొదటి పారిశ్రామిక విప్లవం పరిఢవిల్లిన కాలానికి చెందినది. ఇప్పుడు మనం నాల్గవ పారిశ్రామిక విప్లవఫలితాలు ఉచ్ఛదశలో కనిపిస్తున్న కాలంలో జీవిస్తున్నాం. వర్తమాన రాజకీయ ఆర్థిక, సామాజిక పరిస్థితులపై ఏమాత్రం అవగాహన, ఆలోచన లేకుండానే అడవులను ఎర్రబార్చేందుకు, ఎర్రదండు నిర్మించేందుకు తహతహలాడటం ఏరకంగా చూసినా సముచితంగా లేదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే ఇరుసుగా సమాజం ముందుకు సాగుతున్న సందర్భంలో మావోల కాలం చెల్లిన భావజాలానికి మాన్యత లేదు. ప్రాసంగికత అసలేలేదు. ప్రపంచమంతా సాంకేతిక జ్ఞానం ఇరుసుపై తిరుగుతోంది. నిద్ర లేచింది మొదలు రాత్రిపడుకునే వరకు ప్రజలు నేడు నాల్గవ పారిశ్రామిక విప్లవ ఫలితాలను అనుభవిస్తూ తమ జీవితాలను పండించుకుంటున్నారు. మావోలు సైతం ఆ మిగడను ఆస్వాదిస్తూనే గరిష్టంగా అనుభవిస్తూనే సుత్తి-కొడవలి కాలం నాటిపల్లవి పాడితే అదెలా నప్పుతుంది? శృతిఎలా కలుస్తుంది? మావోయిస్టుపార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు జగన్ అంత్యక్రియలు జరిగిన లచ్చన్న ఎన్‌కౌంటర్ జరిగిన రోజు హైదరాబాద్‌లో ఏఐ (కృత్రిమ మేధ) గ్లోబల్ సమ్మిట్ పెద్దఎత్తున ప్రారంభమైంది. దేశ విదేశాలకు చెందిన ప్రతినిధులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రభుత్వంతో పలు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈప్రతిష్టాత్మక సదస్సులో తెలంగాణ రాష్ట్రంలో సరికొత్త వైజ్ఞానిక, సాంకేతిక విప్లవానికి నాందిపడింది. రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించారు. హైదరాబాద్‌కు సమీపాన 200ఎకరాల్లో నిర్మించ తలపెట్టిన 'ఫ్యూచర్ సిటీ' కాస్త ఏఐ సిటీగానూ రూపాంతరం చెందబోతోంది. ఇప్పటికే స్కూల్,యూనివర్సిటీకి శంకుస్థాపన జరిగింది. కృత్రిమమేధ ఇప్పుడు జనజీవితంలో అవిభాజ్యమైందన్న స్పృహ అందరిలో పెరుగుతోంది. దీన్ని విద్య,వైద్యం, వ్యవసాయం,రవాణా తదితరరంగాలకు సమన్వయ పరిచిమేలైన సమర్థవంతమైన నాణ్యమైన ఫలితాలు రాబట్టేందుకు కృషి జరుగుతోంది. ఇదంతా నిత్యంప్రచార, ప్రసార మాధ్యమాల్లో ప్రముఖంగా కనిపిస్తోంది,వినిపిస్తోంది. సామాజిక మాధ్యమాల్లో వెల్లువెత్తుతున్న సరికొత్త సాంకేతికపరిజ్ఞాన సమాచారం,దాన్నిఅల్లుకుని విస్తరిస్తున్న ప్రజాజీవితం ఎంతో చైతన్యవంతంగా,కొత్తతరాల కలల ప్రపంచం మూడుపూలు ఆరుకాయలుగా వర్ధిల్లుతున్న దృశ్యమాలికలు అరచేతి లోనిస్మార్ట్ ఫోన్‌లో ఎంతోశక్తిమంతంగా కనిపిస్తుండగా,సృజనశక్తి, కృత్రిమ మేధకు,చాట్‌జిబిటికి, రోబోలకు,డ్రైవర్ లేనికార్లు, బస్సులకు సృష్టికి,ప్రతిసృష్టి జరుగుతున్నతీరుకు అందరూ నీరాజనాలు పలుకుతూ ఆలింగనం చేసుకుంటుండగా మావోలు ఇలా రక్తపుహోలి ఆడటంవిచిత్రం. ఉపాధ్యాయుల దినోత్సవరోజున ప్రధాని నరేంద్రమోడీ సింగపూర్‌లో పర్యటించి ఆదేశంతో అనేకఒప్పందాలను కుదుర్చుకున్నారు. అందులో సెమీకండక్టర్ డిజైన్, తయారీకి చెందిన ఒప్పందం ఒకటి ఉండడంగమనార్హం. వర్తమానంలో చిప్‌లేనిదే చలనంలేదు అన్నస్థాయికి ప్రపంచంచేరుకున్న తరుణంలో భారతదేశంలో పెద్దఎత్తున చిప్‌తయారీకి ఇప్పటికే బీజం పడింది. ఎవరికి ఇష్టమున్నాలేకున్నా రాబోయేది ఏఐప్రపంచం. ఇది అనివార్యమని తెలిసినా మావోలుఇలా కాలంచెల్లిన సిద్ధాంతాలతో, సూక్తులతో అల్లకల్లోలం సృష్టిస్తేఎలా? ఈదృక్పథం, దృక్కోణం మానవాళికెలా ప్రేరణదాయకమవుతుంది? విజ్ఞులు, విచక్షణాజ్ఞానం గలవారు యోచించాల్సిన తరుణమిది. ●

## నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన కిసాన్ మోర్చా బృందం

**గుంటూరు విద్య, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.పాండురంగ విఠల్ బృందం బుధవారం అకాల వర్షానికి నష్టపోయిన రైతులను కలిసి పొలాలను పరిశీలించారు.




వట్టిచెరుకూరు నుండి ముట్లూరు పోయే మార్గంలో నిన్నటివరకు కురిసిన వర్షాల కారణంగా వాగులు పొంగి పొలాల మీదకి చేరాయి.వాగులు పొంగి రహదారి కోత పడడం వల్ల రవాణా,ప్రయాణం కష్టమైపోయింది.ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.కావున అధికార యంత్రాంగం వెంటనే స్పందించిన ఈ రహదారికి మరమ్మత్తులు చేయాలని పరిశీలనా బృందం ప్రభుత్వాన్ని కోరింది.అప్పాపురం చానల్,జెల్లివాగు,కొండపాటి వాగులు అనేక పర్యాయాలు ఇదేవిధంగా కోతకి గురవుతున్నాయి అలాంటి సందర్భంలో పంట పొలాలు నష్టపోవడానికి పరిస్థితి ఏర్పడుతుంది,కావున అధికారులు వెంటనే స్పందించి వాగులకు కాంక్రీట్ వాల్స్ ఏర్పాటుచేయడం ద్వారా ఇలాంటి కోతలను నివారించవచ్చని ప్రభుత్వాన్ని కోరారు.పొలాల పరిశీలన కార్యక్రమంలో మండల అధ్యక్షులు వి.రమేష్, టి.కృష్ణారెడ్డి,శోభన్‌బాబు,ధూపాటి శ్రీనివాసరావు,వీరయ్య,రూరల్ మండల అధ్యక్షులు కంచర్ల రాజేష్,డి.యేసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులను తక్షణమే ఆదుకుంటాం

### -కేంద్ర కమిటీ బృందం అధికారి వ్యాగ్ మోరే


**బాపట్ల,సెప్టెంబర్11,ప్రభాతవార్త:** భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులను తక్షణమే ఆదుకుంటామని కేంద్రం కమిటీ బృందం అధికారి వ్యాగ్ మోరే తెలిపారు.బుధవారం వరదతో నష్టపోయిన పంటపొలాలను, నివాస గృహాలను ప్రత్యక్షంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద విపత్తుతో నష్టపోయిన బాధితులకు మెరుగైన నష్టపరిహారం కేంద్రాలలో ఉన్న వరద బాధితులకు ఆహారం,వాటర్,పాలు, బిస్కెట్లు అందించామన్నారు. వ్యవసాయ, ఉద్యానవన పంటలకు భారీగా నష్టం వాటిల్లిందని 32771మంది రైతులకు 86659ఎకరాలలో వ్యవసాయ పంట నష్టం వాటిల్లిందని సుమారుగా 453కోట్లు నష్టం జరిగిందన్నారు.అదే విధంగా 202కిలోమీటర్ల మేర రహదారులు, పంచాయితీ గ్రామాలలో



అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రకాశం బ్యారేజ్ నిర్మించినాక మొదటి సారి సుమారుగా 11లక్షల క్యూసేక్‌ల వరద వచ్చిందని అన్నారు.వరద బాధితులను రాష్ట్ర ప్రభుత్వం పునరావాస కేంద్రాలకు తరలించి ఎటువంటి ప్రాణ నష్టం లేకుండ చర్యలు తీసుకుందన్నారు. అదే విధంగా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ కృష్ణా నది కరకట్ట బలహీనంగా ఉండటంతో లంక గ్రామాలు 24నీటిలో చిక్కుకున్నాయని అన్నారు.13పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 10వేల మందికి సదుపాయాలను కల్పించామన్నారు.పునరావాస సిమెంట్ రోడ్లు కూడ దెబ్బతిన్నాయన్నారు.రెండు సబ్ స్టేషన్‌లు నీట మునిగి విద్యుత్ పరికరాలు దెబ్బతినగ కోటి17లక్షలు నష్టం వాటిల్లిందన్నారు. 888ఎకరాలలో ఆక్వాసాగు దెబ్బతిని 10.17కోట్లు నష్టం జరిగిందన్నారు.అంతే కాకుండ 25 పాఠశాలల భవనాలు దెబ్బతిన్నాయని తెలిపారు.వరద నష్టం ప్రాథమిక అంచనాలను కేంద్ర బృందానికి అందజేశామని తెలిపారు. సమావేశంలో కేంద్ర బృందంలో ఎం.ఓ.ఎఫ్ కన్సల్టెంట్ కౌల్,ప్రదీప్‌కుమార్, సంయుక్త కలెక్టర్ ప్రకార్ జైన్,వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి పూజలో పాల్గొన్న పరిటాల సునీత

**కొల్లూరు, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులోని శ్రీ కాకతీయ కళ్యాణ మండపం వద్ద బుధవారం వినాయకుడి పూజ కార్యక్రమంల పాల్గొని ఆ వినాయకుని ఆశీర్వాదాలు తీసుకున్న తెలుగుదేశం పార్టీ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మాజీ మంత్రి, తెనాలి నియోజకవర్గ



టిడిపి ఇన్‌చార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన్ ప్రసాద్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల టడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ పై పోలీస్ అధికారులతో న్యాయమూర్తి సమావేశం

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** జాతీయ లోక్ అదాలత్‌ను ఈ నెల 14వతేదీ శనివారం నిర్వహించనున్నారు. ఈ అదాలత్‌కు సంబంధించి బుధవారం పోలీస్ అధికారులతో సత్తెనపల్లి సివిల్ జడ్జి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాసరావు సమీక్ష నిర్వహించారు. నాలుగు న్యాయస్థానాల పరిధిలో ఉన్న పోలీస్‌స్టేషన్ల ఎస్.హెచ్.ఓ.లతో రాజీ ఉండే కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ప్రజల్లో కక్ష్యలు పెరగకుండా తొలి దశలోనే అవి పరిష్కారం జరిగేలా చూడాలని సివిల్ జడ్జి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాసరావు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సివిల్ జడ్జి తౌషిద్ హుస్సేన్, 1వ అదనపు సివిల్ జడ్జి పి.ప్రియదర్శిని, పలు స్టేషన్ల ఎస్.హెచ్.ఓ.లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## ఐషా ల్యాబ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐషా ల్యాబ్‌ను బుధవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాల సమీపంలో ల్యాబ్ ఏర్పాటు సంతోషమన్నారు. పార్టీ నాయకుల కుటుంబసభ్యులు సయ్యద్ మౌలాలి నూతనంగా ఐషా డిజిటల్ ఎక్స్ రే – క్లినికల్ అండ్ బయో కెమికల్ లేబరేటరీని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వెంట నాయకులు ఎల్లినేడి రామస్వామి, దరువూరి నాగేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.50వేలు విరాళం

**మంగళగిరి,ప్రభాతవార్త,సెప్టెంబర్ 11 :** మంగళగిరి పరిధి పెదవడ్లపూడికి చెందిన డాక్టర్ నాగళ్ళ గోపాలరావు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జువాలజీ విభాగంలో ఆచార్యులుగా పనిచేస్తున్నారు కాగా బుడమేరు వరద విధ్వంసానికి గురైన బాధితులు తాను అండగా నిలవాలని నిర్ణయించుకొని ఎస్‌బిఐ బ్యాంకు ద్వారా రూ.50వేలు ఏపి సిఎం రిలీఫ్ ఫండ ఖాతాకు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవా కార్యక్రమంలో పాలుపంచుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు.



# గుంటూరు వార్త

## కుట్రదారుడితో జగన్ సమావేశం

# అంతర్యం ఏంటో?

**-నందిగం సురేష్‌తో జగన్మోహనరెడ్డి ములాఖత్ పై ఎమ్మెల్యే గల్లా మాధవి ఫైర్**

**-కుట్రదారుడికి,ఆర్థిక నేరస్థుడి బాసట అని ఎద్దేవ చేసిన గల్లా మాధవి**

**గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** బుధవారం 11వ తేదీ ఉదయం 11గంటలకు 11సీట్లకు పరిమితమైన వ్యక్తి ఈరోజు గుంటూరు జిల్లా జైల్లో కుట్రదారుడిగా ఉన్న నందిగం సురేష్‌తో ఆర్థిక నేరస్థుడైన జగన్‌రెడ్డి ములాఖత్ వెనుక అంతర్యం ఏమిటో ప్రజలకు చెప్పాలని ఎమ్మెల్యే గల్లా మాధవి వైసీపీ అధినేత జగన్‌రెడ్డిని ప్రశ్నించారు.బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కుట్ర,కక్ష కలిగిన వ్యక్తి నందిగం సురేష్ అని,అదే అవ లక్షణాలు కలిగిన జగన్‌రెడ్డి ఈరోజు గుంటూరు జిల్లా జైల్లో కలవటం వెనుక అతని మనస్తత్వం ఎలాంటిదో ప్రజలు అర్థం చేసుకోవాలని గల్లా మాధవి కోరారు.జగన్‌రెడ్డికి దేవుడి పట్ల భయం భక్తి ఉంటే ఈ ఐదేళ్లలో రాష్ట్రాన్ని ఏ పరిస్థితికి తీసుకొచ్చే వాడే కాదు.నందిగం సురేష్ అనే వ్యక్తి ఒక నేరస్తుడు అక్రమార్జనకు పాల్పడిన వ్యక్తి,అలాంటి వ్యక్తి ఈరోజు జైల్లో ఉంటే అటువంటి వ్యక్తికి జగన్ రెడ్డి క్లీన్ చిట్ ఇవ్వడం హాస్యస్పదం.గతంలో అమరావతిలో చంద్రబాబు నాయుడు మరియు బిజెపి నేతలు పర్యటనకు వెళితే వారి మీద హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి,అదే విధంగా ప్రకాశం బ్యారేజ్ లో బోట్లను వదిలి ప్రజలను జలసమాధి చేయాలని కుట్రపన్నిన నందిగం సురేష్ అని,టిడిపి జాతీయ కార్యాలయంపై దాడి చేసినప్పుడు నందిగం సురేష్ లేదు అంటున్నజగన్‌రెడ్డి అందులో కుట్ర కోణం ఉందనే పోలీసులు నిర్ధారించే అరెస్టు చేశారన్న విషయం కూడా తెలుసుకోవాలి.



## చంద్రబాబు అంటే అభివృద్ధి..జగన్ అంటే ఆరాచకం

### -ఎమ్మెల్యే మహ్మద్ నసీర్

**గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి, నాయకులకు, అధికారులకు,సామాన్యప్రజలకు కూడా వరద బాధితులను ఆదుకోవాలని ఉంటే, ఈ రాష్ట్రాన్ని నాశనం చేయాలని జగన్మోహనరెడ్డి చేస్తున్న కుట్రలను ప్రజలు గమనించాలని,జగన్‌రెడ్డిని రాజకీయాల నుండి, ఈ రాష్ట్రం నుండి ప్రజలు వెళ్లగొట్టాలని ఎమ్మెల్యే నసీర్ వ్యాఖ్యానించారు.బుధవారం స్థానిక డి.ఎస్.నగర్‌లోని కన్యకా పరమేశ్వరి ఎంక్లేవ్ వద్ద దాతలు వరద బాధితులకు అందజేసిన పలు రకాల వస్తువులను ఎమ్మెల్యే చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్,మిట్టపల్లి భీమేశ్వర వెంకట సత్యనారాయణ,స్థానిక కార్పొరేటర్ వేమవరపు జ్యోతి,ఆతుకూరి ఆంజనేయులు,టిఎల్‌వి ఆంజనేయులు,కొనకల్ల సత్యం,ఈరంటి వరప్రసాద్,మురళి,ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ గడచిన పది రోజుల్లో వరద భీభత్సానికి గురైన బాధితుల కోసం గుంటూరు నగరం నుండి పెద్ద ఎత్తున దాతలు స్వచ్ఛందంగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాన్నారు.వరద బాధితుల పరిస్థితులను బట్టి వారికి అవసరమైన వస్తువులను ఫ్యామిలీ (కిట్స్) తరపున సుమారుగా రూ.5లక్షల విలువచేసే వస్తువులను అందించడం సంతోషదాయకం అన్నారు.చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు రాజకీయ నాయకులు,ఉద్యోగస్తులు స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా వరద బాధితులను ఆదుకుంటుంటే,పులివెందుల శాసనసభ్యుడు ఎంతో దురదృష్టమైన ఆలోచనలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని చెడ్డ ఆలోచన చేయడం బాధాకరమన్నారు.వరద బాధితులను ఆదుకోవడానికి సహకరించిన ప్రతిఒక్కరికి అభినందనలు తెలిపారు.

## నిరాడంబరంగా విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవ వేడుక

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమం బుధవారం నిరాడంబరంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.గంగాధరరావు మాట్లాడుతూ 1976లో అప్పటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ చేతుల మీదుగా ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయం దినదినాభివృద్ధి చెందుతూ నేడు కొన్ని లక్షల మందికి



డిగ్రీలు,కొన్నివేలమందికి డాక్టరేట్ పట్టాలను అందించి రాష్ట్రస్థాయితోపాటు జాతీయంగాను తన ఉనికి చాటుకుందని పేర్కొన్నారు.వర్సిటీ అభివృద్ధిలో అధికారులు,అధ్యాపకులు,ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు వారి శక్తిమేర కృషిచేసి విశ్వవిద్యాలయ ఖ్యాతిని ఇనుమడింపచేస్తున్నందుకు అందర్నీ అభినందించారు.అనంతరం ఆచార్య నాగార్జున విగ్రహానికి పూలమాలలు వేశారు.కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్న షీలామణి,ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం,ఆచార్య స్వరూపారాణి,ఆచార్య కే.వీరయ్య,ఆచార్య ప్రమీలారాణి,ఆచార్య సిద్దయ్య,పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ఉద్యోగులు,ఇంజనీరింగ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

**కొల్లిపర,సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** పంటలు కోల్పోయిన రైతులు ఎవ్వరూ అధైర్యపడవద్దని..కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు.బుధవారం మండల పరిధిలోని అన్నవరం లంక వరద బాధితులకు వంట సామాగ్రి పంపిణీ చేసిన అనంతరం గుంటూరు,కృష్ణా,బాపట్ల జిల్లాల పరిధిలోని కొత్తూరు లంక,అన్నవరం లంక,కనిగిరి లంక,పెసర్లంక, పెద్దలంక గ్రామాలలో పర్యటించి వరదలకు దెబ్బతిన్న కంద,పసుపు,అరటి,మొక్కజొన్న పంటలను జెడ్పీ చైర్ పర్సన్ హెనీ క్రిస్టినా,మాజీమంత్రి ఆలపాటి రాజా,మాజీ ఎంపిపి కనపాల మధుసూధన ప్రసాద్‌తో కలసి ఆమె పరిశీలించారు.రైతులను ఏ ఏ పంటలు వేసారు..ఎన్ని ఎకరాలలో పంటలు వేసారని అడిగారు .లక్షలాది రూపాయలు అప్పులు తెచ్చి మరీ పెట్టుబడులు పెట్టామని ఈ వరదలకు సర్వం నష్టపోయామని ఆమె దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం శ్రమిస్తున్నారనా న్నరు.జగన్ ఉండి ఉంటే జలసమాధులు చూడాల్సి వచ్చేదని ఆయన చేసిన తప్పిదం వలనే ఇంతటి విపత్తు జరిగిందన్నారు.వరదలు కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు.వరద ప్రాంతాలలో ముఖ్యమంత్రి ప్రజలకు అన్ని విధాల తోడుగా ఉంటూ సహాయక చర్యలు చేపట్టారన్నారు. ముఖ్యమంత్రి చంద్రాబాబునాయుడుపనిచేయటమే కాకుండా అధికారులను సమన్వయ పరుస్తూ ప్రజలకు కావాల్సిన మంచి నీరు,ఆహారం,నిత్యావసర సరుకులకు పంపిణీ చేయటం జరిగిందన్నారు.ప్రభుత్వం వరదలలో నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటుందన్నారు.మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పంటలు వరదలకు పూర్తిగా తుడిచిపెట్టుకు పోవటంతో రైతులు కష్టాలు చూసిన తనకు కన్నీరు వస్తుందన్నారు. వరదలతో పంటలు కోల్పోయి కష్టాల్లో ఉన్న ప్రజలను చంద్రబాబునాయుడు అండగా ఉంటానని చెప్పటం చాలా గొప్ప విషయం అన్నారు.లంక గ్రామాల్లో ప్రజల కష్టసుఖాలు చూడటానికి నేరుగా వచ్చిన ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి,బొల్లు యోగానందచటర్జీ,పందిపాటి నల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



దెబ్బతిన్న పసుపును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత,మాజీమంత్రి ఆలపాటి

## వరద బాధితులకు రూ.5లక్షల చెక్కు అందజేత

**గుంటూరు విద్య, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్,గుంటూరు రూ.2,50,000 మరియు గుంటూరు ఆక్స్ ఫర్డ్ ,ఐఐటి మరియు మెడికల్ ఫౌండేషన్ స్కూల్ వారు రూ.5,00,000ల చెక్కులను జిల్లా కలెక్టర ఎస్.నాగలక్ష్మీ చాంబర్‌లో కలసి ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయినవారికి వరద బాధితుల సహాయార్థం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ మరియు స్కూళ్ళ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలోకి కాసరగడ్డ నాగార్జున

**వినుకొండ, సెప్టెంబర్11,ప్రభాతవార్త:** తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధిగా పని చేసిన ఈపూరు మండలం గుండెపల్లి గ్రామానికి కాసరగడ్డ నాగార్జున తెలుగుదేశం పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు వల్లే దేశానికి, రాష్ట్రానికి మేలు జరుగుతుందనే నమ్మకంతో పార్టీలో చేరినట్లు నాగార్జున తెలిపారు.



## వరద బాధితులకు బాసటగా ఏపి ఎస్ఆర్ఎం

**మంగళగిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** విజయవాడ వరద బాధితులకు ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ బాసటగా నిలిచింది.వరదల వల్ల తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న విజయవాడలోని పలు ప్రాంతాల బాధితులకు మూడు రోజుల పాటు ఆహారపొట్లాలు ,పండ్లు, బ్రెడ్లు, పాలు పంపిణీచేసింది. గడిచిన శుక్రవారం మొదలైన పంపిణీ కార్యక్రమం సోమవారం వరకు కొనసాగింది.వరద బాధితులను అన్ని రకాలుగా ఆదుకోవాలని ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయ ణన్ ఈ మేరకు ఏర్పాట్లు చేశారు.వర్సిటీ విసి ఆచార్య మనోజ్ కుమార్ అరోరా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా,యూనివర్సిటీ సీఎల్ఎం డైరెక్టర్ అనూప్ సింగ్,మేనేజరు చంద్రప్రభు, వేణుగోపాల్,శివకుమార్‌లు పంపిణీ బాధ్యతలను నిర్వర్తించారు. విజయవాడ పరిధిలోని గొల్లపూడి,సింగ్‌నగర్,వాంబేకాలని ప్రాంతాల్లో రూ.9లక్షల విలువ గల ఫుడ్ ప్యాకెట్లు,యాపిల్స్, బత్తాయిలు, అరటిపండ్లు, బ్రెడ్లు,బిస్కట్లు,వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.




## చిట్యాల (చాకలి)ఐలమ్మకు ఘన నివాళి : కేశన శంకరరావు

**మంగళగిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** భూమికోసం,భుక్తికోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం,సమ సమాజ స్థాపన కోసం జీవితాంతం పోరాడిన వీరవనతి చిట్యాల (చాకలి) ఐలమ్మ అంటూ,ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు కొనియాడుతూ ఆమెకు ఘన నివాళులర్పించారు.ఐలమ్మ 40వ వర్థంతి సందర్భంగా,స్థానిక రాష్ట్ర కార్యాలయంలో పలువురు బిసి నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కేసన మాట్లాడుతూ పేదలు బడుగుల పక్షాన ఆనాటి జాగిర్దార్ల అరాచకాలకు,భూస్వామ్య పెత్తందార్న వెట్టి చాకిరి వ్యతిరేకంగా,ప్రజల్లో సంఘ చైతన్యం నింపి,వీర తెలంగాణా విప్లవ సాయుధ పోరాటంలో పాల్గొని,లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచడంలో కీలక భాగస్వామి ఐలమ్మ అన్నారు.ముసునూరు దొరకు,మక్తేదారు కొండలరావుకు వ్యతిరేకంగా నిజాం పోలీసులతో పోరాడి,రైతుల పొలాల్లోని పంటను తామే అనుభవించేలా ముందుండి ఐలమ్మ పోరాడిందన్నారు.తెలంగాణా పేరు చరిత్ర పుటల్లో శిలాక్షరాలుగా మార్చిన వీర తెలంగాణా సాయుధ సమరానికి ఆమె పాలకుర్తి గ్రామంలోనే తొలి అడుగులు పడ్డాయన్నారు.ఐలమ్మ వర్థంతి కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్,రాష్ట్ర యువజన కార్యనిర్వాహక అధ్యక్షులు ఉప్పాల రాజ్‌కిరణ్,గుంటూరు నగర అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కర్,మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్ ఉడతా శ్రీనివాస్,కన్వీనర్ బొడ్డేటి రమేష్,ఉప్పాల గోపి,సతీష్,దానా గౌడ్ పవన్,మణి తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



## కన్నుల పండుగగా నిమజ్జనోత్సవాలు

**కొల్లిపర,సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** జై గణేషా.. జైజై గణేషా... గణపతి పప్పా మోరియా. .అంటూ భక్తులు గ్రామాల్లో మారు మ్రోగించారు. మండలం లోని వివిధ గ్రామాల్లో గత ఐదు రోజుల నుంచి ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.కుడుములు ,ఉండ్రాళ్ళు,పొంగళ్ళు,పానకం వంటివి గణేష్ మహరాజ్‌కు ప్రతిరోజూ నైవేద్యం పెట్టి,ప్రతి పూట ఒక దంపతులు పూజలలో పాల్గొంటూ అత్యంత ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు.కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda** **బ్యాంక్ ఆఫ్ బరోడా**
వడ్లపూడి బ్రాంచ్
'సి' బ్లాక్, ప్రాజెక్ట్ ఆఫీసు కాంప్లెక్స్, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, విశాఖపట్నం-530031.
ఫోన్: 0891-2518629, 2753859, ఇ-మెయిల్: vadvis@bankofbaroda.com

**(Appendix-IV) స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(1) ప్రకారం**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, వడ్లపూడి బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ బండ్ల పృథ్వీరాజ్, తండ్రి: బండ్ల కాంతారావు,** డి.నెం.3-121, 6-38-17/3, ఎల్.వి.నగర్, రోడ్డు నెం.7, డ్రైవర్స్ కాలనీ, పాతగాజువాక, విశాఖపట్నం-530026 మరియు **మరొక చిరునామా:** 7-6-1032, 1/4వ లైన్, వెంగళరావు నగర్, మార్స్ పబ్లిక్ స్కూల్ దగ్గర, గుంటూరు-522002 మరియు ఫ్లాట్ నెం. జిఎఫ్-1, గ్రౌండ్ ఫ్లోర్, పవన్ హైట్స్, కూర్మన్నపాలెం, గాజువాక, విశాఖపట్నం-530046 వారు తేది 09.06.2024 నాటికి చెల్లించవలిసిన బకాయి మొత్తం **రూ.40,97,701.90 (అక్షరాల నలభై లక్షల తొంభై ఏడు వేల ఏడు వందల ఒకటి రూపాయలు మరియు తొంభై పైసలు)** + తేది 10.06.2024 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తమును సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ **తేది.13.06.2024న డిమాండ్ నోటీసును జారీచేసినారు.**

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు చట్టం నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని **తేది.10.09.2024న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత,హామీదారు, తనఖాదారు & యావన్మంది ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత,హామీదారు, తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలసిన బాకీ మొత్తము తేది 09.06.2024 నాటికి చెల్లించవలిసిన బకాయి మొత్తం **రూ.40,97,701.90 (అక్షరాల నలభై లక్షల తొంభై ఏడు వేల ఏడు వందల ఒకటి రూపాయలు మరియు తొంభై పైసలు)** + తేది 10.06.2024 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారు'లు తమ సెక్యూర్డ్ ఆస్తి విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8) లోని నిబంధనలు గమనించవలెను.

**స్థిరాస్తి వివరములు:**

**షెడ్యూలు-ఎ:** విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం గాజువాక జాయింట్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు పరిధి, గాజువాక మండలం, కూర్మన్నపాలెం గ్రామం, సర్వే నెం. 36/p, పట్టానెం. 308, ప్లాట్ నెం.1 నందు మొత్తం 500 చ॥గ॥లో ఉత్తరం వైపునున్న 267 చ॥గ॥ లేదా 223.246 చ॥మీ॥లో నిర్మించిన స్టిల్ట్ (పార్కింగ్ కొరకు) + గ్రౌండ్ + మొదటి + రెండవ + మూడవ అంతస్తులు గల **'పవన్ హైట్స్' అనే పేరు గల గ్రూప్ హౌస్/అపార్ట్‌మెంట్. హద్దులు:** తూర్పు: రోడ్డు, దక్షిణం: సారిపల్లి గోవిందరావు ఆస్తి, పడమర: షేక్ గుల్షన్, భర్త; అన్సర్ ఆస్తి, ఉత్తరం: గోర్జా. **ఈ హద్దుల మధ్య కొలతలు:** తూర్పు: 50 అ॥ లేదా 15.24 మీ॥, దక్షిణం: 60 అ॥ లేదా 18.29 మీ॥, పడమర: 30 అ॥ లేదా 09.14 మీ॥, ఉత్తరం: 60 అ॥ లేదా 18.29 మీ॥.

**షెడ్యూలు-బి:** పైన తెలిపిన షెడ్యూలు-ఎ నందు మొత్తం విస్తీర్ణం 193.575 చ॥గ॥ లేదా 161.853 చ॥మీ॥లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు స్థలం 36.71 చ॥గ॥ లేదా 30.694 చ॥మీ॥ వాటాతో 'పవన్ హైట్స్' గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లింత్ ఏరియా 1144 చ॥అ॥ మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో కార్ పార్కింగ్ ఏరియా 80 చ॥అ॥ గల, అసంపూర్తిగా నిర్మించబడిన రెసిడెన్షియల్ యూనిట్ **ఫ్లాట్ నెం. GF-1. ఫ్లాట్ హద్దులు: తూర్పు:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఉమ్మడి వరండా మరియు మెట్లు, లిఫ్ట్, **ఉత్తరం:** ఖాళీ ప్రదేశం. **సేల్ డీడ్ నెం.3008/2023 తేది: 20-05-2023.**

**తేది : 10-09-2024**
**ప్రదేశం: విశాఖపట్నం**
**సం/- అధీకృత అధికారి**
**బ్యాంక్ ఆఫ్ బరోడా**

MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 7:49 AM Page 1



# వరద బాధితుల సహాయార్థం దాతలు ముందుకు రావాలి : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** వరద బాధితులను ఆదుకునేందుకు వెల్లువలా దాతలు స్పందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. బుధవారం డ్వాక్రా గ్రూపు సభ్యులతో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.లక్షా 20 వేల విలువ చేసే చెక్కులను డ్వాక్రా సభ్యులు అందజేయడం అభినందనీయమన్నారు. టూటౌన్ పొదుపు సంఘం నాయకులు పూనూరి కృష్ణకుమారి, షేక్.అఖిలాలు మెప్మా కార్యాలయం ఆదేశాల మేరకు సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. ఒకొ క్కొ పొదుపు సంఘం సభ్యులు రూ.10 ల చొప్పున డొనేట్ చేయడం జరిగిందన్నారు. ఆయా మొత్తాలను


స్వయం సహాయక గ్రూప్ సభ్యులతో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు

సంబంధిత ఎస్‌ఎల్‌ఎఫ్ ద్వారా మెప్మా వారికి పంపడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు త్వరలోనే ఈ చెక్కును అందజేస్తామన్నారు. అన్నివర్గాల ప్రజలు వరద బాధితులను పెద్ద మనస్సుతో ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే నరసరావుపేట నుండి పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమాలను విజయవాడ బాధితులకు అందించామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం రాత్రి పగలు తేడా లేకుండా ముమ్మర సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహాయక కార్యక్రమాల్లో తోడుగా నిలవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు.

# చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకి మాతృవియోగం

## - ప్రత్తిపాటి నారాయణమ్మ మృతిపట్ల టిడిపి నాయకులు సంతాపం

**చిలకలూరిపేట, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకి మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి ప్రత్తిపాటి నారాయణమ్మ(85) కార్డియాక్ అరెస్ట్‌తో బుధవారం ఉదయం 11.30గంటల సమయంలో కన్నుమూసారు. కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాదపడుతున్నారు. హైదరాబద్‌లో ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ తుదిశ్వాస విడిచారు. హైదరాబాద్‌లో ఆమె భౌతికకాయం వద్ద ఆమె కుమారుడు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, కోడలు ప్రత్తిపాటి వెంకటకుమారి, మనుమరాలు డాక ్టర్ ప్రత్తిపాటి స్వాతి, మనుమడు ప్రత్తిపాటి శరత్‌బాబు, వారి బందువులు, శ్రేయోభిలాషులు నివాళులు అర్పించారు. నారాయణమ్మ భౌతికకాయాన్ని చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి నివాసానికి బుధవారం రాత్రికి తీసుకురానునా ్నరు. గురువారం ఉదయం 10గంటల సమయంలో నారాయణమ్మ అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు వారి కుటుంబసభ్యులు తెలిపారు. నారాయణమ్మ మృతిపట్ల తెలుగుదేశం పార్టీకి చెందిన రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, మండలస్థాయి పార్టీ నాయకులు, మహిళా నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, మూడు మండలాలు, పట్టణ పార్టీ నాయకులు, నియోజకవర్గ పరిధిలోని పారిశ్రామికవేత్తలు, పట్టణ ప్రముఖులు సంతాపం వెలిబుచ్చారు. ఆమె ఆత్మకు శాంతికలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.


ఎమ్మెల్యే ప్రత్తిపాటి మాతృమూర్తి ప్రత్తిపాటి నారాయణమ్మ(85)

# పరిసరాల పరిశుభ్రత ద్వారానే దోమల నియంత్రణ : కమీషనర్ బి.శేషన్న

**తెనాలి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త) :** పరిసరాల పరిశుభ్రత తోనే దోమల నియంత్రణ సాధ్యమని ప్రజలు తమ నివాసాల వద్ద మురుగునీరు, వర్షపు నీరు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తద్వారా దోమల నియంత్రణకు వారి వంతుగా తోడ్పాటు అందించాలని మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న పేర్కొన్నారు. ఖాళీ ప్రదేశాల్లో నిల్వ ఉన్న వర్షపు నీటిలో బుధవారం మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో ఆయిల్ బాల్స్ వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగు డివిజన్లోని 12వ వార్డులో శంకురోడ్డు నందుగల నీరు నిల్వ ఉన్న ఖాళీ స్థలములో మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న ఆయిల్ బాల్స్ వదిలారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో భాగంగా పురపాలక సంఘ పరిధిలోని ఖాళీ ప్రదేశాల్లో ఇటీవల కురిసిన వర్షాల వల్ల నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి దోమల నియంత్రణ చర్యల్లో భాగంగా ఆయిల్ బాల్స్ వదలడం జరుగుతుందన్నారు. ప్రజలు కూడా తమ తమ నివసాల వద్ద వర్షపు నీరు నిలువ లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ద్వారా దోమల నియంత్రణకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.హెలెన్ నిర్మల, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఈ.శ్రీనివాసరావు, శానిటరీ కార్యదర్శి ఏ.సంధ్య, శాంతి, ప్రవీణ్‌సాగర్, చంద్రశేఖర్ తదితర శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై జగన్ కుట్ర : ఎమ్మెల్యే జీ.వీ



**వినుకొండ, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** ప్రకాశం బా ్యరేజీని కూల్చి లక్షల మంది ప్రజల ప్రాణాలు బలికొనేందుకు మాజీ సీఎం జగన్ కుట్రలు చేశారని, కుట్ర కేసులో అరెస్ట్ అయిన వైకాపా మాజీ ఎంపి నందిగం సురేష్ నోరు విప్పకూడదనే జగన్ ములాఖత్ ఆంతర్యమని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు దుయ్యబట్టారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీ కూల్చేసే కుట్ర వెనుక ఉన్న దుష్టచతుష్టయం ముమ్మాటికి మాజీ సీఎం జగన్, సజ్జల, తలశిల రఘురాం, నందిగం సురేష్ అని ఆరోపించారు. వరదలతో ప్రజలు అల్లాడుతుంటే మాజీ సీఎంగా జగన్ వ్యవహరించిన తీరు సిగ్గు చేటని తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు జగన్ చేస్తున్న నీచరాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

# నేడు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు

**చిలకలూరిపేట, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** పట్టణంలో విద్యుత్‌లైన్ల మరమ్మత్తుల కారణంగా టౌన్2 పరిధిలోని పండరీపురం, ఐటిసి కంపెని, బ్యాంక్ కాలనీ, నరసరావుపేట సెంటర్ ప్రాంతాలలో గురువారం ఉదయం 9గంటలనుంచి మద్యాహ్నం రెండు గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ బుధవారం తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసిదిగా వారు కోరారు.

# కోలాహలంగా గణేష్ ఉత్సవాలు

**వినుకొండ, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక చవితి మండపాల వద్ద కోలాహల వాతారణంతో గణేష్ ఉత్సవాలు ఘనంగా





జరుగుతున్నాయి. పట్టణంలోని 32వ వార్డు విష్ణుకుండినగర్, 6వ వార్డు కొత్తపేట నందు ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

# సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన సదస్సు

**నూజెండ్ల, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు, సిబ్బందికి సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. ఏవో సుగుణాబేగం మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ శాఖలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలన్న లక్ష్యంతో ఈ చట్టం చేయడం జరిగిందని చెప్పారు. రుసుం చెల్లించి దరఖాస్తు చేసిన 30 రోజుల్లోగా సమాచారం అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారుల ఎలీషా, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రాహుల్ అనుచిత వ్యాఖ్యలు అమానుషం

## - బిజెపి నాయకులు అనంతాచార్యులు

**తెనాలి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త) :** అమెరికా దేశంలోని డెల్లాస్ మహానగరంలో గల టెక్సాస్ యూనివర్శిటీలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ భారతదేశం పట్ల భారతీయ జనతా పార్టీ పట్ల ఆర్‌ఎస్‌ఎస్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం అమానుషమని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు టి.అనంతాచార్యులు ఆరోపించారు. బుదవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పట్ల ఆర్‌ఎస్‌ఎస్ పట్ల రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. మహిళలను గౌరవించడం భారతీయ జనతా పార్టీ ఆర్‌ఎస్‌ఎస్ సంస్కృతి అని ఆ విషయాన్ని వక్రీకరించి రాహుల్ గాంధీ మాట్లాడటం అనైతికమని దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పట్టణ బిజెపి అధ్యక్షులు అడపా సంపత్‌రాయుడు మాట్లాడుతూ రాహుల్ గాంధీ అనుసరించే విధానం గతంలో కూడా సిక్కులను విమర్శించి పాలయ్యారని గుర్తు చేశారు. ఇప్పుడు విదేశాల్లో మన భారతీయుల సంస్కృతిని ఉన్నతంగా చాటాల్సింది పోయి అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని దేశభక్తి గల ఆర్‌ఎస్‌ఎస్‌ను టార్గెట్‌గా చేసుకుని విమర్శలు చేయడం గర్వించే విషయం అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గడియాల నందకిషోర్ మాట్లాడుతూ మాతృభూమిని ఇక్కడ ఉన్న మహిళలను ఎంతో గౌరవంగా సమాధరించే భారతీయ జనతా పార్టీ పట్ల రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ కఠార వాసుదేవనాయుడు, తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : డాక్టర్ ఎండి హుస్సేన్

**పొన్నూరు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎండి హుస్సేన్ అన్నారు. మండల పరిధిలోని మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 14గ్రామాల్లో పాఠశాల విద్యార్థులతో ఆయా గ్రామాల్లో అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ వాతావరణం కాలుష్యం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలను పెంచి మహా వృక్షాలుగా ఎదిగేవిధంగా శ్రద్ధ పెట్టాలన్నారు. ఆకాశం బ్లూగా ఉండే విధంగా చూడాలన్నారు. ఆకాశం బ్లూగా ఉండాలంటే వాతావరణం కాలుష్యం కాకుండా చెట్లను నరకకుండా, ఎక్కువగా చెట్లను పెంచాలన్నారు. అధిక వర్షాల వల్ల నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందుతున్నాయని, దోమ కాటువల్ల విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంటి పరిసరాల్లో మురుగునీరు, వర్షపునీరు లేకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్లకార్డులు ధరించి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.పుష్ప, శ్రావణి, అనిత, జ్యోతి, ప్రత్యూష, శ్రీలత, దీక్షిత, తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలు వరదల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని, ప్రజానీకాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : సిపిఎం

అమరావతి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : అతి భారీ వర్షాలు వాటి వల్ల వచ్చిన వరదల వలన నష్టపోయిన రైతాంగాన్ని, ప్రజానీకాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ సభ్యురాలు గుంటూరు మల్లేశ్వరి అన్నారు. సిపిఎం అమరావతి రూరల్ శాఖ ప్రథమ మహాసభ కామ్రేడ్ తల్లం బ్రహ్మయ్య స్మారక భవన్లో సీనియర్ కామ్రేడ్ గుంటుపల్లి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలు వాటి వల్ల వచ్చిన కృష్ణానది వరదల వలన మండలంలోని రైతులు వందలాది ఎకరాల్లో పంటలు పూర్తిగా నష్టపోవడం జరిగిందని, ఇటువంటి రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ఏఏ పంటలకు ఎంత నష్టపరిహారం ఇస్తారో స్పష్టంగా ప్రకటన చేయాలని సాగుదారులైన కౌలు రైతులను పంట నష్ట పరిహారంలో నమోదు చేయాలని, అదే విధంగా మరలా పంటలు వేసుకోవడానికి ఉచితంగా విత్తనాలు, ఎరువులను ఇవ్వాలన్నారు. అతి భారీ వర్షాలు వరదల ప్రభావిత ప్రాంతాల్లో డ్వాక్రా మహిళలు ఇతర చేతివృత్తులు, పేదలు చెల్లించాల్సినటువంటి నెలవారి చెల్లింపులను వడ్డీ లేకుండా వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహాసభలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు జి.రవి బాబు సమస్యలతో బాధపడుతున్నటువంటి ప్రజలను, ప్రజా సంఘాల ద్వారా పని చేసే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ మహాసభలో అమరావతి రూరల్‌శాఖ కార్యదర్శిగా కామ్రేడ్ సయ్యద్ మోహిద్దీన్‌వలిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం ఆమరావతి టౌన్‌శాఖ కార్యదర్శి బి.సూరిబాబు, నండూరి వెంకటేశ్వరరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా కమిటీ సభ్యురాలు మల్లేశ్వరి

# అనాథశవానికి అంతిమ సంస్కారానికి మేమున్నాం

## - శ్రీ శివలింగేశ్వర భక్త బృంద సేవా సమితి

**తెనాలి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త) :** అనాథ శవ దహన సంస్కారానికి తమ వంతుగా ఎప్పుడూ ముందుంటామని శ్రీ శివలింగేశ్వర భక్త బృంద సేవా సమితి తెనాలి శాఖ అధ్యక్షులు కుర్రా శ్రీను అన్నారు. స్థానిక బోస్ రోడ్డులోని సాయిబాబా గుడి ప్రాంగణంలో గత 30సంవత్సరాలుగా బిక్షాటనతో జీవిస్తున్న వృద్ధుడు మృతి చెందిన క్రమంలో కమిటీ వారి కోరిక మేరకు శ్రీ శివలింగేశ్వర భక్త బృందం సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం అనాథ వృద్ధుని పార్థివ దేహానికి అంతిమ సంస్కార సేవలను నిర్వహించారు. ఈ సందర్భంగా కుర్రా శ్రీను మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా అన్నార్తులకు అన్నదాన సేవలు అనాథలైన వృద్ధులు పార్థివ దేహాలకు అంతిమ సంస్కార సేవలు ఓ కార్యచరణగా కొనసాగిస్తున్నామని కేవలం సేవగానే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వీటికోసం ఎవరి వద్ద ఎటువంటి నగదు తీసుకునే ప్రసక్తి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాప్రస్థానం సేవా సమితి కార్యదర్శి జెట్ట శివరామకృష్ణ, మల్లెల వాసు, యం.బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.



# రూ.57వేలు పలికిన ఘననాధుని లడ్డు

**పొన్నూరు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని తెలగపాలెం రామమందిరం వద్ద ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారి లడ్డుకు వేలం పాట నిర్వహించారు. గత ఐదు రోజులుగా వివిధ రకాల పూజలు అందుకున్న గణపతి నిమజ్జనానికి తరలి వెళ్ళే వేల స్వామివారికి సమర్పించిన లడ్డుకు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాట అత్యంత ఉత్కంఠగా సాగింది. పాటలో మాజీకౌన్సిలర్ యరసాని శ్రీరామమూర్తి రూ.57వేలకు పాడుకున్నారు. నిర్వాహకులు లడ్డును యరసాని శ్రీరామమూర్తికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యన్నం నాయుడు, అమిరినేని సాంబిశివరావు తదితరులున్నారు.



# వరద బాధితులకు ఆహార ప్యాకెట్లు పంపిణీ

**పెదకూరపాడు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** విజయవాడ సిటిలోని పలు ప్రాంతాల్లో వరదకు గురైన వరద బాధితులకు పల్నాడు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఫౌండర్, ప్రెసిడెంట్ బిషప్ జయప్రకాష్ నేతృత్వంలో రామలింగేశ్వరనగర్, సింగ్‌నగర్, పాయకాపురం, పైపుల రోడ్డు ప్రాంతాలలో వరద బాధితులకు అల్పాహారం, భోజనం, మంచినీరు, గుడ్లు, పాలు, పెరుగు తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ జనరల్ సెక్రటరీ, పాస్టర్ ప్రకాష్, పాస్టర్ విజయ్‌కుమార్, అమరావతి పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు పాస్టర్ ప్రభుదాసు, పాస్టర్ పీటర్‌పాల్, పాస్టర్ జోర్నేస్, పాస్టర్ బాబురావు, పాస్టర్ ఎలీషా, పాస్టర్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



# నిత్యావసర సరుకుల కిట్ల పంపిణీ

**తెనాలి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త) :** రోటరీ డస్టిక్ 3150 ద్వారా జరుగుతున్న ఆపద్బంధు కార్యక్రమంలో భాగంగా రేపల్లె మండలం పల్లెపాలెం, బొబ్బలంక గ్రామాలలో 1100ఖరీదు చేసే 400నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్టిక్ ఫాస్ట్ గవర్నర్ తాళ్ళ రాజశేఖర్‌రెడ్డి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ కె.విష్ణు, రేపలె ్ల రూరల్ క్లబ్, పిడుగురాళ్ళ క్లబ్, చీరాల క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్, పొన్నూరు క్లబ్, పర్చూర్ క్లబ్, అధ్యక్ష, కార్యదర్శులు సభ్యులు, డిస్టక్ గవర్నర్ శివరంజని, స్వప్న, ఎంఎం సుక్షేణ తెనాలి క్లబ్ నుండి కన్నెగంటి మురళీకృష్ణ, ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన మానవతా దృక్పదంతో ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలియజేశారు. ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించేందుకు క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఎప్పుడు ముందుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# మాజీ ఎంపి నందిగం ప్రజా సేవ చేశారా..?

## -కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జక్కా రవీంధ్రనాథ్

**పొన్నూరు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ మాజీ ఎంపి నందిగం సురేష్ ప్రజా సేవ చేశారా.? అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా రవీంధ్రనాథ్ ప్రశ్నించారు. నందిగం సురేష్ ఏం ప్రజా సేవ చేశాడని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పరామర్శించారని ప్రశ్నించారు. నందిగం ఏం ప్రజా సేవ చేశాడో జగన్మోహ్మనరెడ్డి ప్రజలకు చెప్పాలన్నారు. టిడిపి కార్యాలయంపై దాడి కేసులో రిమాండ్‌లో వున్న నందిగంతో ములాఖత్ కావడం అత్యంత జుగుస్పాకరమన్నారు. నానాటికి తీసికట్టుగా జగన్ వ్యవహార శైలి ఉంటుందన్నారు. రాజకీయాలలో హింసకు తావులేదని, అటువంటి హింసను ప్రోత్సహించేలా జగన్ చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయాలలో సరికాదన్నారు. కేవలం ప్రాంతీయ పార్టీలు ఉండడం వల్లే ప్రతీకార రాజకీయాలు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రతీకార రాజకీయాలు రాష్ట్రాభివృద్ధికి విఘాతం కలిగిస్తున్నాయన్నారు. తమ ఉనికిని కాపాడుకోవడం కోసం ప్రాంతీయ పార్టీలు అనుసరిస్తున్న విధానాలతో గత పదేళ్ళుగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందన్నారు. ఇది ఇలానే సాగితే రాబోయే రోజుల్లో దేశంలో వెనుకబడిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందన్నారు. అందుకే రాజకీయాలలో వ్యక్తిగతాలకు స్వస్తిపలికి రాష్ట్రాభివృద్ధికి ప్రాంతీయ పార్టీలు పాటుపడాలని హితవు పలికారు.



# వరద బాధితుల సేవలో రోటరీ క్లబ్

**పొన్నూరు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** అవసరార్దులను ఆదుకోవడమే ప్రధాన ధ్యేయంగా రోటరీక్లబ్ ముందుకు సాగుతుందని రోటరీక్లబ్ కార్యదర్శి నన్నపనేని బాలకృష్ణ అన్నారు. పొన్నూరు రోటరీక్లబ్ వరదల్లో సర్వం కోల్పోయిన బాధితులకు నిత్యావసరాలను అందజేశారు. రేపల్లె నుండి పెనుమూడి వారధి వద్ద పల్లెపాలెం, బొబ్బర్లంక గ్రామాల్లో వరదల్లో మునిగిపోయినవారికి రూ.వెయ్యి విలువ గల సరుకులు, దుప్పట్లు, టవళ్ళును పంపిణీ చేశారు. సుమారు రూ.5లక్షలు విలువ గల కిట్లను 400మంది కుటుంబాలకు అందజేశారు. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి ఆ ప్రాంత ప్రజలను ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ మాజీ అధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాసరావు, తోట భానుప్రసాద్, రేపల్లె, చీరాల, బాపట్ల, పిడుగురాళ్ళ, తెనాలి, గుంటూరు రోటరీక్లబ్‌ల నిర్వాహకులు పాల్గొన్నారు.



# వ్యాధుల నుంచి రక్షణపై విజ్ఞాన్ విద్యార్థుల అవగాహన

పొన్నూరు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీకి చెందిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు విజయవాడ వరద ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలకు అధిక వర్షం, వరదల వచ్చే కాలానుగుణ



వ్యాధుల నుంచి రక్షణ ఎలా పొందాలో అవగాహన కల్పించారని వర్సిటీ వైస్ చాన్సలర్, కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీసి నాగభూషణ్ మాట్లాడుతూ యూనివర్సిటీకి చెందిన 280మంది ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు మూడు గ్రూపులుగా విడిపోయి విజయవాడ నగరంలోని తోటవారి వీధి, నందమూరినగర్, ఇందిరాకాలనీ, తదితర చోట్ల ప్రజలకు వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించినట్లు తెలిపారు. ఇంట్లో, పరిసరాల్లో దోమలు, ఈగలు లేకుండా చూసుకోవాలన్నారు. వరద సమయం కాబట్టి ఇంట్లో ఉన్న విద్యుత్ పరకరణములు జాగ్రత్తగా వినియోగించాలన్నారు. ఇంటి లోపల, బయట, రోళ్ళు వంటి సామాగ్రిలో నీరు నిలువ లేకుండా చూడాలన్నారు. కాచి చల్లార్చిన పరిశుభ్రమైన నీటిని తాగాలన్నారు. ఆహార పదార్థాలపై మూతలు ఉంచాలని, కూరగాయలు, పండ్లను మంచినీటితో కడిగిన తర్వాత మాత్రమే తీసుకోవాలన్నారు. వరద సమయంలో నీటితోపాటు పాములు, తేళ్ళు మొదలైన విష జంతువులు ఇంటి పరిసరాల్లో చేరి ఉంటాయన్నారు. వరద సేవా కార్యక్రమాల్లో పాల్గొన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రిజిస్ట్రార్ ఎమ్మెస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అభినందించారు.

# జనసేన ఆధ్వర్యంలో వరద బాధితుకలు బట్టలు, సరకులు తరలింపు

**నరసరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయం నుండి పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు మేడిశెట్టి రామారావు ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో అవనిగడ్డకు నిత్యావసరాలను తరలించారు. అవనిగడ్డకు సుమారు రూ.2 లక్షల విలువ చేసే బట్టలు, సరుకులు, మెడిసిన్ పంపినట్లు జిలానీ తెలియజేశారు. బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్.అద్రూఫ్, పట్టణ అధ్యక్షులు జి.వి.ఎస్.ప్రసాద్, జనసేన నాయకులు పాల్గొన్నారు.



# నిమజ్జనానికి తరలివెళ్ళిన గణనాథుడు

**పొన్నూరు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో గత ఐదు రోజులుగా విశేష పూజలందుకున్న గణనాథుడు బుధవారం నిమజ్జనానికి తరలివెళ్ళారు. ఈ సందర్భంగా వినాయకున్ని ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ పైకి వేంచేపు చేసి మహిళలు, యువత పెద్ద ఎత్తున గ్రామోత్సవం నిర్వహించారు. గణపతి బప్పా బోరియా...జై బోలో గణేష్ మహరాజ్‌కీ జై.... జై జై గణేషా అనే నినాదాలతో ఉత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణా సంచా కాలుస్తూ నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి : అనగాని శివప్రసాద్

**నిజాంపట్నం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం నిజాంపట్నంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వినాయక చవితి పందిళ్ళలో స్వామివారిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ కనకదుర్గమ్మ తల్లి, గణనాధుని దయవల్ల మనమంతా వరద ముప్పుకు గురికాకుండా బయటపడ్డామన్నారు. కార్యకర్తలకు, ప్రజలకు తెదెపా ప్రభుత్వం ఎల్లవేళలా అండగాఉంటుందన్నారు. ఆయన వెంట టిడిపి నాయకుడు కేసన రామకృష్ణ, బొమ్మిడిరామకృష్ణ తదితరులు ఉన్నారు.



# అమ్ముకేర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**రేపల్లె(నిజాంపట్నం), సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కృష్ణానది పరివాహక ప్రాంతంలో అనేక మంది నష్టపోయారని, నష్టపోయినవారిని ఆదుకోవటం కనీస ధర్మమని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం రేపల్లె మండలం పెనుమూడి పల్లెపాలెంలోని వరద బాధితులకు అమ్ముకేర్ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ప్రజా సంఘాల నిర్వహణలో దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల వల్ల తీర



వరద బాధితులకు దుప్పట్లు పంపిణా చేస్తున్న మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్

ప్రాంత ప్రజలు సర్వం కోల్పోయారని ఆయన తెలిపారు. అమ్ముకేర్ ఛారిటబుల్ ట్రస్ట్ 150 మందికి దుప్పట్లు పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు పంతాని మురళీధరరావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు , సిఐటియు జిల్లా అధ్యక్షుడు మణిలాల్, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల ప్ర్స్ యూనియన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు కె ఝాన్సీ, ఆదిలక్ష్మీ, వెంకటలక్ష్మీ, డివైఎఫ్ఐ నాయకులు లక్ష్మణరావు, గోపి, ముఠావర్కర్స్ యూనియన్ నాయకులు రామారావు, భవననిర్మాణ కార్మిక సంఘ నాయకులు జె ధర్మరాజు, అమ్ముకేర్ ట్రస్ట్ ప్రతినిధి భార్గవి, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించాలి


**రేపల్లె(నిజాంపట్నం), సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కు విరుద్ధంగా ఉన్న జిల్లా ప్రాతిపదికన వర్గీకరణ అమలు చేస్తామన్న ఎపి ప్రభుత్వం నిర్ణయాని ్న వ్యతిరేకిస్తూ ఎస్‌సి, ఎస్‌టి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రేపల్లెన్యాయవాదుల విభాగం ఆధ్వర్యంలో బుధవారం తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం ఆర్‌డిఓ కార్యాలయంలో




వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దోవా రమేష్ రాంజీ, కర్రా ప్రతాప్, నాలాది పోతురాజు, పెరికల జీవన్‌కుమార్, గుమ్మడి కుమార్‌బాబు, కొనకాల ప్రసాద్, ఎడ్ల గోపి రాజు, ఎం చిన్ననాంచారయ్య, కర్రా బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డికి సత్కారం

నరసరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. గురువారం డాక్టర్ గోపిరెడ్డి జన్మదినం సందర్భంగా మండల పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. వైకాపా నాయకులు, ముంపుతో రాష్ట్ర ప్రజలు అనేక ప్రాంతాలలో ఇబ్బందులు పడుతున్నారని, జన్మదిన వేడుకలను నిర్వహించవద్దని నిర్ణయించుకున్నామని తెలియ జేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు గురువారం హాస్పటల్ వద్దకు, పార్టీ కార్యాలయం వద్దకు దయచేసి ఎవరూ రావద్దన్నారు. ఒక వైపు వరదలతో రాష్ట్ర ప్రజలు బాధ పడుతున్నారని, మరో వైపు వైకాపా కార్యకర్తలు ఆర్థికంగా తీవ్రమైన



ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు, జెడ్పీటీసీ చిట్టిబాబు, యన్నం రాధాకృష్ణారెడ్డి, మూలే రవీంద్రారెడ్డి, పేరయ్య, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ప్రస్తుతం వరద సమస్యల్లో ఉన్నారన్నారు. ఇటువంటి పరిస్థితులలో వేడుకలు చేసుకోవడం సమంజసం కాదన్నారు. త్వరలోనే విజయవాడకు వెళ్లి వరద బాధితులకు అవసరమైన బట్టలు, నిత్యావసర సరుకులు అందజేసే కార్యక్రమం ఉంటుందని, అందరూ కలిసి రావాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఏఎంరెడ్డి కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్


**నరసరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాల అధ్యాపకురాలు కె.నర్సుకుమారి డాక్టరేట్ సాధించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి కెమిస్ట్రీ విభాగంలో ఆమె పిహెచ్‌డిని సాధించారు. బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి – శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. రసాయనశాస్త్రం పట్ల ఉన్న మక్కువతో అనేక ఔషధాలపై ఆమె రీసెర్చ్ చేయడం జరిగిందన్నారు. ప్రముఖ విశ్వవిద్యాలయాలలో ఒకటైన ఏఎన్‌యూ నుండి పిహెచ్‌డి సాధించడం ఎంతో మందికి ఆదర్శ మన్నారు. తమ కళాశాలలో అధ్యాపకులు డాక్టరేట్‌లు సాధించేందుకు



అవసరమైన ప్రోత్సాహం యాజమాన్యం ఖచ్చితంగా అందజేస్తుందని కార్యదర్శి అట్లూరి శాంతి – శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ భార్గవభూషణ్‌రావు, అధ్యాపకులు పాల్గొని డాక్టరేట్ సాధించిన నర్సుకుమారిని అభినందించారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును తిరిగి పరిశీలించాలి

**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్ పై సుప్రీం కోర్టు తీర్పును తిరిగి పరిశీలించాలని మాలమహానాడు నాయకులు గోదా జాన్‌పాల్ కోరారు. బుధవారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు జాన్‌పాల్ మాట్లాడుతూ ఢిల్లీలో ధర్నాకు మద్దతుగా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించామన్నారు. బిజెపి అప్రజాస్వామిక విధానాలను



అవలంభిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుకు కొన్ని పార్టీలు మద్దతు పలుకుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గోదా బాల, జయరావు, బసవయ్య, రాజు, సుధాకర్, జాన్‌బాబు, మహేష్, సుబ్బారావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా సిఎం సహాయ నిధి

**పిట్టలవానిపాలెం, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. పిట్టలవానిపాలెం మండలం మంతెనవారిపాలెంకు చెందిన మంతెన లక్ష్మీప్రసన్న హైదరాబాదులోని సింధు హస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రురాలుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎల్‌ఓసిను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు బాదితులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన



బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకు బాధితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవిపై అవగాహన ర్యాలీ

**పిట్టలవానిపాలెం, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ మరియు గ్రామసిరి ఆధ్వర్యంలో మీకు తెలుసా కార్యక్రమంను బుధవారం నాడు ఆశా కార్యకర్తలతో డిఎస్‌ఆర్‌సి కౌన్సిలర్ బాజీ తునిషా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు,




హెచ్ఐవి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ఆఫీస్ సిబ్బంది, ఓఆర్‌డబ్ల్యు లక్ష్మీ, పిఈలు స్వరూప, రాజీ మరియు గ్రామసిరి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వినాయకుని నిమజ్జనం

**కర్లపాలెం, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** విఘ్నాలను తొలగించే వాడు విగ్నేశ్వరుడు అని బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు నక్కల వెంకట స్వామి అన్నారు. కర్లపాలెం మండలం నర్రావారిపాలెం గ్రామంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుని కి పంచామృత స్నపన, సహస్రనామ పూజ, నీరాజనం, మంత్రపుష్పము పూజలను నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వరుని నిమజ్జన కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని అన్ని వీధులలో ఊరేగింపు నిర్వహించారు. మధ్య గ్రామంలోని యువకులు మహిళలు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని భక్తిశ్రద్దలతో పూజా కార్యక్రమాలు జరిపించారు.



# వరద ప్రభావిత ప్రాంతాల్లో కర్లపాలెం వాసుల సహాయం

**కర్లపాలెం, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** విజయవాడలోని సింగినగర్ వరద ప్రభావిత ప్రాంతంలో కర్లపాలెం మండలం కర్లపాలెం పంచాయతికీ చెందిన టిడిపి మైనార్టీ నాయకులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాషా సహకారంతో 500మందికి ఆహారం, మంచి నీటిని అందించేందుకు తరలివెళ్లారు. సందర్భంగా మాజీ జడ్పిటిసి గుంపుల కన్నయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు




నాయుడు సూచనలు మేరకు బాపట్ల శాసన సభ్యులు నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు ఆహారంను మంచినీళ్ల అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష, వార్డు మెంబర్ జానీ, షేక్ ఇబ్రహీం, షేక్ రహంతుల్లా, షేక్ జిలానీ, షేక్ అబ్దుల్ కలాం, షేక్ సుభానీ, షేక్ కరిమా, కరిముల్లా, తాడికొండ వెంకటేశ్వర్లు, షేక్ అహ్మదా, కలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక వేధింపులపై సమగ్ర విచారణ

## -విద్యార్థులు, ఉపాధ్యాయులను విచారించిన డిప్యూటీ డీఈఓ

## -నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్న విద్యాశాఖాధికారులు

**కారంపూడి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** విద్యార్థులను లైంగిక వేధింపులపై సమగ్ర విచారణ జరిగింది. బుధవారం మండలంలోని పెద్దకొదమగుండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఉపాధ్యాయుడిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలపడంతో వారి తల్లిదండ్రుల శాంతించారు. ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మాచవరం మండలం పిల్లుట్ల



హైస్కూల్లో డిప్యూటీ డీఈఓ వి.యేసుబాబు సమగ్ర విచారణ చేశారు. జులై 2వ తేదీన పెద్దకొదమగుండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో సాంఘీక శాస్త్ర బోధిస్తున్న ఉపాధ్యాయుడు తోకల వెంకటేశ్వర్లు ఆరో తరగతి చదువుతున్న విద్యార్థులను తరగతి గదిలోకి పిలిపించుకొని విరామ సమయంలో వారిపట్ల లైంగిక వేధింపులు చేస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటంతో విద్యార్థులు వారి తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లుకు దేహశుద్ధి చేశారు. వెంటనే పాఠశాల నుండి పంపించి, గ్రామంలోని పాఠశాలలో డెప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నాడు. విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టాలని డిప్యూటీ డీఈఓ యేసుబాబును విచారణ అధికారిగా నియమించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దకొదమగుండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను విచారించారు. ఉపాధ్యాయుల అభిప్రాయాలను సేకరించి నివేదికను విద్యాశాఖ ఉన్నతాధికారులకు అందించనున్నట్లు డిప్యూటీ డీఈఓ యేసుబాబు విలేకరులకు తెలిపారు. విచారణలో ఎంఈఓ రవికుమార్, హెచ్‌ఎం సాంబశివరావు ఉన్నారు.

# రూ.65 వేలు పలికిన విఘ్నేశ్వరుని లడ్డు

**కారంపూడి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** కారంపూడిలోని గాంధీ బొమ్మ సెంటర్లో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 47వ గణేశుని ఉత్సవాల్లో నిర్వహించిన గణేశుని లడ్డు పాటను రూ.65 వేలకు వేలంపాట ద్వారా కోట బుచ్చేశ్వరరావు దక్కించుకున్నారు. బుధవారం శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం నుంచి మేళతాళాలతో ఊరేగింపుగా గణేశుని లడ్డును ఆర్యవైశ్య సంఘం నేతలు బుచ్చేశ్వరరావుకు అందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నేతలు భవిరిశెట్టి రామారావు, ఎస్పీఆర్ కృష్ణ, చీతిరాల వెంకట కోటేశ్వరరావు, జక్కా అంజి, కజ్జం ఆంజనేయులు, వెచ్చా వరలక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు పారదర్శకత, జవాబుదారీతనంతో ఉండాలి : డీడీఏ శివకుమారి

**గురజాల, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** ప్రభుత్వ అధికారులు పారదర్శకత, జవాబుదారీతనంతో ఉండాలని, ఇందుకోసం 2005లో సమాచార హక్కు చట్టం తీసుకురావడం జరిగిందని డీడీఏ శివకుమారి అన్నారు. పట్టణం లోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ అధికారుల ఆధీనంలో ఉన్న సమాచారాన్ని పౌరులకు అందుబాటులో ఉంచేందుకు సమాచార హక్కు చట్టం ఉపయోగపడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తెలుసుకునేందుకు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో వివరించారు. అనంతరం ఏవో సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వనరుల కేంద్రం ఏవో ప్రవీణ్, ఏడీఏ జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు

**మాచర్ల, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బుధవారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఆవరణలో చిన్నారుల గ్రాండ్ పేరెంట్స్ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హనుమంతురావు మాట్లాడుతూ ఇప్పటి సమాజంలో చాలా మంది గ్రాండ్ పేరెంట్స్ ఎక్కువ శాతం వృద్ధాశ్రమంలో ఉండడం చాలా దురదృష్టకరమన్నారు.




ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను తమ వద్దనే ఉంచుకోవడం వలన మంచి, చెడుల విషయాలు పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాల గురించి ఎన్నో మంచి విషయాలు చెప్పడం వలన చిన్నారులు సరైన పెంపకంలో పెరగడం జరుగుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషించదగిన విషయమని గ్రాండ్ పేరెంట్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు, గ్రాండ్ పేరెంట్స్ పాల్గొన్నారు.

# జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణ

**మాచర్ల, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యాన వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్రం సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సాంకేతిక సామర్థ్యాలు పెంపొందించేందుకు ఈ కార్యక్రమం జరిపారు. సమావేశానికి హాజరైన డీడీఏ శివకుమారి వరి, కంది పంటలలో పాటించాల్సిన మేలైన వ్యవసాయ పద్ధతులు, సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ సమావేశంలో



వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త వి సైదానాయక్, జిల్లా వనరుల కేంద్రం ఏవో పి ప్రవీణ్‌కుమార్, ఏడీఏ జగదీశ్వరరెడ్డి, ఏవోలు లక్ష్మారెడ్డి, పుల్లారెడ్డి, అమీర్‌రెడ్డి, బ్రహ్మారెడ్డి, సంధ్యారాణి, ఉద్యానవన శాఖాధికారి ఎన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్‌లో రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు


**నరసరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్త గ్రూప్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో బిటెక్, డిప్లమో విద్యార్థులు 350 మందికి పైగా రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నారు. కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి, కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్‌లు రక్త గ్రూప్ పరీక్షలను పర్యవేక్షించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు, బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి శివశంకర్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రక్తదానం చేయడానికి గ్రూప్ నిర్ధారణను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అత్యవసర సమయాలలో రక్తదానం ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థులలో సేవా భావం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంపై కుట్రలు : నాగోతు శౌరయ్య

**నకరికల్లు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** ప్రజా ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీ ప్రతి రోజూ కుట్రలు చేయడం సిగ్గుచేటని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. ప్రజల కోసం రాత్రి, పగలు తేడా లేకుండా శ్రమిస్తున్న ముఖ్యమంత్రిపై, ఆయన ప్రభుత్వంపై వైకాపా నాయకులు, వారి మీడియా ఏదో ఒక రూపంలో అసత్య ప్రచారాలను చేయడం వారికి అలవాటుగా మారిందన్నారు. వరదలు వచ్చి ఒక వైపు ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మరో వైపు వారికి అందుతున్న సహాయంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలకు వచ్చిన కష్టానికి అండగా నిలవాల్సిన సమయంలో ఇటువంటి కుయుక్తులు పన్నడం దారుణంగా ఉందన్నారు. ఏకంగా దశాబ్దాల చరిత్ర కలిగిన ప్రకాశం బ్యారేజీని సైతం పడగొట్టేందుకు వైకాపా నాయకులు కుట్రలు చేయడం అత్యంత హేయమైన చర్య అన్నారు. అదే విధంగా గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాలపై, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇంటిపై వైకాపా గూండాలు దాడి చేసి ఇప్పుడు తప్పించుకుతిరుగుతున్నారన్నారు. వరదలు రావడం దురదృష్టకరమని, ఇటువంటి జాతీయ విపత్తుల సమయంలోనూ బాధితులకు అండగా నిలవడం, ముఖ్యమంత్రి స్థానంలో చంద్రబాబునాయుడు ఉండటం ప్రజల అదృష్టమన్నారు. విజయవాడ వరదతో పాటు గతంలోనూ ఎన్నో విపత్కర పరిస్థితులలో ప్రజలను కంటికి రెప్పలా సిఎం చంద్రబాబునాయుడు కాపాడారన్నారు. వరద నష్టాలను పూడ్చడంతో పాటు రాష్ట్రానికి అవసరమైన రాజధానితో పాటు యువతకు అవసరమైన ప్రపంచస్థాయిలో ఉన్న విశ్వవిద్యాలయాలను సిఎం చంద్రబాబు తీసుకువస్తున్నారని ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య తెలియజేశారు.

# ఎన్.కె.యూత్ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే నరేంద్రకుమార్

**పెదకాకాని, సెప్టెంబర్.11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నంబూరు యానాదికాలనీలో బుధవారం వరదల వలన నష్టపోయిన యానాదులకు ఎన్.కె.యూత్ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ హజరైనారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ పేదవారికి సేవలు అందించటం అభినందనీయంఅని. వచ్చిన విపత్తును ఎదుర్కోవడానికి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వలివేటి మురళికృష్ణ, నంబూరు కోటేశ్వరరావు, వెంకటరమణ, కొండరావు, ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎఆర్ఎమ్' ప్రి రిలీజ్ ఈవెంట్

స్టార్ హీరో టోవినోథామస్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా పాంటసీ ప్రాజెక్ట్ 'ఎఆర్ఎమ్'తో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధంగా వున్నారు. టోవినో



థామస్ 50 మైల్ స్టోన్ మూవీగా వస్తున్న ఈ చిత్రంలో కృతిశెట్టి, ఐశ్వర్య రాజేష్, సురభిలక్ష్మి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. డెబ్యుటెంట్ జితిన్‌లాల్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డాక్టర్ జకారియా థామస్‌తో కలిసి మ్యాజిక్ ఫ్రేమ్స్, యుజిఎమ్ మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై లిస్టిన్ స్టీఫెన్ నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషన్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని తెలుగులో మైత్రీమూవీ మేకర్స్ డిస్ట్రిబ్యూటర్స్ గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఎఆర్ఎమ్ సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా 'ఎఆర్ఎమ్' ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రి రిలీజ్ ఈవెంట్‌లో హీరో టోవినో థామస్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం మైత్రీ మూవీ మేకర్స్ అంటే ఒక బ్రాండ్. వారు మా సినిమాని రిలీజ్ చేయడం హానర్‌గా భావిస్తున్నాం. దర్శకుడు ఈ కథ చెప్పినప్పుడు మూడు క్యారెక్టర్స్ ప్లే చేయమని అడిగినప్పుడు.. మూడు క్యారెక్టర్స్ చేయగలనా? అనిఆలోచించాను. మరో ఇద్దరు యాక్టర్స్‌ని తీసుకోవచ్చు కదా అని అడిగారు. మూడు పాత్రలని నేను ఎందుకు చేయాలో వారు చెప్పిన తర్వాత కన్విన్స్ అయ్యాను. అక్కడి నుంచి ఈ సినిమా ఒక డ్రీంలా జరిగింది. మరో మూడు రోజుల్లో ఆ డ్రీం నిజం కాబోతుందని ఈ సినిమా నమ్మకంగా వున్నామని అన్నారు. హీరోయిన్ కృతిశెట్టి మాట్లాడుతూ, ఇప్పటి వరకు ముంబై, చెన్నై, కర్ణాటక కేరళలో ప్రమోట్ చేశాం. ఇప్పుడు హైదరాబాద్‌లో ప్రమోట్ చేయడం మళ్లీ ఇంటికి వచ్చినట్లుగా వుంది. ఇది మంచి సినిమా. ఒక మంచి సినిమాని తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ సపోర్ట్ చేస్తారని నమ్మకం ఉంది. చాలా అద్భుతమైన కథ ఇదిజితిన్ ఈ సినిమా కోసం ఎనిమిదేళ్లు కష్టపడ్డారు. సినిమాని అద్భుతంగా తీశారు. ఈ సినిమాలో పని చేసిన అందరికీ ధన్యవాదాలు. మలయాళంలో ఈ సినిమా నా డెబ్యూ. అందరి సపోర్టుతో ఈ జర్నీ అద్భుతంగా జరిగింది. ఈ సినిమా త్రీడీలో వస్తుంది. తప్పకుండా చూసి ఎంజాయ్ చేయండని అన్నారు. హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ, ఇందులో జోది అనే క్యారెక్టర్ చేశాను. నా పాత్రని చాలా బ్యూటీఫుల్‌గా డ్రాయింగ్ వేసి డైరెక్టర్ నేరేట్ చేసినప్పుడు చాలా నచ్చింది. ఈ సినిమా తనకి చాలా పెద్ద విజయాన్ని ఇవ్వబోతోంది. మైత్రీ మూవీ మేకర్స్‌కి ఈ సినిమా బ్లాక్ బస్టర్ కాబోతోంది. ఈ సినిమా నిర్మాతలకు ధన్యవాదాలు నిర్మాతల వలెనే ఇలాంటి సినిమాలు సాధ్యమౌతాయి. కృతితో పాటు ఈ సినిమాలో పనిచేసిన అందరికీ థాంక్యూ. డిస్ట్రిబ్యూటర్ శశిధర్ మాట్లాడుతూ, ఎఆర్ఎమ్ సినిమా అవకాశం ఇచ్చిన నిర్మాత లిస్టిన్ స్టీఫెన్‌కి ధన్యవాదాలు. ఈ సినిమా రిలీజ్ చేయడం హానర్‌గా భావిస్తున్నాం. స్క్రీన్‌ప్లే విజువల్‌గా ఈసినిమా చాలా గ్రాండ్‌గా వుంటుంది. ఈ సినిమా చాలా పెద్ద బిగ్‌బ్లాస్టర్ అవుతుందనే నమ్మకం వుంది అని అన్నారు.

# 'విశ్వం' నుంచి మొరాకో మగువా సాంగ్

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ యాంటిసేటెడ్ మూవీ 'విశ్వం'. రిలీజైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై అంచనాలు మరింతగా పెంచింది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనెపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనెపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. మేకర్స్ ఎలక్ట్రిఫైయింగ్, గ్రూవీ నంబర్ మొరాకో మగువతో మ్యూజిక్ జర్నీ స్టార్ట్ చేశారు. చేతన్ భరద్వాజ్ స్కోర్ చేసిన ఈ డైనమిక్ సాంగ్‌కు పృధ్వీ చంద్ర, సాహితీ చాగంటి ఎనర్జిటిక్ వోకల్స్ అందించారు. లైవ్లీ టెంపో, షిఫ్టింగ్ రిథమ్స్‌తో సాంగ్ అదిరిపోయింది. రాకేందుమౌళి లిరిక్స్ తెలుగు, ఇంగ్లీష్‌ని అద్భుతంగా బ్లెండ్ చేసింది. గోపీచంద్, కావ్యథాపర్ రొమాంటిక్ కెమిస్ట్రీ, ఎలిగెన్స్ డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌తో కట్టిపడేశారు. ఎక్సోటిక్ లొకేషన్స్‌లో చిత్రీకరించిన విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. మొరాకో మగువా సాంగ్ మ్యూజిక్ ప్రమోషన్‌లుకు చార్ట్ బస్టర్ స్టార్ట్ ఇచ్చింది. ఈ చిత్రానికి కెవి గుహన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, శ్రీనువైట్ల పలు బ్లాక్‌బస్టర్‌తో అనుబంధం ఉన్న మోహన్ స్క్రీన్‌ప్లే రాశారు. ఎడిటర్ అమర్‌రెడ్డి కుడుమల, ఆర్ట్ డైరెక్టర్ కిరణ్‌మన్నె. టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ రావడంతో ఈ సినిమాపై భారీ బజ్ ఉంది. దసరా కానుకగా అక్టోబర్ 11న సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. నటీనటులు: 'మాచోస్టార్' గోపీచంద్, కావ్యథాపర్, వెన్నెలకిషోర్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: శ్రీను వైట్ల సమర్పణ: దోనెపూడి చక్రపాణి, నిర్మాతలు: టిజి.విశ్వప్రసాద్ అండ్ వేణు దోనెపూడి క్రియేటివ్ ప్రొడ్యూసర్: కృతిప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్ సహనిర్మాత: వివేక్ కూచిబొట్ల, డీవోపీ: కెవి గుహన్, సంగీతం: చేతన్ భరద్వాజ్, రైటర్స్: గోపీ మోహన్, భాను – నందు, ప్రవీణ్‌వర్మ, ఎడిటర్: అమర్‌రెడ్డి కుడుమల, ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ కుమార్ మన్నె, ఫైట్‌మాస్టర్: రవివర్మ, దినేష్‌సుబ్బరాయన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కొల్లి సుజిత్‌కుమార్, ఆదిత్య చెంబోలు, కో– డైరెక్టర్: కొంగరపి రాంబాబు, లోకనాథ్, డైరెక్షన్ టీం: శ్రీహర్ష, రంజిత్, వీర ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: పూజ్యం శ్రీరామచంద్రమూర్తి, ప్రొడక్షన్ మేనేజర్స్: టివినయ్, డి బాలకృష్ణ, పీఆర్వో: వంశీశేఖర్, డిజైనర్స్: అనంత్‌కంచర్ల (పద్మశ్రీ యాడ్స్).



# 6 లక్షల విరాళం ప్రకటించిన శింబు



ఆపదలో వున్న వారికి ఆపన్న హస్తం అందించడానికి భాషా పరిమితులు, ప్రాంతీయ బేధాలు వుండవు. కష్టాల్లో వున్న వారిని ఆదుకోవాలనే మంచి హృదయం వుంటే చాలు. ఇప్పుడు అలాంటి కోవలోకి వస్తాడు తమిళ కథానాయకుడు శింబు గతంలో కూడా పలుసార్లు తన మంచితనాన్ని సహృదయతను చాటుకున్న ఈ తమిళ కథానాయకుడు మరోసారి తన ఉదారతను చాటాడు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదముంపులో చిక్కుక్కుని సహాయం కోసం ఎదురు చూస్తున్న వరద బాధితుల కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అహర్నిశలు శ్రమిస్తూ వారిని ఆదుకుంటున్నారు. ఇక వారి వరదవల్ల సర్వం కోల్పోయిన బాధితుల కోసం హీరో శింబు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయనిధికి తన వంతు సహాయంగా ఆరులక్షల విరాళం ప్రకటించారు. వరదల వల్ల తీవ్రంగా నష్టంపోవడం తనకు ఎంతో బాధను కలిగిస్తుందని అందరూ త్వరితగతిన ఈ విపత్తునుండి బయట పడాలని ఆ దేవుడ్ని కోరుకుంటు న్నానని తెలిపారు శింబు.

# దేవర' థియేట్రికల్ ట్రైలర్


మ్యాన్ ఆఫ్ మాసెస్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. అభిమానులు సహా అందరూ ఎంతో ఆతృతగా ఈ సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ. కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ ఆర్. రత్నవేలు, ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ సాబు శిరిల్ వంటి స్టార్ టెక్నీషియన్స్ ఈ చిత్రానికి వర్క్ చేస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ సైఫ్ అలాఖాన్ కీలక పాత్రలో నటించారు.




ఇప్పటి వరకు ఈ సినిమా నుంచి విడుదలైన మూడు సాంగ్స్‌కు ఎక్స్‌ట్రార్డినరీరెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో మేకర్స్ 'దేవర' మూవీని థియేట్రికల్ ట్రైలర్‌ను ముంబైలో ఘనంగా నిర్వహించారు. నిర్మాత కరణ్ జోహార్, అనిల్ తడాని సహా పలువురు ప్రముఖులు వేడుకకు హాజరయ్యారు. 2 నిమిషాల 35 సెకన్లున్న ఈ ట్రైలర్ మాస్ ఎలిమెంట్స్ ప్యాక్డ్‌గా ఉంది. ఎన్టీఆర్ అభిమానులకు, యాక్షన్ మూవీ లవర్స్ కోరుకునే అంశాలతో నిండి ఉంది. ఈ మూవీకోసం దర్శకుడు కొరటాల శివ క్రియేట్ చేసిన ప్రత్యేక ప్రపంచం, ఆయన విజన్ అద్భుతంగా ఉన్నాయి. ట్రైలర్‌ను గమనిస్తే ప్రకాష్ రాజ్ గంభీరమైన వాయిస్‌ఓవర్‌తో ప్రారంభమైంది. తీర ప్రాంతంలో ఎలాంటి భయాలు లేని ప్రజలు నివసిస్తుంటారు. అక్కడ ఉండే భైరా (సైఫ్ అలీఖాన్) ఓ క్రూరమైన గ్యాంగ్‌తో అకృత్యాలకు పాల్పడుతుంటాడు. ఆ ముఠా అక్కడకొచ్చే ఓడలను దోచుకోవటమే కాకుండా, కోస్ట్ గార్డులను కూడా చంపేస్తూ రక్తపాతాన్ని సృష్టిస్తుంటారు. ఇలాంటి కొంత మంది కరుడుగట్టిన గ్రామస్థులకు భయాన్ని పరిచయం చేస్తాడు 'దేవర' (ఎన్టీఆర్). ఆ గ్రామాన్ని పెను ప్రమాదం నుంచి రక్షించే పవర్‌ఫుల్‌పాత్రలో ఎన్టీఆర్ పాత్ర మనకు పరిచయం అవుతుంది. ఎన్టీఆర్ స్క్రీన్ ప్రెజెన్స్, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, ఆశ్చర్యపరిచే ఎలివేషన్ సన్నివేశాలతో ఉన్న ఈ ట్రైలర్ అందరిలో సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచుతోంది. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. భయానికి అర్థం చెప్పే ప్రతి రూపమైన పాత్ర ఒకటైతే.. భయపడుతూ ఉండే మరో పాత్రలో ఎన్టీఆర్ కనిపించనున్నారు. భైరా అనే భయంకరమైన పాత్రలో సైఫ్ అలీఖాన్ కనిపించారు. ఎన్టీఆర్, సైఫ్ మధ్య ఉన్న సన్నివేశాలను చూస్తుంటే సినిమా నెక్ట్‌లెవెల్ అనేంతగా అంచనాలు పెరిగిపోతున్నాయి.

# 'శార్వా 37' నుంచి సంయుక్త పరిచయం

చార్మింగ్ స్టార్ శర్వానంద్ 37వ మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. సామజవరగమనతో బ్లాక్ బస్టర్ అందించిన రామ్ అబ్బరాజు దర్శకత్వంలో అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ పై రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మించారు. హిలేరియస్ రైడ్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో శర్వానంద్‌కు జోడీగా సాక్షి వైద్య, సంయుక్త హీరోయిన్స్‌గా నటిస్తున్నారు.



న్నారు. సంయుక్త పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ, పోస్టర్ ద్వారా ఆమె పాత్రను దియాగా పరిచయం చేశారు మేకర్స్. సంయుక్త సంప్రదాయ శాస్త్రీయ నృత్యం చేస్తూ కనిపించిన ఫస్ట్‌లుక్ పోస్టర్ ఆకట్టుకుంది. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించగా, జ్ఞానశేఖర్ విఎస్ సినిమాటోగ్రాఫర్. భాను బోగవరపు కథ అందించగా, నందు సావిరిగాన డైలాగ్స్ రాశారు. బ్రహ్మకడలి ఆర్ట్ డైరెక్టర్. అజయ్ సుంకర సహ నిర్మాత, కిషోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. తారాగణం: శర్వానంద్, సంయుక్త, సాక్షి వైద్య. సాంకేతిక సిబ్బంది: స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రామ్ అబ్బరాజు, నిర్మాతలు: అనిల్‌సుంకర, రామబ్రహ్మం సుంకర, రామబ్రహ్మం సుంకర, బ్యానర్లు: ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్, కథ: భానుబోగవరపు, డైలాగ్స్: నందు సవిరగాన, సహనిర్మాత: అజయ్ సుంకర, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కిషోర్ గరికిపాటి, పీఆర్వో: వంశీ–శేఖర్, డిజిటల్: విశ్వ సీఎం తదితరులు.




# సెప్టెంబర్ 13న 'ఉత్సవం'

దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్‌లో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన తెలుగు డ్రామా 'ఉత్సవం'. హార్న్ బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రకాష్‌రాజ్, నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం కీలకపాత్రలు పోషిస్తున్నారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్‌తో ఈ సినిమా ఇప్పటికే పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ సినిమా ఏపీ తెలంగాణలో గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. సెప్టెంబర్ 13న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈనేపథ్యంలో హీరో దిలీప్ ప్రకాష్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**ఉత్సవం ఎలా బిగైన్ అయ్యింది? మీ జర్నీ గురించి చెప్పండి?**

చేశాను. మధ్యలో ఓ సినిమాలో చిన్న రోల్ ఆఫర్ వచ్చింది తర్వాత క్రేజీ బాయ్ అనే కన్నడ సినిమా చేశాను. ఆ సినిమా సక్సెస్ లోనే డైరెక్టర్ అర్జున్ సాయిని కలిశాను. ఆరేళ్ల జర్నీలో ఆయన ఉత్సవం కథ చెప్పారు. ఇది చాలా రెస్పెక్టబుల్ సబ్జెక్ట్ చాలా గర్వంగా చెప్పుకునే సినిమా.

**'ఉత్సవం'లో మిమ్మల్ని ఆకట్టుకున్న అంశాలు ఏమిటి?**

–చాలా అద్భుతమైన కథ. ఇందులో కథనే హీరో. ప్రకాష్‌రాజ్. నాజర్, రాజేంద్ర ప్రసాద్ బ్రహ్మానందం ఇలా చాలా మంది అద్భుతమైన యాక్టర్ వున్నారు. ఇది వండఫుల్ జర్నీ. వారిందరి నుంచి చాలా నేర్చుకున్నాను.

**రెజీనాతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** రెజీనా స్వీట్ కో యాక్టర్. చాలా హెల్ప్ చేశారు. తన నుంచి చాలా నేర్చుకున్నాను. చాలా కంఫర్ట్‌గా యాక్ట్ చేశాను.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?** రంగస్థల కళాకారుల మీద తీసిన సినిమా ఇది. సురభి నాటక సమాజం స్ఫూర్తి వుంది. సినిమా వచ్చిందే నాటకాల నుంచి మన రూట్స్‌ని గుర్తు చేసేలా వుంటుంది. ఇందులో మంచి ఫ్యామిలీ డ్రామా, రోమాన్స్ కూడా వుంటుంది. అనూప్ రూబెన్స్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చాడు. ఆడియన్స్‌ని అలరించే అన్ని ఎలిమెంట్స్ ప్యాకెజ్ లా వుంటుంది. చాలా గొప్ప నటులు ఇందులో వున్నారు. సినిమా చూసిన కొందరు 'పీల్ గుడ్ సినిమా, లైట్ హార్ట్ సినిమా' అని ప్రశంసించారు.

**ప్రకాష్‌రాజ్‌లాంటి సీనియర్ యాక్టర్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

ప్రకాష్‌రాజ్ లాంటి వెర్సటైల్ యాక్టర్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం వెరీ ఛాలెంజ్. ఈ ప్రాసెస్‌ని చాలా ఎంజాయ్ చేశాను. ప్రకాష్‌రాజు నా నటన చూసి 'గుడ్ జాబ్' అని చెప్పడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ తెలుగులో రిలీజ్ చేయడం ఎలా అనిపిస్తుంది?**

– మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ శశి ఈ సినిమా చూశారు. ఆయనకి కంటెంట్ చాలా నచ్చింది. అలా హోంబలే వారు కర్ణాటకలో రిలీజ్ చేస్తున్నారు. నార్త్‌లో సినీ పోలీస్ రిలీజ్ చేస్తున్నారు. ఇలాంటి ప్రముఖ సంస్థలో సినిమా విడుదల చేయడం అదృష్టంగా భావిస్తున్నాను.

**ఈ సినిమాలో సందేశం వుంటుందా?**

ఇందులో హీరోది నాటకాలకి మళ్లీ తీసుకొచ్చే క్యారెక్టర్. అయితే ఇదంతా సందేశం చెప్పేలా కాకుండా ఒక ఎంటర్టైన్మెంట్ విధానంలోనే చూపించాం. ఇందులో తెలుగుకల్చర్, ట్రెడిషన్ చాలా అద్భుతంగా చూపించాం.

**అనూప్ రూబెన్స్ మ్యూజిక్ గురించి?**

నా మొదటి సినిమాలోనే ఇంత అద్భుతమైన ఆల్బమ్ ఇచ్చారు ఈ. విషయంలో అనూప్‌కి థాంక్స్ చెపుతున్నాను.

**నిర్మాత సురేష్‌పాటిల్ గురించి?**

ఆయనకి స్పెషల్‌గా థాంక్స్ చెబుతున్నా. ఆయన వలనే ఈ సినిమా పాజిబుల్ అయ్యింది.

**మీరు తెలుగులో మాట్లాడుతున్నారు కదా?**

–నాన్న సైడ్ తెలుగు. హిందూపూర్. అమ్మ సైడ్ కన్నడ. జై బాలయ్య. **మీ ఫేవరేట్ జోనర్ ఏంటి?** నాకు యాక్షన్ సినిమాలు ఇష్టం. నేను చేయబోయే నెక్స్ట్ సినిమా యాక్షన్ జోనర్‌లో వుంటుంది.



హీరో దిలీప్‌ప్రకాష్

# కమిటీ కుర్రోళ్లు రీ రిలీజ్

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.పి. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందించిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. ఈ సినిమాకు యదువంశీ దర్శకత్వం వహించారు. ఆగస్టు 9న విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణతో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 12 నుంచి ఈటీవి విన్ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా 'కమిటీ కుర్రోళ్ళు' టీం ప్రీ స్ట్రీమింగ్ సెలబ్రేషన్స్‌ని గ్రాండ్‌గా నిర్వహించింది. ప్రి స్ట్రీమింగ్ సెలబ్రేషన్స్‌లో ప్రొడ్యూసర్ నిహారిక కొణిదెల మాట్లాడుతూ, మా సినిమాని ఇంత పెద్ద హిట్ చేసిన ఆడియన్స్‌కి మరోసారి థాంక్యూ సోమచ్. నా ఇండస్ట్రీ జర్నీ ఈటీవీ డీ జూనియర్స్ షోతో స్టార్ట్ చేశారు. నన్ను ఆడియన్స్‌కి పరిచయం చేసేన ఈటీవీకి థాంక్యూ సోమచ్. ఈటీవిలో వచ్చే కంటెంట్ మీ మా మన అనుకునేలా వుంటుంది. 'కమిటీ కుర్రోళ్ళు' అలాంటి సినిమానే. మీ సినిమాలా అనుకొని తీశాం. ఈ సినిమా ఈటీలో రావడం మేము తీసుకున్న బెస్ట్ డెసిషన్. సెప్టెంబర్ 12న ఈటీవి విన్‌లో మా 'కమిటీ కుర్రోళ్ళు' రీ రిలీజ్ అవుతుంది. థియేటర్‌లో ఎలా అయితే పండగ, జాతరలా ఎంజాయ్ చేశారో, ఈటీవీ విన్‌లో కూడా చూసి అలానే ఆదరిస్తారని కోరుకుంటున్నాను' అన్నారు. డైరెక్టర్ యదువంశీ మాట్లాడుతూ, 'కమిటీ కుర్రోళ్ళు'ని ప్రేక్షకులు వోన్ చేసుకున్నందుకు థాంక్యూ సోమచ్. మీ అందరికీ రుణపడి వుంటాను. ఈ సినిమాలో నటించిన అందరూ గొప్పనటులుగా కెరీర్‌లో ముందుకు వెళ్తారు. ఈ అవకాశం ఇచ్చిన నిహారికకి, రమేష్‌కి ధన్యవాదాలు. ఒక మెమరీని బంధించి, అందరి బయోపిక్‌గా సినిమా మీ ముందు పెట్టాం. ఈ సినిమా ఈటీవి విన్‌లో రావడం చాలా ఆనందంగా వుంది. ఇది పక్కా తెలుగు సినిమా. ఇలాంటి సినిమా ఈటీవీ విన్‌లో వుండాలి. ఈ సినిమాని ప్రోత్సహించి నిహారికకి, ఈటీవి విన్‌కి ధన్యవాదాలు. 12న ఈ సినిమా ఈటీవీ విన్‌లో వస్తుంది. అందరూ సపోర్ట్ చేయాలి అని కోరారు. 'కమిటీ కుర్రోళ్ళు'గా నటించిన యాక్టర్స్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సినిమా విడుదలై నెలరోజులౌతుంది. కానీ ఈ రోజే రిలీజైన ఫీలింగ్ వుంది. చూసిన ప్రతి ఒక్కరి నుంచి ప్రశంసలు అందుతూనే వున్నాయి. మంచి కంటెంట్ ఇస్తే కొత్త పాత చూడకుండా థియేటర్స్‌కి వచ్చి హిట్ చేస్తారని మా తెలుగు ఆడియన్స్ మరోసారి ప్రూఫ్ చేశారు. మాకు ఒక గుర్తింపు ఇచ్చారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని మంచి కంటెంట్ వున్న సినిమాలు చేస్తాం. మా సినిమా ఈ టీవీ విన్‌లో రావడం చాలా ఆనందంగా వుంది అన్నారు.



12-9Pg5.qxd:12-9Pg5.qxd 01/01/01 8:00 AM Page 1



# సెమికండక్టర్ల గ్లోబల్ హబ్‌గా భారత్




## నోయిడా సెమికాన్ సదస్సులో ప్రధానిమోడీ

**గ్రేటర్‌నోయిడా (యుపి), సెప్టెంబరు 11:** ప్రపంచ వ్యాప్తంగా భవిష్యత్తులో సెమికండక్టర్ల కొరతను భారత్ తీరుస్తుందని, ఈవిభాగంలో భారత్‌లో పెట్టుబడులుపెట్టే విదేశీ కంపెనీలకు ప్రభుత్వం ఇతోధిక ప్రోత్సాహం ఇస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. యుపిలోని గ్రేటర్ నోయిడాలో బుధవారం ప్రారంభం అయిన ఇండియా ఎక్స్‌పోమార్ట్‌లోజరిగిన సెమీకాన్ ఇండియా 2024 కార్యక్రమానికి హాజరైమాట్లాడారు. సమీప భవిష్యత్తులో భారత కంపెనీలకు సెమికండక్టర్ల కొరతతీరనుంది. రానున్న రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా వీటికి ఏర్పడే డిమాండ్ భర్తీచేసే సత్తా భారత్‌కు ఉంది. విదేశీ కంపెనీలు భారత్‌లో పెట్టుబడిపెట్టేందుకు ముందుకు రావాలని, ఈరంగంలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు ప్రభుత్వం అన్ని విధాలా సాయం చేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా సెమికండక్టర్ల తయారీ విభాగంలో సుమారు 85వేలమంది ఇంజనీర్లు, టెక్నీషియన్లు, ఆర్‌అండ్‌డి నిపుణులు పనిచేసేలా ప్రణాళికలు సిద్ధంచేసామని, చిప్‌ల తయారీకి అవసరమయ్యే మౌలికసదుపాయాలు కల్పించడంపై దృష్టిపెడు తున్నట్లు తెలిపారు. ఈ రంగం అభివృద్ధిచే యడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, దేశంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రా పెరుగుతున్నదని, భవిష్యత్తులో మరింతపెరుగు తుందని ప్రధాని అన్నారు. సెమీకండక్టర్ల తయారీలో దేశాన్ని గ్లోబల్ హబ్‌గా మార్చే లక్ష్యంతో సెమీకాన్ ఇండియా 2024 కార్యక్రమం ప్రారంభించారు. ఈ ఈవెంట్‌ను 13వ తేదీ వరకూ నిర్వహి స్తున్నారు. ప్రముఖ గ్లోబల్ సెమికండక్టర్ తయారీ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని వారి ఆవిష్కరణలగురించి వివరిస్తారు.

దీనితో స్థానికంగా చిప్‌ల తయారీకి ఎంతో మేలు జరుగుతుందని మోడీ అన్నారు. సదస్సులో 250మందికిపైగా విదేశీ కంపెనీల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. సదస్సులో మోడీ మాట్లాడుతూ దేశీయంగా పెద్దసంఖ్యలో చిప్స్ తయారీపై భారత్ ఫోకస్ పెరిగిందని సెమికండక్టర్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక చర్యలుచేపట్టిందన్నారు. భారత్ అనుసరిస్తున్న విధానాలతో ప్రస్తుతం దేశంలో లక్షన్నరకోట్లకుపైగా విలువైన పెట్టుబడులు వచ్చాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఎలక్ట్రానిక్ రంగం మార్కెట్ టర్నోవర్ 150 బిలియన్ డాలర్లకుపైగా ఉందని, మరింత విస్తరించాలన్నదే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ దశాబ్దం చివరినాటికి 500 బిలియన్ డాలర్ల స్థాయికి ఎదగాలన్న లక్ష్యం నిర్దేశించామని, భారత యువతకోసం ఈరంగంనుంచి ఏకంగా సుమారు 60 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయన్నారు. నైపుణ్యాలు పెరిగితే పెద్దసంఖ్యలో ఉపాధి అవకాశాలు మన యువతకు పుష్కలంగా లభిస్తాయనిమోడీ అన్నారు.

భారత్‌లో సెమికండక్టర్ మార్కెట్ టర్నోవర్ ప్రస్తుతం 1.93 లక్షలకోట్ల విలువతో ఉంది. 2028 నాటికి సుమారు ఆరులక్షలకోట్లకు చేరుతుందని అంచనా. ఈ విభాగం 17.10 శాతం వార్షిక వృద్ధిరేటు నమోదుచేస్తుందని ఇన్వెస్ట్ ఇండియా సంస్థ నివేదించింది. ఇండియా సెమికండక్టర్‌మిషన్ రెండోదశలో భాగంగా సెమికండక్టర్ తయారీ యూనిట్లకు ఆర్థికప్రోత్సాహకాలు కొనసాగించాలని కేంద్రం యోచిస్తోంది. దాంతోపాటు కాంపౌండ్ సెమికండక్టర్ ఫ్యాబ్రికేషన్, సిలికాన్ ఫోటోనిక్స్‌లో ప్రత్యేకత ఉన్న మరిన్ని కంపెనీలను ఆకర్షించడంపై ప్రస్తుతం కేంద్రం దృష్టిసారిస్తోంది. దేశంలో ఎలక్ట్రానిక్స్ రంగం వేగంగా వృద్ధిచెందుతుండటంతో సెమికండక్టర్ చిప్స్‌కు గిరాకీ ఏర్పడింది. ఇపుడు వీటిని స్థానికంగానే అభివృద్ధిచేసేలక్ష్యంతో ఎన్డీయే ప్రభుత్వం ముందుకురావడంతో ఈరంగంలో కంపెనీలు మరింతపెరుగుతాయి.

# కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** లిక్కర్‌పాలసీ కేసులో ఢిల్లీముఖ్యమంత్రి కేజ్రీవాల్ కస్టడీని ట్రయల్‌కోర్టు పొడిగించింది. ఈనెల 25వరకూ జ్యుడిషియల్ కస్టడీని పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయించింది. గతంలో విధించిన కస్టడీ బుధవారంతో ముగియడంతో మరోసారి కస్టడీ పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. తీహార్ జైలునుంచి విడియోకాన్ఫరెన్స్ ద్వారా రౌస్ అవెన్యూ కోర్టులోని స్పెషల్ జడ్జి కావేరి బవేజా ముందు హాజరుపరిచారు. ఇదే కేసులో మాజీ డిప్యూటి సిఎం మనిష్‌సిసోడియా బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ లభించాయి. జైలు నుంచి కూడా విడుదలయ్యారు. లిక్కర్‌పాలసీ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఇడి అధికారులు అరెస్టుచేసారు. అనంతరం ఆయన్ను తీహార్‌జైలుకు తరలించారు. పలుమార్లు బెయిల్ పిటిషన్లు వేసినా తిరస్కరణకు గురయ్యాయి. లోక్‌సభ ఎన్నికల సమయంలో మాత్ర ప్రచారంకోసం సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తిరిగి జూన్2న తీహార్ జైలులో లొంగిపోయారు. అలాగే వచ్చేనెలలో హర్యానా అసెంబ్లీ ఎన్నికలున్నాయి. కేజ్రీవాల్ బెయిల్‌పై ఆప్‌శ్రేణులు ఆశలు పెట్టుకున్నారు. సుప్రీంకోర్టు బెయిల్ ఇస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. త్వరలోనే న్యాయస్థానం కేజ్రీవాల్ బెయిల్‌పిటిషన్‌పై విచారణ జరపనున్నది.

# ఉదంపూర్‌లో ఎన్‌కౌంటర్

## ముగ్గురు ఉగ్రవాదులు హతం

**శ్రీనగర్, సెప్టెంబరు 11:** జమ్ముకాశ్మీర్‌లోని కతువా జిల్లాలో ఆర్మీ ప్రత్యేకబృందాలు, జమ్ముకాశ్మీర్ పోలీసులు జరిపిన ప్రత్యేక కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతం అయ్యారు. ఇప్పటికీ ఎదురుకాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి. స్పెషల్ ఆపరేషన్‌లో ఆర్మీ వన్ పారా, 22 గర్వాల్‌రైఫిల్స్, ఎస్‌ఒజి కేంద్ర పాలితప్రాంత పోలీసులు సంయుక్తంగా పాల్గొన్నారు. జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికలు జరగనున్న తరుణంలో ఉగ్రవాదుల ఏరివేత కార్యాచరణ ముమ్మరంగా సాగుతోంది. అంతకుముందు బుధవారం బిఎస్‌ఎఫ్ సైనికుడు ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పాకిస్థాన్ దళాలు జమ్ముకాశ్మీర్‌లోని అఖునూర్ సెక్టార్‌లో రెచ్చగొట్టేవిధంగా కాల్పులు జరిపారు. దీనితో భారత్‌వైపు గస్తీలో ఉన్న బిఎస్‌ఎఫ్ జవాన్లు అప్రమత్తం అయ్యారు. భారత్ పాకిస్థాన్ అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఇటీవలికాలంలో రెచ్చగొట్టేచర్యలు పెరుగుతున్న సంగతి తెలిసిందే. 3323 కిలోమీటర్లమేర ఉన్న ఈ అంతర్జాతీయ సరిహద్దు వెంబడి వివిధ సెక్టార్లలో విభిన్నరకాలుగా ఉద్రిక్తతలు, భద్రతా సవాళ్లు ఎదురవుతున్నాయి.

# మోడీపై నోరుజారిన మాల్దీవుల మంత్రుల రాజీనామా

## మొయిజ్జు పర్యటనకు ముందు కీలక పరిణామం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** భారత్‌తో సత్సంబంధాలపై పునరుద్ధరణకు ముయిజ్జు సర్కార్ దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. అతి త్వరలోనే న్యూఢిల్లీ పర్యటన చేపట్టనున్నట్లు ప్రకటించడానికి కొద్దిసేపటి ముందు ఇద్దరు కీలక మంత్రులు రాజీనామా చేశారు. గతంలో ఈ ఇద్దరు జూనియర్ మంత్రులను కేబినెట్ నుంచి సస్పెండ్ చేశారు. ఇక అధ్యక్షుడి పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇరు దేశాల అధికారులు చర్చించి నిర్ణయించనున్నట్లు మాల్దీవులు తెలిపింది. గతేడాది నవంబరులో ముయిజ్జు అధ్యక్షుడిగా అధికారం చేపట్టిన నాటి నుంచి భారత్, మాల్దీవుల సంబంధాలు క్షీణించాయి. కానీ ఈ ఏడాది ప్రధాని మోడీ ప్రమాణస్వీకారానికి ఆయన హాజరుకావడంతో ఆ దేశ వైఖరిలో మార్పు వచ్చినట్లు సంకేతాలు వెలువడ్డాయి. గత నెల మన విదేశాంగ మంత్రి జైశంకర్ మాలేలో పర్యటించారు. ఆయన ముయిజ్జు, మాల్దీవుల విదేశాంగ మంత్రి మూసా జమీర్‌లతో భేటీ అయ్యారు. రక్షణ, వాణిజ్య, ఆర్థిక శాఖల మంత్రులతోనూ సమాలోచనలు జరిపారు. ఈ పర్యటనలో ప్రధాని మోడీ తరఫున ముయిజ్జుకు జైశంకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మాల్దీవులకు భారత్ అందిస్తున్న అభివృద్ధి సాయానికి ముయిజ్జు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని మోడీ లక్షద్వీప్ పర్యటనపై మాల్దీవుల మంత్రులు మల్షా షరీఫ్, మారియమ్ సిహూనా మరో మంత్రి పలు అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అప్పట్లో ఈ ఘటన ఇరు దేశాల మధ్య సంబంధాలను తీవ్రంగా దెబ్బ తీసింది. దీంతో నాడు ఆ దేశ విదేశాంగ శాఖ వీరి వ్యాఖ్యలతో విభేధించింది. తక్షణ చర్యల్లో భాగంగా వీరిని పదవి నుంచి సస్పెండ్ చేశారు. వీరిద్దరూ కేబినెట్‌లో డిప్యూటీ మినిస్టర్లు. ఈ వివాదం మాల్దీవుల పర్యాటక రంగంపై పెను ప్రభావం చూపింది. గత ఏడాది ఏప్రిల్, జూన్ త్రైమాసికంలో 54,207 మంది భారతీయులు మాల్దీవుల్లో పర్యటించారు. ఈ యేడాది అదే కాలంలో ఆ సంఖ్య 28,604కు పడిపోయింది. తాజాగా వారు పదవులకు రాజీనామా చేశారు. తమ వ్యక్తిగత కారణాలతో మంత్రి వర్గం నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు.

# యుపిలో 513 మదార్సాల రద్దుకు యోగి సర్కార్ నిర్ణయం



**లక్నో,సెప్టెంబరు 11:** రాష్ట్రంలోని యోగిసర్కార్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నది. ఆన్‌లైన్‌లో నమోదుచేయడంలో విఫలం అయిన 513 మదర్సాల గుర్తింపును రద్దుచేయబోతోంది. యుపిలో రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపులేని మదర్సాలపై సర్వేకి ఆదేశించి దాదాపు రెండేళ్ల తర్వాత ఉత్తరప్రదేశ్ బోర్డ్ ఆఫ్ మదర్సా ఎడ్యుకేషన్ మంగళవారం జరిగిన సమావేశంలో 513 మదర్సాల అనుబంధాన్ని తొలగించాలని సిఫారసుచేసింది. వీటిలో చాలా మదర్సాలు బోర్డుకు సంబంధించిన పోర్టల్‌లో వివరాలను నమోదుచేయడంలో విఫలం అయ్యాయి. మిగిలి నవి వివిధ కారణాలవల్ల డిస్ అఫిలియే షన్‌ను కోరుకుంటున్నాయి. యూపి వ్యాప్తంగా సుమారు 25 వేలకుపైగా మదర్సాలున్నాయి. వీటిలో 16,500 మదర్సాలు ఉత్తరప్రదేశ్ బోర్డ్ ఆఫ్ మదర్సా ఎడ్యుకేషన్‌కుఅనుబంధంగా ఉన్నాయి. మదర్సాబోర్డుచైర్మన్ ఇఫ్తికార్ అహ్మద్ జావేద్ మాట్లాడుతూ సమావేశంలో మొదటిప్రతి పాదనగా 2018 నుంచి 2024వరకూ మార్క్‌షీట్‌లను అప్‌లోడ్ చేయడంతోపాటు పాత మార్క్‌షీట్లనుకూడా పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కొత్త మదర్సాల అఫిలియేషన్ ఇవ్వడంపై చర్చ జరిగింది. అఫిలియేషన్‌కోసం కొత్తదా దరఖా స్తులు పోర్టల్ ద్వారా ఆమోదించబడతాయని అన్నారు. జిల్లాలనుంచి స్వీకరించిన సుమారు 513 మదర్సాల సరెండర్ మరియు గుర్తింపు రద్దుప్రతిపాదనలను బోర్డు ఆమోదించిన తర్వాత 2016 నిబంధల ప్రకారం తదుపరిచర్యలు తీసుకునేందుకు రిజిస్ట్రార్‌కి అధికారం ఇచ్చారు. వివిధ జిల్లాలనుంచి స్వయంగా బోర్డునుంచి డిస్ అఫిలియేషన్ కోరుతూ దరఖాస్తులు వచ్చాయని వీటికి కారణాలు తెలుసుకోవడంతోపాటు నిబంధనలప్రకారం వాటిరద్దు జరుగుతుందని అన్నారు. యుపి మదర్సా బోర్డుప్రతిపాదనపై ముస్లిం మతగురువు ఆలిండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు సభ్యుడుమౌలానా ఖలీద్ రషీద్‌ఫరంగి మహలీ స్పందిస్తూ డీ అఫిలియేషన్ అంటే మదర్సాలకు రహదారి ముగింపు అని కాదు. అనేక ఇతర మదర్సాల మాదిరిగా సొసైటీ లేదా ట్రస్టు ఆధ్వర్యంలో సంస్థను కొనసాగించే అవకాశం వారికి ఇప్పటికీ ఉంటుందని అలాగే వారు ఇతర బోర్డులు లేదా నద్వతుల్ ఉలమా వంటి సంస్థలనుంచి అఫిలియేషన్ తీసుకోవచ్చని చెప్పారు.

# జెకె ఎన్నికల ప్రచారంకోసం రషీద్ విడుదల



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** ఎన్నికల్లోప్రచారం చేసుకునేందుకుగాను తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ దాఖలుచేసిన పిటిషన్‌పై బారాముల్లా ఎంపి ఇంజనీర్ రహషీద్‌కు కోర్టు బెయిల్ మంజూరుచేసింది. అక్టోబరు రెండవ తేదీవరకూ తాత్కాలిక బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఉగ్రవాదులకు నిధుల సాయం కేసులో అరెస్టు అయిన ఇంజనీర్ రషీద్ ఎన్నికల్లో జైలునుంచే పోటీచేసి గెలు పొందిన సంగతి తెలిసిందే. బుధవారం తీహార్‌జైలునుంచి విడుదలయిన ఇంజనీర్ మాట్లాడుతూ తన ప్రజలకోసం తన పోరాటాన్ని ఆపివేయనని స్పష్టంచేసారు. రషీద్‌కుమారులు ఆయన మద్దతుదారులు తీహార్‌జైలునుంచి బయటకు రాగానే ఆయనకు సాదర స్వాగతం పలికారు. షేక్ అబ్దుల్ రషీద్ ప్రముఖంగా ఇంజనీర్ రషీద్‌అనే పిలుస్తారు. 2019లో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద ఆయనపై 2017లో కేసునమోదుచేసింది. ఉగ్రసంస్థలకు నిధులు చేరవేస్తున్నట్లు ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి.

అప్పటినుంచి జైలులోనే ఉన్న రషీద్ ఎన్నికల్లో జైలునుంచే పోటీచేసారు. బుధవారం సాయంత్రం 4.15 గంటలకు ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. జమ్ముకాశ్మీర్ మాజీ సిఎం ఒమర్ అబ్దుల్లాను ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఓడించారు. రషీద్ సంస్థ ఆవామి ఇత్తెహాద్‌పార్టీ కూడా ఇపుడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తోంది. ఐదున్నరేళ్లుగా తాను జైలులోనే ఉన్నానని, తాను తన ప్రజలకోసం సేవచేసేందుకు కట్టుబడి ఉన్నానని, తాను ప్రజలను మరింత సమైక్యం చేసేందుకే విడుదలయ్యానని, వారిని విభజించేందుకుకాదని ఆయన మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. కాశ్మీరీలు రాళ్లురువ్వే వాళ్లు కాదని నిరూపిస్తామన్నారు. అయితే మా రాజకీయ హక్కులపై రాజీ పడబోమని అన్నారు. రషీద్ విడుదలపై ఎన్సీ, పిడిపిలు విభిన్న ప్రకటనలు చేసాయి. రషీద్ విడుదలవడం వెనుక బిజెపి హస్తం ఉందని, ఆతడు బిజెపికి బీటీమ్ అని పిడిపి విమర్శించింది. ఓటుబ్యాంకు కోసమే రషీద్ విడుదలయ్యారని మాజీ సిఎం ఒమర్ అబ్దుల్లా విమర్శించారు. అయితే రషీద్‌మాట్లా డుతూ వీరిద్దరే కాశ్మీర్‌ను నాశనంచేసారని అన్నారు. అదనపు సెషన్స్ జడ్జి చందర్‌జిత్‌సింగ్ రషీద్‌ను విడుదలచేసారు. రెండులక్షల రూపాయల వ్యక్తిగత పూచీకత్తుపై ఆయనకు రెండో తేదీవరకూ తాత్కాలిక బెయిల్ మంజూరు చేసారు. కేసు విచారణగురించి మీడియాతో మాట్లాడకూడదని షరతులు విధించారు.

# సిఎం కుర్చీ ఖాళీగా లేదు

## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య



**బెంగళూరు, సెప్టెంబరు 11:** కర్ణాటక రాజకీయాల్లో మైసూరు నగరాభివృద్ధి సంస్థ కుంభకోణం కలకలం సృష్టిస్తోంది. ప్రస్తుతం దీనిపై హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. ఒకవేళ ముఖ్యమంత్రి పదవినుంచి సిద్ధరామయ్య వైదొలిగితే తదుపరి సిఎం ఎవరనే అంశం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దీనిపై తాజాగా సిద్ధు స్పందించారు. ఇప్పుడు సిఎం పీఠం ఖాళీగా లేదంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో సిఎం సీటు ఎవరూ ఆక్రమించుకునేందుకు ఖాళీగా లేదు. దీనిపై ఇంతవరకు ఎలాంటి ప్రకటన వెలువడలేదు. సిఎం పీఠం ఖాళీగా లేనప్పుడు ఇంకెవరు కొత్తగా ముఖ్యమంత్రి అవుతారు? ఆ పదవిలో నేను కొనసాగుతా. ఈవిషయంలోఎలాంటి సందేహం లేదు అని సిద్ధరామయ్య విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు. ఒకవేళ రాష్ట్రంలో నాయకత్వ మార్పు జరగాల్సి వస్తే సిఎం పదవి కోసం పోటీ పడుతున్న మంత్రులు, సీనియర్లలను హెచ్చరించాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి పార్టీ నేతల బృందం లేఖ రాసింది. మరోవైపు సిఎం పదవిపై వస్తున్న ఊహాగానాలకు అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంజునాథ్ భండారి, ఎమ్మెల్సీ దినేశ్ గూలిగౌడ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కోరారు. కాగా మైసూరు నగరాభివృద్ధి సంస్థ స్థలాల పంపిణీలో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. సిద్ధరామయ్య భార్య పార్వతమ్మకు వారసత్వంగా వచ్చిన భూములను 'ముడా' స్వాధీనం చేసుకుని మరొక చోట స్థలాలు మంజూరు చేసింది. స్వాధీనం చేసుకున్న భూముల కంటే మంజూరు చేసిన స్థలాల విలువ ఎక్కువగా ఉందని ఆరోపణలు వచ్చాయి. ఆరోపణలపై విచారణకు హాజరు కావాలంటూ సిద్ధరామయ్యకు ఆ రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్‌తాఖీదులు జారీచేశారు. దీన్ని సవాల్ చేస్తూ సిఎం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# 60స్థానాలకు అభ్యర్థులనుప్రకటించిన ఆమ్ ఆద్మీ

## వినేశ్‌పై కవితా దలాల్ పోటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పోటీచేయడానికి అనువైన పరిస్థితులు లేవని భావిస్తున్న ఆమ్ ఆద్మీపార్టీ తన మూడో జాబితాను విడుదల చేసింది. 21 మంది అభ్యర్థులతో విడుదలచేసిన ఈజాబితాలో కాంగ్రెస్ అభ్యర్థి వినేశ్‌పొగట్‌పైనా అదేస్థానంలో బిజెపి అభ్యర్థి యోగేశ్ బైరాగిపైనా పోటీచేసేందుకు కవితాదలాల్‌ను ఆప్ ఎంపిక చేసింది. ఆమె జులానా స్థానంలో కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులపై పోటీకి దిగింది. రాజ్‌కౌర్ గిల్ ఆప్ అభ్యర్థిగా అంబాలా కంటోన్మెంట్ స్థానానికి పోటీచేస్తుంటే సునీల్ బిందాల్ కర్నాల్‌నుంచి పోటీలో ఉన్నారు. నిశాంత్ ఆనంద్‌ను గురుగ్రామ్‌నుంచి పోటీకి దించింది. ఆప్ మొదటి జాబితాలో 20 మంది అభ్యర్థులను పోటీకి దించింది. అప్పటికీ పొత్తులపై కొంతమేర ఉన్న ఆశలు కూడా గల్లంతు కావడంతో మొత్తం 61 మంది అభ్యర్థుల జాబితాని విడుదలచేసింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలుకు చివరితేదీ ఈనెల 12మాత్రమే. 90 స్థానాలున్న హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ అక్టోబరు ఐదో తేదీ జరుగుతుంది. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆప్ ఉమ్మడిగా పోటీచేస్తే పంజాబ్‌లో మాత్రం వేరుగా పోటీచేసింది.

కాంగ్రెస్‌పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో ఒకస్థానం ఇస్తే ఆస్థానంలో కూడా గెలవలేకపోయింది. 2019లో కూడా హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పోటీచేసింది. 46 స్థానాల్లో పోటీచేసిన ఆమ్ ఆద్మీపార్టీ ఒక్కస్థానం కూడా గెలవలేకపోయింది. తాజా జాబితాల్లో గర్హి సంప్లా కిలోయ్ స్థానంనుంచి మాజీసిఎం భూపిందర్ సింగ్ హుడాపై ప్రవీణ్ గుస్ఖానీని పోటీలోకి దించింది.

# భారత్‌కు హిల్సాచేపల ఎగుమతులపై బంగ్లా నిషేధం



## పొరుగుదేశంపై పెరుగుతున్న వ్యతికరేక ధోరణి

**కోల్‌కత్తా, సెప్టెంబరు 11:** బంగ్లాదేశ్‌లో మహ్మద్ యూనస్ ఆధ్వర్యంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం భారత్‌వ్యతిరేక వైఖరిని మరింతగా పెంచుకుంటూ పోతోంది. ఇప్పటికే పలువురు ఉగ్రవాద నేతల్ని విడుదలచేయడంతో పాటు ఉగ్రవాద భావజాలం ఉన్న జమాతే ఇస్లామీ అనేపార్టీపై నిషేధం కూడా ఎత్తివేసింది. అక్కడ రాడికల్ ఇస్లామిస్ట్‌లు జమ్ముకాశ్మీర్‌ను విముక్తిచేస్తామని, ఈశాన్యభారతాన్ని మిగిలిన దేశంనుంచి కట్‌చేస్తామని భీరాలు పోతున్నారు. అలాగే బెంగాలీలు అత్యంత పవిత్రంగా భావించే దుర్గాపూజ సమయంలోనే భారత్‌కు బంగ్లాదేశ్ షాక్ ఇస్తోంది. ఆదేశంనుంచి పశ్చిమబెంగాల్‌కు ఎగుమతి అయ్యే పద్మ హిల్సా చేపలపై నిషేధం విధించింది. ప్రతి ఏటా దుర్గాపూజ సమయంలో హిల్సాచేపలతో విందుచేసుకోవడం బెంగాల్‌లో సాంప్రదాయంగా భావిస్తారు. బంగ్లాదేశీ ఇలిష్ అని ఇక్కడ పిలుస్తుంటారు. ఈ చేపలపై బ్యాన్ విధించడం ద్వారా బెంగాల్ వ్యాప్తంగా ఈ చేపల డిమాండ్‌పెరిగి ధరలు మరింతపెరిగే అవకాశాలు లేకపోలేదు. 2012నుంచి 2020 వరకూ హిల్సా చేపల ఎగుమతిపై సాధారణ నిషేధం కలిగి ఉన్నప్పటికీ షేక్ హసీనా ప్రభుత్వం మాత్రం భారత్‌కు మినహాయింపును ఇచ్చింది. బంగ్లాదేశ్ మత్స్యశాఖ, పశుసంపద మంత్రిత్వ శాఖ సలహాదారు ఫరీదా అక్తర్ మాట్లాడుతూ స్థానిక వినియోగదారులకు తగినంత సరఫరాను నిర్ధారించడానికి ప్రభుత్వం నిషేధం విధించిందని చెప్పారు.


మా ప్రజలు వాటిని కొనలేనపుడు మేం ఇలిష్‌ని ఎగుమతిచేయడానికి అనుమతించం. దుర్గాపూజ సమయంలో భారత్‌కు ఎలాంటి ఇలిష్ ఎగుమతులు జరగకుండా చూడాలని నేను వాణిజ్య మంత్రిత్వశాఖకు సూచించానని చెప్పారు. బంగ్లాదేశ్‌నుంచి ప్రపంచదేశాలకు 70శాతం పద్మా హిల్సాని ఎగుమతిచేస్తుంది. బంగ్లాదేశ్‌లో ఇది జాతీయ చేప 2012నుంచి తీస్తానది నీటిభాగస్వామ్య ఒప్పందంపై వివాదాల కారణంగా బంగ్లాదేశ్ ఇలిష్ ఎగుమతులపై నిషేధంప్రకటించింది. అయితే హసీనా ఎగుమతులను సులభతరం చేసింది. దుర్గాపూజ, సొయిలా బోయిసాఖ్ జమైసోష్టికి ముందు పద్మ హిల్సా బంగ్లానుంచి భారత్‌కు సరఫరా అవుతుంది.బంగ్లా దేశ్‌నుంచి సరఫరా నిలిచిపోవడంతో గతంలో 1నుంచి 1.3 కిలోల పరిమాణం ఉన్న చేపల ధర రూ.1800 నుంచి రెండువేలుగా ఉండేది. ఇపుడు 2200 నుంచి 2400కిపెరిగింది.

బెంగాలీ వంటకాల్లో హిల్సాకు ప్రత్యేకస్థానం ఉంది. బంగ్లానుంచి ప్రవహించే పద్మ, గంగా నదుల్లో లభించే ఈచేపలకు మంచి రుచి ఉంటుంది.

బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీతోసహా పలు సందర్భాల్లో ఆమె భారతీయ నాయకులకు హిల్సాను బహుమతిగా ఇచ్చారు. 1996లో గంగాజలాల భాగస్వామ్య ఒప్పం దంపై సంతకంచేయడానికి ముందు అప్పటి బెంగాల్ సిఎం జ్యోతిబసుకు హసీనా హిల్సాను బహుమతిగా ఇవ్వడంతో ఈసాంప్రదాయం ప్రారంభం అయింది.

# సిఎం మమతతో చర్చలకు అంగీకరించిన వైద్యులు

## భేటీని ప్రత్యక్ష ప్రసారం చేయాలని డిమాండ్



**కోల్‌కతా, సెప్టెంబరు 11:** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జీకర్ వైద్యకళాశాల, ఆసుపత్రికి చెందిన జూనియర్ వైద్యులు సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఆందోళన కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో చర్చలు జరిపేందుకు జూనియర్ వైద్యులు చివరికి అంగీకారం తెలిపారు. అయితే ఈ భేటీకి కొన్ని కండిషన్లు పెట్టారు. ఈ సమావేశానికి అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రతినిధులు హాజరుకావాలని నిరసన చేపట్టిన వైద్యులు ప్రధాన షరతుగా పెట్టారు. ఈ చర్చలను బహిరంగ వేదికగా జరపాలని మరో కండిషన్‌గా పెట్టారు. మీడియా ప్రతినిధులు కూడా ఈ చర్చలకు హాజరుకావాలని వీటిని లైవ్‌లో ప్రసారం చేయాలని కోరారు.

నెల రోజులుగా కొనసాగుతున్న ప్రతిష్టంభనకు తెర దించేలా చర్చల కోసం అపాయింట్‌మెంట్ కోరుతూ సిఎం మమతా బెనర్జీకి వైద్యులు లేఖ రాశారు. వైద్యులు తొలుత బుధవారం తెల్లవారుఝామున సిఎంకు మెయిల్ పంపగా తాజాగా తమ షరతు లను పేర్కొంటూ మరో మెయిల్ పంపించారు. వైద్య సంస్థల్లో సరైన భద్రత కల్పించాలని డిమాండ్ చేసిన వైద్యులు ముఖ్యమంత్రితో ఎప్పుడైనా. ఎక్కడైనా తాము చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. మేం సిఎం మమతా బెనర్జీకి లేఖ రాశాం. మీటింగ్ ఇవాళ లేదా రేపు ఏసమయంలోనైనా ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే ఈ భేటీని ప్రత్యక్ష ప్రసారం చేయాలి అని వైద్యులు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.

# విజయసాయి కుమార్తె అక్రమ నిర్మాణాలపై హైకోర్టులో విచారణ

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ జిల్లా భీమిలి బీచ్ వద్ద వైకాపా నేత విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ దాఖలు చేసిన పిల్‌పై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. నేహారెడ్డి నిర్మించిన ప్రహరీగోడలో కొంత భాగాన్ని కూల్చామని జీవీఎంసీ వరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఖర్చులు ఎవరు భరించారని ఈ సందర్భంగా న్యాయస్థానం ప్రశ్నించింది. జీవీఎంసీ ఖర్చులతోనే కూల్చామని న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఖర్చయిన బిల్లులను కోర్టుకు సమర్పించాలని హైకోర్టు ఆదేశాలిచ్చింది. మిగిలిన నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని న్యాయస్థానం ప్రశ్నించింది. భీమిలి బీచ్ వద్ద ఉన్న నిర్మాణాల్లో కొన్ని పాతవి కూడ ఉన్నాయని మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని సంబంధిత యజమానులకు నోటీసులిచ్చినట్లు జీవీఎంసీ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. అయితే కట్టడాలకు సంబంధించి ఎటువంటి నిబంధనలను అతిక్రమించలేదని నేహారెడ్డి తరపు న్యాయవాది న్యాయంస్ధానం దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ కట్టడాల కూల్చివేత వెనుక ప్రేరేపిత అంశాలున్నాయని స్పష్టం చేసారు. ఈ క్రమంలో కేసు తదుపరి విచారణను న్యాయస్థానం వచ్చే బుధవారంకు వాయిదా వేసింది.

# దేవరపల్లి ప్రమాదంలో రోజువారీ కూలీలు మరణించడం బాధాకరం!

## మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త** మంగళవారం రాత్రి దేవరపల్లి మండలం, చిలకావారిపాకలు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. లారీ బోల్తా పడిన రోడ్డు ప్రమాదంలో నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గంకు చెందిన రోజువారీ కూలీలు 7గురు మరణించడం అత్యంత బాధాకరమని దుర్గేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వార్త విన్న తర్వాత మనసు కలిచివేసిందని, ఈ విషయమై బాధిత కుటుంబ సభ్యులకుప్రగాడ సానుభూతి సంతాపం తెలియజేస్తు న్నాన న్నారు. వీరి కుటుంబాలకు భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానన్నారు.



సాయిదరమ్‌తేజ్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# దుర్గమ్మను దర్శించుకున్న హీరో సాయిధరమ్‌తేజ్

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 11, ప్రభాత'వార్త' :** ఈనెల 12న న అనగా గురువారం ఉదయం 8 గంటలకు దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారాసమరి ్పంచిన కానుకలను లెక్కిస్తామని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. మహామండపం 6వ అంతస్తులో ఈ హుండీలెక్కింపులుంటాయన్నారు.

**-దుర్గమ్మ సేవలో సాయిధరమ్‌తేజ్** దుర్గమ్మను బుధవారం సినీనటుడు సాయిదరం తేజ్ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి దర్శనం అనంతరం శ్రీఅమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

# సీమాంధ్ర మీదుగా కేరళకు ఓనం పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి కేరళ వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కేరళలో మలయాళీలు భక్తి శ్రద్దలతో జరుపుకునే ఓనం పండుగను పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల నుంచి కేరళ వెళ్లే యా ంత్రికుల సౌకరార్యర్థం సీమాంధ్ర మీదుగా రైలు సర్వీసులను నడుపుతున్నామన్నారు.

సికింద్రాబాద్-కొల్లాం-సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు: సికింద్రాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07119 ప్రత్యేక రైలు ఈ నెల 13న శుక్రవారం సాయంత్రం 5:30 గంటలకు బయల్దేరి క ఒల్లాంకు శనివారం రాత్రి 11:20 గంటలకు చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07120 ప్రత్యేక రైలు ఆదివారం తెల్లవారుజామున 2:30 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి, సోమవారం ఉదయం 10:30 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు పగిడిపల్లి, నల్గొండ, మిర్యాల గూడ, నడికూడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, మెల్పక్కం, కాట్పాడి, జోలార్‌పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పోదనూరు, పాల్ఘాట్, షోరనూరు, త్రిశూర్, అలువ, ఎర్నాకులం, కొట్టాయ, చింగనశ్శేరి, తిరువళ్ల, చెంగనూరు, మవెళికర, కన్యాకులం, సస్థాన్ కోట, స్టేషన్లలో నిలుస్తాయి.

**కాచిగూడ-కొల్లాం-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :** కాచిగూడ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07044 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 14న శనివారం సాయంత్రం 4:00 గంటలకు కాచిగూడ న ఉంచి బయల్దేరి ఆదివారం రాత్రి 11:20 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో కొల్లాం నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07045 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సోమవారం తెల్లవారు జామున 2:30 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి మంగళవారం ఉదయం 9:45 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, మ నవర్తి, గద్వాల, కర్నూలు, డోన్, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, జోలార్ పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పోదనూరు, పాల్ఘాట్, షోరనూరు, త్రిశూర్, అలువ, ఎర్నాకులం, కొట్టాయం, చింగనశ్శేరి, తిరువళ్ల, చెంగనూరు, మవెళికర, కన్యాకులం, సస్థాన్ కోట స్టేషన్లలో నిలుస్తాయి.

# వరద బాధితులకు విరాళాలు

## వరద బాధితులకు ప్రపంచ తెలుగు రచయితల సంఘం విరాళం



సిఎం చంద్రబాబుకు ప్రపంచ తెలుగు రచయితల సంఘం సభ్యురాలు కరెడ్ల సుశీల రూ.లక్షను సీఎం చంద్రబాబుకు విరాళంగా అందిస్తున్న దృశ్యం

**విజయవాడ,సెప్టెంబరు11, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ బుడమేరు వరద బాధితులకు అండగా నిలవాలని ప్రపంచ తెలుగురచయితల సంఘం పిలుపునిచ్చింది. సంఘం పిలుపు మేరకు ఆ సంఘ సభ్యురాలు, సామాజిక సేవకురాలు కరెడ్ల సుశీల రూ.లక్షను విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తానికి చెక్కును సీఎం చంద్రబాబునాయుడికి మంత్రులు కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్‌ల సమక్షంలో అందించారు. వరద బాధితులకు విరాళం అందించిన సుశీలను సీఎం చంద్రబాబు అభినందించారు.

## బాధితులకు తిరుపతి జిల్లా పోలీసు ఉదారత



**తిరుపతి, సెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విజయవాడ పరిసరాలు తుఫాన్ వరదలతో అతలాకుతలమవడం, బాధితులకు ఉడతాభక్తిగా సాయం అందించడానికి తన ంవంతుగా తిరుపతి జిల్లా పోలీసు హెడ్ కానిస్టేబుల్ జి,శంకర్‌రెడ్డి(హెచ్‌సి 657) ముందుకు వచ్చారు. తన జీతంలోనుండి 20వేల రూపాయలు వరదబాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధికి అందించేలా చెక్కును తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడుకు అందజేశారు. తిరుపతి జిల్లా పోలీసు అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి, రాష్ట్రపోలీసు అసోసియేషన్ గౌరవ సలహా దారుడు జి.శంకర్‌రెడ్డి 20వేల రూపాయలు విరాళంగా అందించడం సంతోషంగా ఉందన్నారు. తిరుపతిలోని మహిళ పోలీసుస్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో వరదలసమయంలో ముఖ్యమంత్రి సహాయనిధికి తనవంతుగా విరాళం అందించాడు. గతంలో కరోనా వ్యాప్తి సమయంలో తిరుపతి పోలీసులకు అన్నదానం కోసం 30వేల రూపాయలు వితరణ చేశారు. తిరుపతి జిల్లాలో తొలిసారిగా వరదబాధితుల సహాయం కోసం హెడ్‌కానిస్టేబుల్ శంకర్‌రెడ్డి విరాళం అందించడం పట్ల అదనపు ఎస్పీ వెంకట్రావు, రవిమనోహర చారి, తిరుపతి జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, అధికారులు అభినందించారు.

# రాష్ట్రంలో డబ్లింగ్ రైలు మార్గం పనులు-పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ లోని దక్షిణ మధ్య రైల్వే గుంటతూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో డబ్లింగ్ రైలు మార్గం పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నందున ఈ మార్గంలో తిరిగే పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని గుంటూరు-నంద్యాల సెక్షన్‌లో గిద్దలూరు-దిగువమెట్ట స్టేషన్‌ల మధ్య పూర్తి అయిన ఇంజినీరింగ్ డబ్లింగ్ రైలు మార్గాన్ని భారతీయ రైల్వే నెట్ వర్క్‌తో అనుసంధానం చ ఏసే సాంకేతిక పనులను చేపట్టడంతో గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 రైలును, గుంటూరు నుంచి డోన్ వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను బుధవారం నుంచి ఈ నెల 20 వరకు రద్దు చేశారు. అలాగే కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252, డోన్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌లను ఈ నెల 12 నుంచి 21 వరకు గుంటూరు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 17261 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 17 నుంచి 20 వరకు తిరుపతి నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17262 ఎక్స్‌ప్రెస్‌ను గుంటూరు నుంచి ఔరంగాబాద్ వెళ్లే నెంబర్ 17253 ఎక్స్‌ప్రెస్‌లను ఈ నెల 18 నుంచి 21 వరకు, ఔరంగాబాద్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17254 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 19 నుంచి 22 వరకు రద్దు చేశారు. ఈ నెల 18న హౌరా నుంచి సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)కు బయల్దేరే నెంబర్ 22831, ఈ నెల 20న సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 22832 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను కృష్ణకెనాల్, గూడూరు, రేణిగుంట, తిరుపతి, పాకాల, ధర్మవరంల మధ్య మళ్లించారు. దీంతో ఈ రైలు ధర్మవరం-సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)లో మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# ప్రత్యేక హోదా పై కేంద్రానికి హైకోర్టు నోటీసులు

## నేరుగా వాదనలు విన్పించిన కెఎపాల్

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు స్పందించింది. పూర్తి వివరాలు సమర్పించాలంటూ కేంద్ర హోం, ఆర్థిక శాఖల కార్యదర్శులు, నీతి ఆయోగ్ చైర్మన్, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నోటీసులిచ్చింది. తదుపరి విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన వ్యాజ్యాలు పెండింగ్‌లో ఉన్నందున ప్రస్తుత పిల్‌ను కూడా వాటితో కలిపి ఏ బెంచ్ విచారించాలో నిర్ణయించేందుకు ఫైల్‌ను సీజే ముందు ఉంచాలని రిజిస్ట్రీని ఆదేశించింది. న్యాయమూర్తులు జస్టిస్ జి.నరేందర్ , జస్టిస్ ఎం.కిరణ్మయితో కూడిన ధార్మసనం మంగళవారం ఈ ఉత్తర్వులిచ్చింది. అంతకు ముందు పిటిషనర్ పాల్ నేరుగా వాదనలు వినిపిస్తూ రాష్ట్రవిభజన సమయంలో ఏపీకి ప్రత్యే హోదా ప్రకటిస్తామని పార్లమెంట్‌లో ఇచ్చిన హామీని ఇంతవరకు అమలు చేయలేదు. ఏపీ ఆర్థికంగా పునరుజ్జీవం పొందేందుకు కేంద్రం నుంచి ఆర్థిక సహాయం,

సహకారం అవసరం. ఏపీ గత ప్రస్తుత ముఖ్యమంత్రులు కూడా ప్రత్యేక హోదా కోరుతున్నారని కోర్టు దృష్టికి తెచ్చారు.

# ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద దిగువకు 13లక్షల క్యూసెక్కుల వరదనీరు

## కలెక్టర్ పి.ప్రశాంతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద దిగువకు 13లక్షల క్యూసెక్కుల వరదనీటిని విడిచిపెట్టా రని.. దీనిపై ఇరిగేషన్ అధికారులు ఓ బులెటిన్ విడుదల చేశారని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. బ్యారేజీ వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుందన్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు చాలా అప్రమత్త ంగా ఉండాలన్నారు. నదీ స్నానాలు ఆచరించేందుకు వెళ్లరాదన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదన్నారు. గోదావరి ప్రవాహ ఉధృతి ఉగ్రరూపం దృష్ట్యా గణేష్ విగ్రహాల నిమజ్జనం రానున్న 48 గంటలు నిర్వహించరాదన్నారు. వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో అప్రమత్తం చేశామన్నారు.

# కృష్ణానదిపై ఏటిమొగ-ఎదురుమండి మధ్య హైలెవెల్ వంతెనకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

## టెండర్లు పిలిచిన రోడ్లు భవనాల శాఖ

**రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** దశాబ్దాలుగా కృష్ణానది దాటేందుకు సాంప్రదాయ పంట్లు, బోట్లు, బల్ల కట్టు మీదే ఆధారపడి ప్రయాణం చేస్తు కనీస మౌళిక సదుపాయాలకు దూరంగా ఉంటున్న కృష్ణా జిల్లాలోని లంక



కృష్ణానదిని బోటు మీద దాటి బయటికి వస్తున్న ప్రయాణికులు

గ్రామాల సమస్యలకు ఎట్టకేలకు చంద్రబాబు సర్కార్ చల్లని చూపు చూపింది. దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపింది. 109 కోట్ల వ్యయంతో కృష్ణానదిపై ఏటిమొగ ఎదురుమండి ద్వీపం వద్ద కృష్ణా జిల్లాలో హైలెవెల్ వంతెన నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. హై లెవెల్ వంతెన నిర్మాణానికి పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు చేసింది. దీంతో రోడ్లు భవణాల శాఖ విజయవాడ సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ మంగళవారం టెండర్లు పిలిచారు. నేటి నుంచి హైలెవెల్ వంతెల నిర్మాణాలకు టెండర్లు స్వీకరిస్తారు. పలు మార్లు కృష్ణానదిపై హైలెవెల్ వంతెన నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధమైన వివిధ కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం హైలెవెల్ వంతెన నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ఈ మేరకు టెండర్లు కూడ పిల్చడంతో లంక గ్రామాల ప్రజలు హర్శం వ్యక్తం చేస్తున్నారు. చిన్న పని పడినా కృష్ణానదిని దాటేందుకు అవనిగడ్డకు వెళ్లాల్సిన పరిస్థితి సుమారు 10వేల మంది ప్రజలకు తప్పనిసరి అయ్యేది. బ్రహ్మయ్య గారి మూల, గొల్లమండి, జింకపాలెం, కృష్ణాపురం, గొడ్డుమూల, ఏసుపురం, సబ్బాని చెరువు, నాగాయలంక నివాస గ్రామాలకు రాకపోకలు కేవలం కృష్ణానది మీదే జరిగేయి. దీంతో లంక గ్రామాల్లో రోడ్ల కనెక్టివిటి ఇచ్చింది. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో హైలెవెల్ వంతెనకు టెండర్లు పిల్చడం ఏడాదిలోగా పనులు పూర్తి చేసేందుకు ఆర్అండ్‌బి కార్యాచరణ ప్రణాలిక సిద్ధం చేసింది.

# నీట మునిగిన ఇళ్లకు రూ.25 వేలు పరిహారం

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాలు, వరదల్లో తీవ్రంగా నష్టపోయిన విజయవాడలోని వివిధ ప్రాంతాల ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఏపీ ప్రభుత్వం ఆలోచనచేస్తోంది. వారికి ప్రభుత్వం ఒక ప్యాకేజీని అమలు చేయనుంది. బాగా నీట మునిగిన ఇళ్లకు రూ.25 వేలు, ఒక మాదిరిగా మునిగిన ఇళ్లకు రూ.10వేల చొప్పున సాయం అందించే అవకాశం ఉంది. వరదల్లో నీట మునిగిన మోటర్ సైకిళ్ల మరమ్మత్తుకు రూ.3వేలు, ఆటోలకు, ట్యాక్సీలకు రూ.10 వేలు చొప్పున సాయం అందించే అంశాన్ని పరిశీలిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, వరదల్లో నష్టపోయిన పంటలకు గతంలో ఇస్తున్న పరిహారాన్ని పెంచి ఇవ్వనుంది. దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోవలసి ఉంది. ఆర్థిక వెసులుబాటును పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం. వరద నష్టం అంచనాలు, ఆర్థిక సాయంపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మంత్రుల కమిటీని నియమించింది. ఆర్థిక సాయంపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో వరదలకు నష్టపోయిన వారందరిని ఆదుకుంటామని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు.

వారికి నగదు రూపంలోను అండగా ఉంటామని వెల్లడించారు..ఆ దిశలో అధికారులు నగదు ప్యాకేజీని సిద్దం చేస్తున్నారు.

# తెలంగాణ సిఎం సహాయ నిధికి పోలీసుశాఖ రూ.11.06కోట్ల విరాళం

**హైదరాబాద్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదల్లో నష్టపోయిన సామా న్యలను ఆదుకునేందుకు పోలీసుశాఖ ముందుకు వచ్చింది. ఇందుకుగానూ పోలీసు శాఖలోని అన్ని విభా గాల అధికారులు, ఉద్యోగుల ఒకరోజు వేతనం 11 కోట్ల ఆరు లక్షల 83 వేల 571 రూపాయలను సిఎం సహాయ నిధికి సమకూర్చింది. దీనికి సంబంధించిన చెక్కును డిజిపి జితేందర్ బుధవారం హిమాయత్‌సాగర్‌లోని రాజ్‌బహదూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీసు అకాడ మిలో జరిగిన ఎస్‌ఐల పాసింగ్ అవుట్ పరేడ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఎం రేవంత్ రెడ్డికి అం దజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నిఘా విభాగం డిజి శివధర్ రెడ్డితో పాటు అకాడమి డైరక్టర్ అభిలాష్ బిస్త్ తదితరులు పాల్గొన్నారు. వరదల్లో నష్ట పోయిన సామాన్య ప్రజలను ఆదుకునేందుకు ముందుకు వచ్చి ఒక రోజు వేతనం అందించిన పోలీసు శాఖను సిఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభినం దించారు. ఎంతో మంచి ఆశయంతో పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నందుకు అభినందించారు.

# ఆర్టీసీ బస్సులో విద్యార్థికి గుండెపోటు: కాపాడిన డ్రైవర్, సన్మానించిన ఎండి సజ్జనార్

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** బస్సులో గుండె నొప్పితో బాధపడుతున్న విద్యార్థికి సకాలంలో వైద్యసాయం అందించి మానవీయత చాటుకున్న తమ సిబ్బందిని టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది.

భైంసా డిపోనకు చెందిన కండక్టర్ గంగాధర్, అద్దె బస్సు డ్రైవర్ బి.గంగాధర్‌ను హైదరాబాద్ బస్‌భవన్‌లో బుధవారం ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండి విసి సజ్జన్నార్ ఘనంగా సన్మానించి నగదు బహుమతులను అంద ేజేశారు. ఈనెల 9న భైంసా నుంచి నిర్మల్‌కు వెళుతున్న బస్సులో ప్రయాణిస్తున్న 12 ఏళ్ల విద్యార్థి కిరణ్‌కు గుండె నొప్పి వచ్చింది. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ జి.గంగాధర్ అప్రమత్తమై బస్సును పక్కకు ఆపించారు. డ్రైవర్ బి.గంగాధర్‌తో కలిసి ప్రాథమిక చికిత్సను అందించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి విద్యార్థి ప్రాణాలు కాపాడిన ఇద్దరిని ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ ప్రశంసించారు. ఆపద సమయంలో సేవాతత్పరతను ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం గొప్ప విషయమని పేర్కొన్నారు.

ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు ఆపద సమయంలో తాము ఉన్నామని భరోసా కల్పిస్తుండటం అభినందనీయమని ప్రశంసించారు.

# తెలంగాణ వరదబాధితులకు పవన్ కల్యాణ్ కోటి విరాళం

## సిఎం రేవంత్‌ను కలిసి చెక్ అందించిన ఎపి డిప్యూటీ సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్11:** తెలంగాణ వరద బాధితులకు రూ.1కోటీ విరాళం అం దించిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలి పారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. పవన్ కల్యాణ్ తనను కలిశారని, వరద బాధితుల సహాయార్థం కోటీ రూపాయలను సిఎం రిలీఫ్ ఫండ్‌కు అందించారని తెలిపారు. జన సేనానికి తన తరఫున, తెలంగాణ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్య వాదాలు చెబుతున్నానని పేర్కొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల వరద బాధితుల కోసం వపన్ కల్యాణ్ రూ.6కోట్ల విరాళం ఇచ్చారు. ఏపీ సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.1 కోటీ,తెలంగాణ సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.1 కోటీ ఇచ్చారు. అలాగే ఏపీలో 400 గ్రామ పంచాయ తీలకు ఒక్కో పంచాయతీకి రూ.1 లక్ష చొప్పున ప్రకటించారు. మొత్తం రూ.6 కోట్లను ఆయన వరద బాధితుల సహాయార్థం అందించారు.

# ఎన్‌డిఎస్‌ఎ నివేదిక త్వరగా ఇవ్వడానికి ప్రయత్నించండి

## సమ్మక్క-సారక్క ప్రాజెక్టు చత్తీస్‌గఢ్ అనుమతిపై శ్రద్ధపెట్టాలి

## లష్కర్ నియామకాలను వేగవంతం చేయాలి

## నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబర్11,ప్రభాతవార్త:** మేడిగడ్డ సుందిళ్ళ అన్నారం ప్రాజెక్టులపై జాతీయ ఆనకట్టల భద్రతాప్రాధికారసంస్థ నుంచి తుది నివేదిక త్వరితగతిన తెప్పించడానికి అధికార యంత్రంగాం పూనుకోవాలని రాష్ట్రనీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎర్రమంజిల్ కార్యాల యంలో ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలంలో నిర్వహించాల్సి న పరీక్షలు నిర్వహించి తుది నివేదికను ఎన్‌డిఎస్‌ఏ నిపుణులకు సమర్పిం చాలని సూచించారు. సమ్మక్క-సారక్క ప్రాజెక్టు నష్టపరిహారం విషయంలో చత్తీస్‌ఘడ్‌నుంచి రావాల్సి న అనుమతులు వెంటనే పొందేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. చత్తీస్‌ఘడ్ ప్రభుత్వంతో సమ్మక్క సారక్కసాగర్‌లో ముంపుకు గురయ్యే ప్రాంతాలపై చర్చలు జరిపి ఒప్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల సలహాదారు ఆదిత్యాదాస్, ముఖ్య కార్యదర్శి రాహుల్‌బొజ్జ, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్‌జీవన్ పాటిల్ ఆర్అండ్ఆర్ కమిషనర్ కృష్ణారెడ్డి ఇఎన్‌సి అడ్మిన్‌అండ్ జనరల్ జి.అనిల్‌కుమార్, ఓఎం ఇఎన్‌సి నాగేందర్ రావు, ఇఎన్‌సి గజ్వేలు హరేరాం, సిఇలు రమణారెడ్డి, అజయ్‌కుమార్, విజయ్ భాస్కర్‌రెడ్డి లతో పాటు డిప్యూటి ఇఎన్‌సి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. చత్తీస్‌ఘడ్ నుంచి పొందాల్సి న అనుమతుల ప్రక్రియ మరింత వేగం చేయానలి అన్నారు. కేంద్రజల సంఘం లేవనెత్తిన అంశాలపై సత్వరమే నివృత్తిచేయాలని ఆయన సూచించారు. మార్చి 2025 వరకు సమ్మక్కసారక్క బ్యారేజి పూరినత చేస్తేకొత్త ఆరులక్షల ఆయకట్టు ఏర్పడుతందని ఉత్తమ్ అన్నారు.

ఆనకట్టల భద్రతకు అవసరమైన 1800మందఇఅ లష్కరులను నియించాలని సూచించారు. ఆర్థికశాఖ నుంచి అనుమతులు పొందాలని దీనికి ఆర్థిక కార్యదర్శి రామకృష్ణరావుతో కూడా మాట్లాడుతానని ఉత్తమ్ అన్నారు.

ప్రజాప్రతినిధుల విన్నపాలను వెంటనే స్పందించాలని క్షేత్రస్థాయిలో వారు ఉంటారు కనుక వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు వారి విధలు నిబద్దతో చేయానలి కోరారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం.. కవిత, ఇతర నిందితులు వర్చువల్‌గా కోర్టుకు హాజరు

**హైదరాబాద్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి ఐదున్నర నెలల పాటు తీహాడ్ జైల్లో వుండి ఇటీవలే బెయిల్‌పై విడుదలైన బిఆర్‌ఎస్ ఎంఎ ల్‌సి కవిత ఈ కేసులో బుధవారం నాడు ఢిల్లీలోని సిబిఐ ప్రత్యేక కోర్టుకు హైదరాబాద్ నుంచి వర్చువల్‌గా హాజ రయ్యారు. బెయిల్‌పై విడుదలయ్యాక ఆమె రెండవసారి వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. కవితతో పాటు ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా సహా ఇతర నిందితులు కూడా వారి వారి ప్రాంతాల నుంచి వర్చు వల్‌గా కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిబిఐ అధికారులు కోర్టుకు నేరుగా హాజరై లిక్కర్ స్కాంలో ఛార్జిషీట్‌లో కొన్ని అంశాలు స్పష్టంగా లేవని, వీటిని వారి వారి భాషలో అనువదించి ఇవ్వాలని నిందితుల తరపు న్యాయవాదులు కోరినందున వీటిని తాజాగా అందిస్తున్నామని తెలిపారు.



# ప్రజావాణికి 527దరఖాస్తులు

**హైదరాబాద్(బేగంపేట), సెప్టెంబరు 11,ప్రభాత వార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో బుధవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 527 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 80ధరఖాస్తులు,విద్యుత్ శాఖకు సంబంధించి 79ధరఖాస్తులు,మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 68దరఖాస్తులు,పంచాయితీ రాజ్ మరియూ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 63ధరఖాస్తులు,ఇతర శాఖలకు సంబంధించి 63 దరఖాస్తులు,ఇతర శాఖలకు సంబంధించి 237 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి. చిన్నారెడ్డి ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్యలు పాల్గొని ప్రజావాణికి వచ్చిన వారి నుంచి సమస్యలను తెలుసుకుని దరఖాస్తులను స్వీకరించారు.

# ఎంపి అనీల్‌కుమార్ నెల వేతనం విరాళం

**హైదరాబాద్,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు వరద బాధితులకు సహాయార్ధం ఒక నెల వేతనాన్ని సిఎం రిలీఫ్ ఫండ్‌కు ఎంపి అనిల్‌కుమార్ యాదవ్ అందించారు. సెక్రటేరియట్ లోని ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయంకు వెళ్ళి ఓఎస్‌డి వేములు శ్రీనివాస్‌కు చెక్కును బుధవారం అందించారు. రాష్ట్రంలో సర్వం కోల్పోయిన వరదబాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఎమ్మెల్యేలు,ఎంపిలు, ఎమ్మెల్సీలు విరాళాలు ప్రకటించిన రీతిలో వాణ్యిజ్యాపార సంస్థలు కూడా ముందుకు రావాలని ఆయన కోరారు. బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని తెలంగాణలో గడిల ప్రభుత్వం పోయి ప్రజాప్రభుత్వం ఉందని ఆయన బాధితులకు ఊరటకలిగించే ప్రకటన చేశారు.

# సంక్షేమ హాస్టళ్లలో కనీసవసతులు కల్పించాలి:కృష్ణయ్య



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సదస్సులో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, గుజ్జ కృష్ణ తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 11 ప్రభాత వార్త:** గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళలో సొంత భవనాలు లేక, కనీస వసతులు కరువైనాయని, పుడ్ ఫాయి జిన్‌తో 36 మంది విద్యార్థులు మృతి చెందారని, 800 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనారని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. 300 బిసి కళాశాలలకు సొంత భవనాలు లేవని, పాము కాటుకు విద్యార్థులు బలైవుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన బిసి యువజన సంఘం రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. గత 4 సంవత్సరాలుగా పేరుకుపోయిన 4,500 కోట్లు ఫీజుల బకాయిలను వెంటనే చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జిలను 1500 నుంచి 3 వేలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపకార వేతనాలు పెంపు న్యాయమైన డిమాండ్ అని దీన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని చెప్పారు. ఈ సదస్సుకు బిసి యువజన సంఘం నూతన అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ అధ్యక్షత వహించగా, సమన్వయ కర్తగా జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ వ్యవహరించగా, రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యానారాయణ, యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్, నాయకులు గోరిగె మల్లేష యాదవ్, నీల వెంకటేష్, గుజ్జ సత్యం, పగిళ్ళ సతీష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం ట్యాంక్‌బండ్‌పై జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న జి.చెన్నయ్య

# వర్గీకరణపై 'సుప్రీం'తీర్పునకు వ్యతిరేకంగా ధర్నా

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 11 ప్రభాత వార్త:** ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, క్రీమిలేయర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మాల, మాల ఉపకులాలకు చెందిన ఆనేక మంది బుధవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఢిల్లీలోనూ, వివిధ రాష్ట్రాలలో వేలాది మంది చమార్‌లు, వివిధ పార్టీల నేతలు చేపట్టిన ధర్నాలకు సంఘీభావంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వ ర్యంలో ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జి.చెన్నయ్య మాట్లాడుతూ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ వ్యతిరేకమైనదని, రాజ్యాంగంలో ఆర్టికల్ 341ని పరిగణంలోకి తీసుకోకుండా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఇది బిజెపి తీర్పు అని ఆరోపించారు. తక్షణమే ఈ తీర్పును రద్దు చేయాలని, అలాగే క్రీమిలేయర్‌ను కూడా రద్దుచేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పెడచెవిన పెడితే వచ్చే ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్, టిడిపి పార్టీలను బొందపెడతామని ఆయన హెచ్చరించారు. ఈ ధర్నాలో పోరాట సమితి నాయకులు చెరుకు రాంచందర్, బూర్గుల వెంకటేశ్వర్లు, గోపాజు రమేష్, జంగా శ్రీనివాస్, ఆవుల సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ సారధ్యంలో కాంగ్రెస్ సంస్థాగత అభివృద్ధి

## హనుమంతరావును కలిసిన టిపిసిసి అధ్యక్షుడు



**హైదరాబాద్, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త:** టిపిసిసి రాష్ట్ర నూతన అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ సారధ్యంలో కాంగ్రెస్ మరింత సంస్థాగతంగా బలోపేతం అవుతుందని పిసిసి మాజీ అధ్యక్షుడు మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. మాజి ఎంపి వి.హనుమంతరావును మర్యాదపూర్వకంగా టిపిసిసి నూతన అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ బిసిల పక్షపాతి అని పార్టీలో బిసిలకు పెద్దపీట వేసిందని విహెచ్ అన్నారు. టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడుగా నియమితులైన మహేశ్‌కుమార్ బాగ్‌అంబర్‌పేటలోని విహెచ్ ఇంటికి రాగా అక్కడ సందడి నెలకొంది. హనుమంతరావు నూతన అధ్యక్షుడిని శాలువతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి, శంభుల శ్రీకాంత్ లక్ష్మణ్‌యాదవ్, జ్ఞానేశ్వర్, నారాయణస్వామి, లక్‌పతియాదవ్, గరిగంటి రమేష్‌రాంబాబు, పులి జగన్, కృష్ణా గౌడ్ ప్రభాకర్‌షేక్ జమీర్, కోటం అనిల్, రావుల సుధాకర్ పాల్గొన్నారు.

# ప్రజల భవిష్యత్తు ఆరోగ్య అవసరాల కోసమే హెల్త్ ప్రొఫైల్

## రాష్ట్రంలోని ప్రతి గడపకూ వెళ్లి డిజిటల్ రూపంలో నమోదు చేయాలి

## పబ్లిక్ హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనపై సమీక్ష సమావేశంలో మంత్రి దామోదర

**హైదరాబాద్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ఆరోగ్య అవసరాలను దృష్టిలో పెట్టుకుని పబ్లిక్ హెల్త్ ప్రొఫైల్‌ను రూపొందించాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 83.04 లక్షల కుటుంబాలలోని ప్రతీ గడపకూ తిరిగి హెల్త్ ప్రొఫైల్‌ను డిజిటల్ రూపంలో యాప్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. బుధవారం పబ్లిక్ హెల్త్ ప్రొఫైల్‌పై మంత్రి దామోదర అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డా. క్రిస్టినా, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్వి కర్ణన్, ఆరోగ్యశ్రీహెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవో విశాలాచ్చి, డీఎంఈ డా.వాణి, టివివిపి కమిషనర్ డా.అజయ్, రాష్ట్రంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రతినిధులు మాట్లాడుతున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలో హెల్త్ ప్రొఫైల్ ఆప్ ఇండివిద్యుయల్స్ ఇన్ ద ఫ్యామిలీ అనే కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతీ గడపకు తిరిగి ఆ కుటుంబ సభ్యుల హెల్త్ ప్రొఫైల్‌ను డిజిటల్ రూపంలో యాప్‌లో నమోదు చేయాలనీ, ఇందులో భాగంగా పర్సనల్ డిటెయిల్స్, హెల్త్ హిస్టరీ రికార్డులను ఇందులో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఆశ ఏఎన్ఎంలు గ్రామీణ ప్రాంతంలోని ప్రతీ గడపకు వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులు ఇచ్చిన సూచనలు, సలహాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. వారు ఇచ్చిన సూచనలు, సలహాలను నోట్ చేసుకోవాలని మంత్రి దామోదర అధికారులను ఆదేశించారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలకు గాజులు,చీరలు పంపుతా

## దమ్ముంటే రాజీనామా చేయాలి: ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్11:** బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇటీవల పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు తీర్పును ఇచ్చిన విషయం తెలిసిందే. కాగా, కోర్టు తీర్పుపై పార్టీ మారిన ఎమ్మెల్యేలు స్పందించిన తీరును బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఖండించారు. అలాగే వారికి చీరలు,గాజులు పంపు తున్నాను అని బుధవారం నాడు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సం దర్భంగా చీరలు, గాజులను మీడియా ముందు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పార్టీ మారిన నలుగురు ఎమ్మెల్యేలకు దమ్ముంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని కౌశిక్‌రెడ్డి సవాల్ విసిరారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పూటకో పార్టీ మారు తున్నారని, అతన్ని పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు రిజక్ట్ చేశారని, త్వరలో దానం శాశ్వతంగా మాజీ ఎమ్మెల్యేగా నిలిచిపోతారని చెప్పుకొచ్చారు. కడియం శ్రీహరి కూడా చీటర్ అని, ఆయనకు ఉప ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కదని జోస్యం చెప్పారు. హైకోర్టు తీర్పుతో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాటలు మారుస్తు న్నారని,ఆయన నకిలీ గాంధీగా మారిపోయాడని, ఇంకా బిఆర్ఎస్ పార్టీలో ఉంటే తెలంగాణ భవన్‌కు రావాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సవాల్ విసిరాడు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలు ప్రతిని ధ్యం వహిస్తున్న 10 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు అనివార్యమని పేర్కొన్నారు. ఫిరాయింపులపై అసెంబ్లీ వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్‌బాబు గట్టి వైఖరి తీసుకోలేదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద విమర్శించారు. శ్రీధర్‌బాబు నిష్క్రియాపరత్వం వల్ల అసెంబ్లీ గౌరవం తగ్గడమే కాకుండా చట్టబద్ధత దెబ్బతింటుందని వాదించారు. పార్లమెంట్ పద్ధతులను ఉల్లంఘించి బిఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన అరెకపూడి గాంధీని పిఏసీ కమిటీ చైర్మన్‌గా ప్రతిపాదించడాన్ని వారు ప్రశ్నించారు.



# యాదాద్రి విద్యుత్ కేంద్రంలో సింక్రనైజేషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో కీలకమైన సింక్రనైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ కేంద్రంలోని 800 మెగావాట్ల రెండో యూనిట్‌కు బుధవారం సింక్రనేజేషన్ ప్రక్రియను అధికారులు నిర్వహించారు. ఇందులో భాగంగా యూనిట్‌కు సంబంధించిన జనరేటర్‌ను విద్యుత్ సరఫరా చేసేందుకుగాను గ్రిడ్‌కు అనుసంధానం చేసి పరీక్షించారు. జనరేటర్ నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్ డ్రిడ్ ఫ్రీక్వెన్సీ, వోల్టేజీ,ఫేజ్ యాంగిల్స్‌తో సరిచూసుకున్నారు. ప్రధానంగా ఎలక్ట్రికల్, మెకానికల్, కంట్రోల్ యూనిట్లు తదితర విభాగాలు విద్యుత్ ఉత్పత్తి చేసే విషయమై పరీక్షించారు. కాగా 5 యూనిట్లతో ఒక్కొక్కటి 800 మెగావాట్ల చొప్పున మొత్తం 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణానికి 29,965 కోట్ల రూపాయల మేర వ్యయం అవుతుందని అంచనా. అయితే ఈ కేంద్రం నిర్మాణం పనుల్లో జాప్యం కాంఇంగా ప్రస్తుతం అంచనా వ్యయం 34,543 కోట్ల రూపాయలకు చేరింది. నిర్మాణ పనుల్లో భాగంగా 27,486 కోట్ల రూపాయల చొప్పున ఇంత వరకూ ఖర్చయింది.

# చీరలు, గాజుల వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్ నేతలు

## మహిళలను చులకన చేసిన పాడికౌశిక్‌రెడ్డికి'చెప్పు'తో సమాధానం: బండ్రు శోభరాణి

## ఆలోచనల్లో మార్పులు రావాలి చీరలు, గాజులేంది: వి.హనుమంతరావు

**హైదరాబాద్, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి పార్టీఫిరాయింపు ఎమ్మెల్యలకు చీరలు గాజుల పంపుతామని అనడం దుమారం రేపుతున్నది. కాంగ్రెస్ మహిళా నేతలతోపాటు వి.హనుమంతరావు ఆలోచవిధానాలు మారాలని హితోక్తులు పలుకుతూ నిరసనలు వ్యక్తంచేశారు. చీరగాజుల ప్రకటనపై గాంధీ భవన్‌లో బుధవారం మాట్లాడిన కాంగ్రెస్ నేతల అభిప్రాయాలు ఇలా ఉన్నాయి. మహిళలను చులకనచేసి మాట్లాడే ముందు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రుశోభారాణి తన కాలి "చెప్పు"ను చూపుతూ హెచ్చరించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ మహిళలు చాకలి ఐలమ్మ,ఆరుట్ల కమల పోరాట వారసుల మని అన్నారు.పాడికౌశిక్‌రెడ్డి చీరలు గాజులు పంపాలని అనుకుంటే మొదటి కెసిఆర్‌కు పంపాలని ఆమె సలహా ఇచ్చారు.పాడి కౌళిక్‌రెడ్డి మీద పోలీసులకు ఫిర్యాదు చేస్తామని ఆయనపై చర్యలు తీసుకోవాలని శోభ కోరారు. సుమోటోగా తీసుకొని విచారణకు పిలవాలని మహిళా కమీషన్‌కు ఆమె విజ్ఞప్తి చేశారు. స్పీకర్ కౌశిక్‌ను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయాలని చెప్పారు. పిసిసి మాజీ అధ్యక్షుడు మాజీ ఎంపి వి.హనుమంతరావు మాట్లాడుతూ పురుషాధిక్యత ఆలోచన విధానం నుంచి మార్పురావాలని పాడికౌశిక్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు గాజులు చీరలు పంపించడం అనేది మహిళలను కించపరచడమే అన్నారు. టిడిపి,కాంగ్రెస్ ఎమ్మెల్యేలను మీరు తీసుకొన్న రోజు గవర్నర్‌ను కలిసేందుకు వెళ్ళితే నన్ను అరెస్టుచేశారు. నా సెక్యూరిటీ తొలగించారని ఆయన ఆరోపించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత మాట్లాడుతూ పాడికౌశిక్‌రెడ్డి పతివ్రత శిరోమణి లీడర్ అన్నట్లు మాట్లాడుతున్నారని మహిళలను అగౌరవపరిస్తే చెప్పుదెబ్బలు పాలు కాకతప్పదని ఆమె హెచ్చరించారు. పిసిసి అధికార ప్రతినిధి భవానిరెడ్డి మాట్లాడుతూ కౌశిక్‌రెడ్డి ఒక బుడర్‌ఖాన్ అని ఎకసెక్కాలు చేశారు. మహిళలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.మరో అధికార ప్రతినిధి సంధ్యారెడ్డి మావి వంటచేసే చేతులు అనుకుంటున్నావు పాడే కడుతాం అని హెచ్చరించారు.



# వక్ఫ్ భూబాధితుల సమస్యల పరిష్కారానికి కృషి: డికె అరుణ




వక్ఫ్ బోర్డు భూబాధిత రైతుల సమావేశంలో మాట్లాడుతున్న జెపిసి సభ్యురాలు, ఎంపి డికె అరుణ

**జహీరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వక్ఫ్ భూబాధితుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని జాయింట్ పార్లమెంట్ కమిటీ సభ్యురాలు, మహబూబ్ నగర్ ఎంపి డీకే అరుణ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలోని నిర్వహించిన వక్ఫ్ భూబాధితులతో ముఖాముఖి సమావేశంలో డికె అరుణ పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి జెపిసి కమిటీకి తనకు వినతులు అందాయని,సమస్యపరిష్కారానికి జెపిసి కమిటి త్వరలోనే హైద్రాబాద్ రానున్నట్లు పేర్కొన్నారు.

**వక్ఫ్ భూముల పరిష్కారానికి వక్ఫ్ బిల్లు:** దేశంలోని ఆయా ప్రాంతాల్లో వక్ఫ్ భూముల వల్ల నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఎన్డీయే ప్రభుత్వం గత పార్లమెంట్ సమా వేశంలో వక్ఫ్ అమెండ్‌మెంట్ బిల్లు తీసుకు వచ్చిందని గుర్తు చేశారు. సమస్యపై సుదీర్ఘంగా అధ్యాయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం జెపిసి నియమించిందన్నారు. జెపిసి సమితి దేశంలోని అన్ని ప్రాంతాలలో పర్యటించి రైతుల నుంచి సమస్యలను తెలుసుకుంటుందని పేర్కొన్నారు. వక్ఫ్ భూ బాధితులలో అన్ని మతాల, కులాల వర్గాల వారు ఉన్నారని గుర్తు చేశారు. సమావేశంలో డిసిసిబి మాజీ చైర్మన్ యం జైపాల్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, న్యాయవాదులు వీరారెడ్డి, సావిల్, సిపిఎం నాయకులు బి రామచందర్, రైతు హక్కుల సాధన సమితి కన్వీనర్ పి వెంకటేశ్వర్‌రెడ్డి, రైతులు పి చంద్రశేఖర్‌రెడ్డి, మొగుడంపల్లి మండల మాజీ జడ్పీటిసి సభ్యులు విజయ మోహన్‌రెడ్డి, ఆయా గ్రామాల వక్ఫ్ భూబాధిత రైతులు పాల్గొన్నారు.

# గురుగావ్‌జిల్లా కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకుడిగా చామల కిరణ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త:** హర్యానా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురుగావ్ జిల్లా పరిశీలకుడిగా భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి బుధవారం సందర్శించారు. గురుగావ్ జిల్లా బాద్షాపూర్ అసెంబ్లీ నియో జకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి వర్ధన్ యాదవ్ నామి నేషన్ ప్రక్రియలో ఆయన పాల్గొన్నారు. రాబోయే ఇరువై రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి ఇక్కడి ప్రజలకు సంక్షేమం అభి వృద్ధిని రుచిచూపెడుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే రీతిలో కార్యాచరణ ఉండబోతుందని కిరణ్ కుమార్‌రెడ్డి వివరించారు. ప్రత్యర్థి విధా నాలను ధీటుగా ఎదుర్కొంటూ ప్రచార కార్యక్ర మాలు చేపట్టడానికి కార్యాచరణ తెలిపారు. వర్ధన్ యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందించి కిరణ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు ఇస్తామన్న బోనస్ వట్టి బోగస్

## మాటల గారడీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## హైదరాబాద్ ఇమేజ్‌ను పాడు చేసిన సిఎం: హరీష్‌రావు



బుధవారం నర్సాపూర్‌లో మీడియాతో మాట్లాడుతున్న హరీష్‌రావు, ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

**నర్సాపూర్, సెప్టెంబర్ 11. ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడిచిన ఇచ్చిన హామీలు నేరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫల మైందని, ప్రజల దృష్టిని మరల్చేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రా పేరిట డ్రామా ఆడుతున్నాడని ఎమ్మెల్యే తన్నీర్ హరీష్‌రావు అన్నారు. బుదవారం నర్సాపూర్ లోని ఎమ్మెల్యే సునీతారెడ్డి నివాసంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిందన్నారు. మాటల గారడీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు వరి ధాన్యానికి అదనంగా ఇస్తామన్న బోనస్ బోగస్ అయ్యిందని ఏద్దేవా చేశారు.కేంద్రప్రభుత్వం నుండి వచ్చిన ఉపాధీ హామీ పథకం 80 కోట్ల నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం దారి మళ్ళించిందని మండిపడ్డారు. 9 నెలల రేవంత్‌రెడ్డి పాలనలో పింఛన్‌లు రెండు నెలలు బకాయి ఉందన్నారు. 4 వేల పింఛన్లు ఇస్తామని ఇంతవరకు అతీగతీ లేదన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, కోఆప్షన్ సభ్యులు మన్సూర్, నర్సాపూర్‌మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్, మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, బిఆర్ఎస్ నాయకులు సంతోష్‌రెడ్డి, సత్యంగౌడ్, వెంకట నర్సింగరావు, ఎర్రొళ్ళ శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షులు బోగ శేఖర్, మాజీ జడ్పిటీసి బాబ్య నాయక్, పంబళ్ళ బిక్షపతి,పంబళ్ళ రాంచందర్, బాల్‌రెడ్డి, రమణ గౌడ్,హరికృష్ణ, గోవర్ధన్‌రెడ్డి, యాదాగౌడ్, జ్ఞానేశ్వర్‌గుప్త, షేక్‌హుస్సెన్, రింగుల ప్రసాద్,సూరారం నర్సింలు, జితేందర్‌రెడ్డి తదితరులున్నారు.

## బర్త్‌డే పార్టీలో మందు, విందు, హుక్కా, గంజాయి..

# టిఎన్‌జిఓ కాలనీలో పార్టీపై పోలీసుల దాడి

## 40గ్రాముల గంజాయి స్వాధీనం, డ్రగ్ పాజిటీవ్ వచ్చిన ముగ్గురి అరెస్టు, 12 మంది యువకులు, ఆరుగురు యువతులపై కేసు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** ఐటి కారిడార్ నడిబొడ్డున పుట్టిన రోజు వేడుక పేరుతో పార్టీ ఏర్పాటు చేసిన కొంతమంది గంజాయి, హుక్కా, మద్యంతో వేడుక చేసుకుం టున్నట్లు సమాచారం అందుకున్న ఎస్ఓటీ, గచ్చిబౌలి పోలీసులు దాడులు చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఐటి కారిడార్ పరిధిలోని టిఎన్‌జీఓ కాలనీ ఫేజ్-1లో గల అలాయ్‌భలాయ్ చౌరస్తా వద్ద ఉన్న లక్ష్మి అనే మహిళ ఇంటిలో గత రెండు సంవత్సరాలుగా రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో పనిచేస్తున్న చరణ్, వినీల్, శివశంకర్‌లు అద్దెకు ఉంటున్నారు. వీరికి రాధా అనే స్నేహితుడు ఉండగా, అతని ద్వారా రైల్వేలో పనిచేసే ఆదిత్య అనే యువకుడు పరిచయం అయ్యాడు. ఆదిత్య పుట్టిన రోజు వేడుక మంగళవారం టిఎన్‌జీఓ కాలనీలో వీరు నివాసం ఉంటున్న ఇంట్లో ఏర్పాటు చేశారు. ఈ పార్టీలో మొత్తం 12మంది యువకులు, 6గురు యువతులు పాల్గొన్నారు. కాగా పార్టీలో గంజాయి, డ్రగ్స్ సేవిస్తున్నట్లు సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్ఓటీ, గచ్చిబౌలి పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఇంట్లో 40 గ్రాముల డ్రై గంజాయి స్వాధీనం కావడంతో పాటు హుక్కా పాట్స్, మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బర్త్‌డే పార్టీలో పాల్గొన్న మొత్తం 18మందికి డ్రగ్స్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించగా, అందులో ఆదిత్య, వీరపనేని వరుణ్, సాయిప్రవీణ్‌లకు డ్రగ్ పాజిటీవ్ రావడంతో వీరిని పోలీసులు అరెస్టు చేశారు. మిగిలిన 15మందిపై న్యూసెన్స్ కేసులు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు. కాగా వరుణ్ గంజాయిని దూల్‌పేట నుంచి కొనుగోలు చేసి తీసుకువచ్చినట్లు విచారణలో వెల్లడించాడు. మొత్తం 50 గ్రాముల గంజాయిని తీసుకురాగా, 10 గ్రాములు సేవించారు. మిగిలిన 40 గ్రాములను పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. పట్టుబడిన వారిలో పలువురు జూనియర్ ఆర్టిస్టులు, ప్రైవేటు ఉద్యోగులు ఉన్నారు. ఈ మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి, మద్యం బాటిళ్లు, డ్రగ్‌పాజిటీవ్‌తో అరెస్టయిన యువకులు

12-9pg10.qxd:12-9pg10.qxd 01/01/01 8:04 AM Page 1





# ఛాంపియన్స్ ట్రోఫీకి 8 జట్లు ఖరారు

## భారత్, పాక్ మధ్య మ్యాచ్ సందిగ్ధం

## ఫస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో టీమిండియా ఢీ

**ఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో పాల్గొనే టీమ్‌లు ఖరారయ్యాయి. ఈ ట్రోఫీ కోసం ఎనిమిది జట్లు నిర్ధారించబడ్డాయి. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఇండియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించాయి. ఫిబ్రవరి 19న టోర్నీ ప్రారంభం కానుంది. అయితే భారత్ జట్టు పాకిస్థాన్‌తో ఆడుతుందా లేదా అనేది ఇంకా ప్రశ్నార్థకంగానే ఉంది. ఈ ఎనిమిది జట్లలో ఆరు ప్రంచ కప్‌లు గెలిచిన రెండు టీమ్‌లు లేకపోవడం గమనార్హం. ఈ రెండింటిలో వెస్టిండీస్, శ్రీలంకక జట్లు ఉన్నాయి. ఇప్పటికే రెండు టీమ్‌లు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించ లేదు. పాకిస్థాన్ వెళ్లి అక్కడ ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడే పరిస్థితి టీమిండియాకు లేదు. ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదం నెలకొన్న దృష్ట్యా పాక్‌లు వెళ్లి అక్కడ మ్యాచ్ ఆడేందుకు భారత్ సర్కార్ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదు. ఇదే సమయంలో ఇప్పటికే ఈ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చేందుకు పాకిస్థాన్ పూర్తి స్థాయిలో సన్నాహాలు చేసింది. ఈ నేపథ్యంలో ఒక వేళ భారత్ జట్టు పాకిస్థాన్‌కు వెళ్లపోయినా, టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించకపోయినా శ్రీలంకకు అవకాశం దక్కుతుంది. అయితే ప్రస్తుతం అనర్హులుగా ఉన్న శ్రీలంక, వెస్టిండీస్ జట్లకు ఐసీసీ నిబంధన కలిసి వచ్చే అవకాశం కూడా ఉంది. వన్ డే ఇంటర్నేషనల్ (ఒడిఐ) ప్రపంచ కప్-2023 టోర్నమెంట్‌లో టాప్ 8లో స్థానం సంపాదించడం తప్పనిసరి. కానీ ఈ రెండు జట్లు టాప్ 8లో లేవు. శ్రీలంక పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉండగా, వెస్టిండీ్ టీమ్ 2023 వన్డే ప్రపంచ కప్‌కు అర్హత సాధించ లేదు. ఛాంపియన్స్ ట్రోఫీ నుండి శ్రీలంక జట్టు తొలిసారి నిష్క్రమించింది. గత సీజనులో కూడా వెస్టిండీస్ జట్టు అర్హత సాధించ లేదు. కానీ ఈ టోర్నీలో ఆఫ్ఘనిస్థాన్ జట్టు తొలి సారి ఆడనుంది. వన్డే ప్రపంచ కప్‌లో ఆఫ్ఘనిస్థాన్ జట్టు 6వ స్థానంలో నిలిచిలింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీలో ఆఫ్ఘనిస్తాన్‌కు చోటు దక్కింది. దక్షిణాఫ్రికా తొలిసారి ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. 1998లో వెస్టిండీస్‌ను ఓడించి విజయం సాధించింది. తదుపరి 2000లో న్యూజిలాండ్, 2002లో శ్రీలంక -భారత్ జాయింట్ విన్నర్స్‌గా, 2004లో వెస్టిండీస్, 2006-2009లో ఆస్ట్రేలియా, 2013లో భారత్, 2017లో పాకిస్థాన్ టైటిల్ గెలిచాయి. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఇండియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా2025 ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించాయి. భారత్ గ్రూప్‌లో పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు కూడా ఉన్నాయి. తొలి మ్యాచ్ భారత్, బంగ్లాదేశ్ మధ్య ఫిబ్రరి 20న జరగనుంది. ఇక మార్చి 1వ తేదీన షెడ్యూల్ ప్రకారం ఇండియా పాకిస్థాన్ హై వోల్టేజీ మ్యాచ్ జరగనుంది.



## కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో..

# నైట్ రైడర్స్ జయభేరి

### లూయిస్ కింగ్స్‌పై 4 వికెట్ల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో సెయింట్ లూయిస్ కింగ్స్‌పై 4 వికెట్ల తేడాతో ట్రిన్‌బాగో నైట్ రైడర్స్ జయభేరి మోగించింది. సొంత మైదానంలో తొలుత బ్యాటింగ్ చేసిన లూయిస్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. ఈ లక్ష్య సాధనలో నైట్ రైడర్స్ 19.1 ఓవర్లలో 6 వికెట్ల తేడాతో 189 పరుగులు చేసి విజయం సాధించింది. నైట్ రైడర్స్ తరపున వెస్టిండీస్ విధ్వంసక బ్యాటర్ కీరన్ పోలార్డ్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. సిక్సర్ల వర్షం కురిపిస్తూ ప్రత్యర్థులకు చుక్కలు చూపించాడు. కేవలం 19 బంతుల్లోనే 52 పరుగులు సాధించి సత్తా చాటాడు.

కరేబియన్ ప్రీమియర్ లీగ్ (సీపీఎల్)-2024లో భాగంగా సెయింట్ లూసియా కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో పోలార్డ్ తుఫాన్ న్నింగ్స్‌తో అదరగొ ట్టాడు. కాగా సీపీఎల్ తాజా ఎడిషన్‌లో పోలార్డ్ ట్రిన్‌బాగో నైట్ రైడర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఓపెనర్లు, కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ 26 బంతుల్లో 34 పరుగులు, జె చార్ల్స్ 14 బంతుల్లో 29 పరుగులు చేసి శుభారంభం అందించగా, రోస్టన్ చేజ్ హాఫ్ సెంచరీతో రాణించారు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన చేజ్ 40 బంతుల్లో 56పరుగులతో అజేయంగా నిలిచాడు. అతడికి తోడు భను క రాజపక్స 29బంతుల్లో 33పరుగులు చేసి ఫర్వాలేద నిపించాడు. ఫలితంగా లూసియా కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 187 పరుగులు సాధించింది. ట్రిన్‌బాగో బౌలర్లలో సునీల్ నరైన్, వకార్ సలామ్‌ఖీల్ రెండేసి వికెట్లు తీయగా, టెర్రాన్స్ హిండ్స్, పోలార్డ్ తలా ఒక వికెట్ పడగొట్టారు. ఈ క్రమంలో లూసియా కింగ్స్ విధించిన లక్ష్య ఛేదనకు దిగిన ట్రిన్‌బాగోకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్లు జేసన్ రాయ్ 15 బంతుల్లో 16 పరుగులు, సునీల్ నరైన్ 8 బంతుల్లో 14 పరుగులతో విఫలమయ్యారు. అయితే వన్‌డౌన్ బ్యాటర్ షకెరె పారిస్ 33 బంతుల్లో 57 పరుగులతో రాణించి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. మిగిలిన వాళ్లలో నికోలస్ పూరన్ 17 పరుగులు, కేసీ కార్టీ 15 పరుగలతో పూర్తి నిరాశపరచగా, పోలార్డ్ రంగంలోకి దిగిన తర్వాత సీన్ మొత్తం మారిపోయింది. ప్రత్యర్థి జట్టు బౌలర్లను ముప్పు తిప్పలు పెడుతూ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఏడు సిక్సర్ల సాయంతో 19 బంతుల్లో 52 పరుగులు చేసి జేయంగా నిలిచాడు. 19వ ఓవర్లోనే నాలుగు సిక్సర్లు బాది జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఇక ఆఖరి ఓవర్‌లో అకీల్ హోసెన్ ఫోరు బాదడంతో మరో 5 బంతులు మిగిలి ఉండగానే ట్రిన్‌బాగో గెలుపు ఖాయమైంది. లూయిస్ కింగ్స్‌పై 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరిసిన పోలార్డ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు..

# బుచ్చిబాబు టోర్నీలో.. జోరు కొనసాగిస్తున్న హైదరాబాద్

### ఛత్తీస్‌గఢ్ ముందు 518 పరుగుల భారీ లక్ష్యం

**ఢిల్లీ:** ఆలిండియా బుచ్చిబాబు ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్టు తమ జోరు కొనసాగిస్తోంది. చెన్నైలో చత్తీస్‌గఢ్ జట్టుతో జరుగుతున్న ఫైనల్లో హైదరాబాద్ ప్రత్యర్థి జట్టుకు 518 పరుగుల భారీ విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. మ్యాచ్ మూడో రోజు హైదరాబాద్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 70.2 ఓవర్లలో 281 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ నాహుల్ సింగ్ 68 పరుగులు, 8 ఫోర్లు, 2 సిక్స్‌లు, రాహుల్ రాధేశ్ 41 పరుగులు, 4 ఫోర్లు, 1 సిక్స్‌తో రాణించారు. చత్తీస్‌గఢ్ బౌలర్ జీవేశ్ 6 వికెట్లు పడగొట్టాడు. అంతకు ముందు చత్తీస్‌గఢ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 70.2 ఓవర్లలో 181 పరుగులకు ఆలౌట్ కావడంతో హైదరాబాద్‌కు 236 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. హైదరాబాద్ బౌలర్లలో అనికేత్‌రెడ్డి 4 వికెట్లు తీయగా, రోహిత్ నాయుడు, తనయ్ త్యాగరాజన్‌లకు తలో 3 వికెట్ల చొప్పున లభించాయి. హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 118.4 ఓవర్లలో 417 పరుగులు చేసింది. రోహిత్ రాయుడు155 పరుగులు, 8ఫోర్లు, 8 సిక్స్‌లతో భారీ సెంచరీ సాధించాడు. అభిరత్ 85 పరుగులు, 10 ఫోర్లు, 1 సిక్స్, రాహుల్ రాధేశ్ 48 పరుగులు, 7ఫోర్లు చేసి ఆకట్టుకున్నారు. ఇక తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నీ ఆరంభ మ్యాచ్‌లలో టీమిండియా స్టార్లు శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం శ్రేయస్, సర్ఫరాజ్ దులీప్ ట్రోఫీతో బిజీగా ఉండగా, సూర్య, ఇషాన్ గాయాల బారిన పడ్డారు.



# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పైకి రోహిత్, కోహ్లీ, జైస్వాల్

### ఆడకపోయినా మెరుగుపడిన ర్యాంకింగ్స్!

**ఢిల్లీ:** టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పలువురు టీమిండియా ప్లేయర్లు తమ స్థానాన్ని మెరుగుపరచుకున్నారు. ఈ వారం ర్యాకింగ్స్‌లో శ్రీలంక ఆటగాళ్లు భారీగా ర్యాకింగ్స్‌ను మెరుగుపర్చుకున్నారు. తాజా ర్యాంకింగ్స్‌లో భారీ లబ్ధి పొందిన లంక ప్లేయర్లలో పథుమ్ నిసాంక ముందు వరుసలో ఉన్నాడు. ఈ టెస్ట్ ర్యాంకింగ్స్‌కు సంబంధించి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) బుధారం ప్రకటించింది. ర్యాంకింగ్స్‌లో భారత్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ తలో స్థానాన్ని మెరుగుపరుచుకున్నారు. ఈ ముగ్గురు తాజా ర్యాకింగ్స్‌లో 5, 6, 7 స్థానాలకు ఎగబాకారు. గత కొంతకాలంగా భారత్ టెస్ట్ క్రికెట్ ఆడనప్పటకీ ఈ ముగ్గురి ర్యాంకింగ్స్ మెరుగుపడటం గమనార్హం. వీరితో పాటు, టాప్-10లో ఉస్మాన్ ఖ్వాజా, మొహమ్మద్ రిజ్వాన్, ఖర్నస్ లబూషేన్ కూడా తో స్థానం మెరుగుపర్చుకుని 8, 9, 10 స్థానాలకు ఎదిగారు. అలాగే జో రూట్, కేన్ విలియమ్సన్, డారిల్ మిచెల్, స్టీవ్ స్మిత్ టాప్-4 బ్యాటర్లుగా కొనసాగుతున్నారు. ఇక ఈ వారం ర్యాంకింగ్స్‌లో లంక ప్లేయర్లు తమ స్థానాలను మెరుగుపరుచుకున్నారు. ఇంగ్లండ్‌తో మూడో టెస్టులో సత్తా చాటిన ధనంజయ డిఇసిల్వ మూడు స్థానాలు మెరుగుపర్చుకుని 13వ స్థానానికి, అదే టెస్టులో రాణించిన కమిందు మెండిస్ ఆరు స్థానాలు పైకి ఎగబాకి 20వ స్థానానికి చేరకున్నారు. తాజా ర్యాంకింగ్స్‌లో పై పైకి ఎగబాకిన లంక ఆటగాళ్లలో పథుమ్ నిసాంక ముందు వరుసలో ఉన్నాడు. ఇంగ్లండ్‌తో మూడో టెస్టు సెకండ్ ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసిన నిసాంక ఏకంగా 42 స్థానాలు మెరుగుపర్చుకుని 39వ స్థానానికి ఎగబాకాడు. కాగా టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లోనూ లంక ఆటగాళ్లు భారీగా లబ్ధి పొందారు. మిలన్ రత్నాయకే 26వ స్థానం, విశ్వ ఫెర్నాండో 13, లహీరు కుమార 10 స్థానాలు మెరుగుపర్చుకుని 85, 31, 32 స్తానాలకు ఎగబాకారు. ఇక ఈ విభాగంలో రవిచంద్రన్ అశ్విన్, జోష్ హాజిల్‌వుడ్, జస్ప్రిత్ బుమ్రా టాప్-3లో కొనసాగుతున్నారు. భారత్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా 7వ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ హ్యాట్రిక్

### మలేసియాపై గ్రాండ్ విక్టరీతో సెమీ ఫైనల్స్

**ఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ-2024లో భారత్ హాకీ జట్టు హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది. ఈ టోర్నీలో ఇప్పటికే వరుసగా రెండు మ్యాచ్‌లు నెగ్గిన టీమిండియా, బుధవారం మలేషియాతో తలపడింది. ఈ మ్యాచ్‌లో ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం చలాయించిన భారత్ 8-1 తేడాతో భారీ విక్టరీ కొట్టింది. ఈ విజయంతో భారత్ సెమీ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లోఓ రాజ్‌కుమార్ పాల్ హ్యాట్రిక్ గోల్స్ చేశాడు. అతడు తొలి మూడు క్వార్టర్స్‌లో అదరకొట్టాడు. రాజ్‌కుమార్ 3వ నిముషం, 25వ నిముషం, 33వ నిముషం బంతిని నెట్స్‌లోకి పంపాడు. అత్యుత్తమ ఆట తీరుతో ఈ విజయంలో రాజ్‌కుమార్ కీలక పాత్ర పోషించాడు. ఇక పెనాల్టీ కార్నర్ ద్వారా అరజీత్ సింగ్ హుందాల్ 6వ నిముషం, 39వ నిముషంగా రెండు గోల్స్‌తో ఆకట్టుకున్నాడు. జుగ్‌రాజ్ సింద్ 7వ నిముషంలోను, హర్మన్ ప్రీత్ సింగ్ 22వ నిముషం, ఉత్తమ్ సింగ్ 40వ నిముషంలో ఒక్కో గోల్స్‌తో రాణించారు. మరోవైపు గత ఏడాది రన్నర్స్ మలేషియా ఇప్పటి వరకూ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండింటిలో ఓటమి చెందగా, మరొటి డ్రా చేసుకుంది. దీంతో మలేషియా సెమీ ఫైనల్స్ ఆశలు సంక్లిష్టంగా మారాయి. మలేషియా చివరి రెండు మ్యాచ్‌ల్లో జపాన్, కొరియాను ఢీకొట్టనుంది. కాగా ఇదే టోర్నమెంట్‌లో భారత్ తొలి మ్యాచ్‌లో చైనాపై 3-0, రెండో మ్యాచ్‌లో జపాన్‌పై 5-1 తేడాతో నెగ్గింది. ఇక ఈ టోర్నీలో భారత్ తదుపరి మ్యాచ్‌లు కొరియాతో ఈ నెల 12న, పాకిస్థాన్‌తో 14న ఆడనుంది.

## వాణిజ్యం

# ఇండియన్ మేడ్ చిప్ మా కల: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:** ప్రపంచ వ్యాప్తంగా ప్రతి పరికరంలో ఇండియన్ మేడ్ చిప్ ఉండాలనేది తమ కల అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. భారత్‌లో చిప్‌లకు ఎప్పుడూ కొరత రాదని భరోసా ఇచ్చారు. ఢిల్లీలో సెమికాన్ 2024 కాన్ఫరెన్స్‌లో సెమీకండక్టర్ల రంగానికి చెందిన కంపెనీల ప్రతినిధులు, నిపుణులను ఉద్దేశించి ఆయనప్రసంగించారు. దేశంలో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా వారిని కోరారు. 'ప్రపంచంలో ప్రతి పరికరంలో భారత్‌లో తయారైన చిప్ ఉండాలన్నది మా కల. భారత్‌ను సెమీ కండక్టర్ పవర్‌హౌస్‌కు మార్చేందుకు చేయాల్సిందంతా చేస్తాం. దేశంలో ప్రస్తుతం త్రీ డైమెన్షనల్ పవర్‌ఉంది. ఆ మూడు సంస్కరణలకు అనుకూల ప్రభుత్వం, తయారీ రంగానికి అనుకూలమైన వాతావరణం, ఆశావహమార్కెట్. టెక్నాలజీ రుచి ఏంటో తెలిసిన ఇలాంటి మార్కెట్ మరో చోట దొరకడం కష్టం' అని భారత్‌లో వృద్ధికి అనుకూలంగా ఉన్న వాతావరణం గురించి మోడీ వారికి వెల్లడించారు. 'ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురైనా తట్టుకొని నిలబడగలిగే సరఫరా గొలుసు అత్యంత ముఖ్యం. ఆర్థిక వ్యవస్థల్లో వివిధ రంగాల్లో అలాంటి సరఫరా గొలుసును సృష్టించడానికి భారత్ కృషి చేస్తోంది. కొవిడ్ సమయంలో ఈ విషయంలో మనకు ఎదురుదెబ్బలు తగిలాయి. మీరు భారత్‌లో పెట్టుబడులు పెడితే, 21వ శతాబ్దంలో చిప్స్ కొరత ఎప్పటికీ రాదు. ఒక డయోడ్ దాని శక్తిని ఒక దిశలోనే తీసుకెళ్తుంది. కానీ భారత్ చిప్ పరిశ్రమకు ప్రత్యేక డయోడ్లు ఉన్నాయి. వాటికి శక్తి రెండువైపులా వెళ్తుంది. మీరు పెట్టుబడి పెట్టండి. విలువను సృష్టించుకోండి. మీకు ప్రభుత్వం స్థిరమైన విధానాలను అందిస్తుంది. మీ వ్యాపారాాన్ని సులభతరం చేస్తుంది' అని మోడీ హామీ ఇచ్చారు. కరోనాకు పుట్టినిల్లయిన చైనాలో వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కఠిన ఆంక్షలు అమలు చేయడంతో ఆదేశ దిగుమతులపై ఆధారపడిన పలు దేశాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యాయి. అలా ఇబ్బందులకు గురైన విభాగాల్లో సెమీకండక్టర్ల రంగం ఉంది.



# 200 మంది ఎగ్జిక్యూటివ్‌లకు శాంసంగ్ ఉద్వాసన!

**ముంబై, సెప్టెంబర్ 11:** ప్రముఖ ఎలక్ట్రానిక్ తయారీ సంస్థ శాంసంగ్ ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. వ్యాపారం మందగించడంతో భారత్‌లోని కార్యాలయాల్లో ఎగ్జిక్యూటివ్‌లుగా విధులు నిర్వహిస్తున్న 200 మందిని తొలగించనుంది. మొత్తం 2వేల మందికిపైగా ఉన్న ఎగ్జిక్యూటివ్‌లలో దాదాపు 10శాతం మందిపై ఈ ప్రభావం పడనుంది. సంబంధిత వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించారు. యూజర్ల డిమాండ్ తగ్గడంతో శాంసంగ్ విక్రయాలు క్షీణించాయి. దీంతో స్మార్ట్‌ఫోన్ వ్యాపారంలో శాంసంగ్ వాటా క్రమంగా తగ్గింది. ఈ క్రమంలో కంపెనీ ఖర్చులను తగ్గించే పనిలో పడింది. అందులో భాగంగా లేఆఫ్‌ల నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు, సపోర్ట్ ఫంక్షన్ విభాగంలోనే తొలగింపులు ఉండనున్నాయి. ఉద్యోగం కోల్పోయిన వారికి ఒప్పందం ప్రకారం మూడు నెలల వేతనం, ఇతరత్రా ప్యాకేజీలు ఇవ్వనున్నారు. అయితే ఈ ప్రకటనను కంపెనీ వెల్లడించక ముందే ఎగ్జిక్యూటివ్‌లు ఉద్యోగాన్వేషణ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. శాంసంగ్ గతంలో వృద్ధిపథంలో దూసుకుపోతున్న తరుణంలో ఉద్యోగుల జీతాలను దాదాపు రెట్టింపు



చేసింది. ప్రస్తుతం వ్యాపారం గణనీయంగా మందగించడంతో దిద్దుబాటు చర్యలకు సిద్ధమైంది. అయితే దీపావళి తర్వాత కూడా విక్రయాల్లో పురోగతి కనిపించకపోతే లేఆఫ్‌లు మరింత పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. గతేడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ విభాగంలో శాంసంగ్ వాటా 18.4శాతంగా ఉండేది. ఈ యేడాది అదే సమయానికి 18.1 శాతానికి పడిపోయింది. గత త్రైమాసికంలో షావోమీ 18.9 శాతం వాటా, వివో 18.8శాతం వాటా కలిగి ఉంది.


# నాలుగేళ్ల కనిష్టానికి క్రూడ్ ధరలు

**ముంబై, సెప్టెంబర్ 11:** గ్లోబల్ మార్కెట్లలో క్రూడాయిల్ ధరలకు అనుగుణంగా దేశంలో పెట్రోల్, డీజిల్ విక్రయ ధరలను చమురు కంపెనీలు మార్పులు చేస్తుంటాయి. అయితే ఈ క్రమంలో క్రూడ్ ధరలు ఏకంగా 4 యేళ్ల కనిష్టానికి చేయడంతో భారతీయ వాహన ప్రియుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. దీపావళిలోపు రేట్ల తగ్గింపు గిఫ్ట్ మోడీ ప్రభుత్వం అందించాలని ఆశిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలకు సంబంధించి త్వరలో శుభవార్త వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే ప్రపంచ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు వేగంగా పడిపోవడం ఆశలను పెంచుతున్నాయి. వాస్తవానికి డిమాండ్ పడిపోవచ్చనే అంచనాలు క్రూడాయిల్ ధరలను దాదాపు 33 నెలల కనిష్టానికి తగ్గించాయి. ఇలాంటి పరిస్థితుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. డబ్ల్యూటిఐ ముడిచమురు అక్టోబర్ ఫ్యూచర్స్ 3.5శాతం పడిపోయి బ్యారెల్‌కు 66.34 డాలర్లకు చేరుకుంది. అలాగే బ్రెంట్ ముడి చమురు నవంబర్ ఫ్యూచర్స్ కూడా బ్యారెల్ 69.70 డాలర్లకు పడిపోయింది. దీంతో క్రూడాయిల్ ధరలు 70 డాలర్ల కంటే తక్కువగా 2021 స్థాయికి తగ్గడం విశేషం. ముడి చమురు ధరల పతనానికి అనేక కారణాలున్నాయి. చైనాలో వినియోగం క్షీణించడం ఒపెక్ దృక్పథాన్ని బాగా ప్రభావితం చేసింది. దీని కారణంగా వారి డిమాండ్ అంచనా గతనెలలో కూడా తగ్గింది. ప్రపంచ చమురు మార్కెట్‌పై ప్రభావం చూపుతున్న ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాల పెరుగుదల కారణంగా చైనాలో డిమాండ్ తగ్గడం ఆందోళన కలిగిస్తోంది. ఎందుకంటే ప్రపం చంలోనే అతిపెద్ద ముడి చమురు కొనుగోలుదారైన చైనా కొనుగోళ్లను తగ్గిస్తోంది. దీంతోపాటు ఫ్రాన్సిస్ తుపాను కూడా సరఫరాపై ప్రభావం చూపుతోంది. ఇక భారతదేశం విషయానికి వస్తే, ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు కంపెనీలు ఈ యేడాది మార్చిలో ఇంధన ధరలను తగ్గించాయి. మార్చి 14, 2024న పెట్రోల్, డీజిల్ ధర లీటరుకు రూ.2 తగ్గింది. ఈ విషయాన్ని ప్రభుత్వ చమురు మార్కెటింగ్‌కంపెనీలు ఐఒసిఎల్, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్ ప్రకటించాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు ధరల్లో ఎలాంటి తగ్గింపులను వారు వాహనదారులకు అందించ లేదు. అయితే క్రూడాయిల్ భారీగా పతనం కావడంతో ఇంధన ధరలు తగ్గుతాయన్న అంచనాలు మరోసారి పెరిగాయి.



# 20 లక్షల కోట్లకు భారత్ 'ఇవి' మార్కెట్: నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:** దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతోందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఇదే స్థాయిలో కొనసాగితే 2023 నాటికి దేశ ఇవి మార్కెట్ విలువ రూ.20 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని తెలిపారు. అలాగే అదే సమయానికి యేటా కోటి ఇవి వాహనాలు అమ్ముడవుతాయని అంచనా వేశారు. సియామ్ వార్షిక సదస్సులో మాట్లాడిన రోడ్డు రవాణా, రహదారుల మంత్రి గడ్కరీ, 2030 నాటికి ఇవి ఫైనాన్సింగ్ మార్కెట్ రూ.4 లక్షల కోట్లకు చేరవచ్చు. అలాగే భారత ఆటోమొబైల్ రంగం 5 కోట్ల ఉద్యోగాలను సృష్టించగల సామర్థ్యం ఉంది. ప్రస్తుతం దేశంలో 30 లక్షల ఇవిలు రిజిస్టర్ అయ్యాయి. మొత్తం అమ్మకాల్లో 56శాతం టూ-వీలర్లు ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఇవి విక్రయాలు 45 శాతం పెరిగాయని గడ్కరీ చెప్పారు. ఇదే సమావేశంలో పాత వాహనాల స్క్రాపేజ్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే పలు కంపెనీలు స్క్రాపేజ్ చేసే వాహనాలకు బదులు కొత్త వాటిపై 3శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నాయి. మరిన్ని ప్రయోజనాలతో పరిశ్రమ స్క్రాపేజ్ విధానాన్ని ప్రోత్సహిచే చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే సమయంలో మరో రెండేళ్లలో ఇవి ధరలు పెట్రోల్, డీజిల్ వాహనాలతో సమానంగా మారుతుందని గడ్కరీ ప్రస్తావించారు.




# అదానీతో ఒప్పందంపై కెన్యాలో విమానాశ్రయ సిబ్బంది ఆందోళన

**కెన్యా, సెప్టెంబర్ 11:** కెన్యా ప్రభుత్వం, అదానీ గ్రూప్ మధ్య జోమో కెన్యాట్టా అంతర్జాతీయ విమానాశ్రయ సుందరీకరణ, అభివృద్ధిపై జరగనున్న ఒప్పందాన్ని ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు. బిల్డ్ అండ్ ఆపరేట్ విధానంలో జరగనున్న ఈ ఒప్పందం కింద ఎయిర్‌పోర్టు 30యేళ్ల పాటు అదానీ గ్రూప్ నిర్వహణలో ఉండనుంది. ఎయిర్‌పోర్టులో అత్యాధునిక సౌకర్యాలు, అదనపు రన్‌వే, టెర్మినల్‌ను నిర్మించనున్నారు. కెన్యా ఎయిర్‌పోర్టు వర్కర్స్ యూనియన్ మాత్రం ఈఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇది జరిగితే చాలా ఉద్యోగాలుపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఒప్పందంలోని నియమ నిబంధనలు కెన్యాకు ప్రతికూలంగా ఉన్నాయని చెబుతోంది. వాస్తవానికి గత వారమే అదానీ గ్రూప్‌తో మిగిలిన చర్చలను విరమించుకోవాలని ఉద్యోగ సంఘం హెచ్చరించింది. లేకపోతే సమ్మెకు వెళతామని తేల్చి చెప్పింది. ఉద్యో గుల సమ్మె కారణంగా విమానాల రాకపోకల్లో జాప్యం నెలకొందని కెన్యా ఎయిర్‌వేస్ ప్రకటిం చింది. కొన్ని సర్వీసులు రద్దయ్యే అవకాశం కూడా ఉన్నట్లు పేర్కొంది. మరోవైపు సోమవారం కెన్యా కోర్టు ఈ ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. లాసొసైట్, కెన్యా మానవ హక్కుల కమిషన్ దాఖలు చేసిన కేసు విచారణ జరిగే వరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకే తాల మధ్య నష్టాల్లో మొదలైన సూచీలు రోజంతా అదే బాటలో పయనించాయి. సెన్సెక్స్ ఉదయం 81,928.12 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై రోజంతా నష్టాల్లో కొనసాగింది. చివరికి సెన్సెక్స్ 398 పాయింట్లు నష్టపోయి 81,523 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 122 పాయింట్లు



నష్టపోయి 24,918 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా మోటార్స్, ఒఎన్‌జిసి, విప్రో, ఎస్‌బిఐ, హిండాల్కో, ఎన్‌టిపిసి, బిపిసిఎల్, అదానా ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, కోల్‌ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యు స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐటిసి వంటి షేర్లు లాభపడ్డాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14